
మంగళవారం 7, జూలై 2026

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


ఆప్కో స్వర్ణోత్సవ వేళ

**నేతన్నలకు వరాల జల్లు**

చేనేతలకు గుడ్‌న్యూస్ చెప్పిన మంత్రి సవిత

6





## వనరుల వినియోగంతో ఎకనామిక్ రీజియన్ల సమగ్రాభివృద్ధి

2

- గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా రాయలసీమ
- లింగాల మండలం కేస్ స్టడీగా తీసుకోవాలి
- 51.88 చదరపు కి.మీ విస్తీర్ణంలో 'వైజాగ్ బే సిటీ'
- ప్రైవేట్ భాగస్వామ్యంతో రీజియన్లలో స్పోర్ట్స్ సిటీలు
- అంతర్జాతీయ క్రీడలకు ప్రణాళికలు రూపొందించాలి
- అమరావతి, తిరుపతి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయండి
- రెండు నెలల్లో ప్రతి జిల్లాకు డిస్ట్రిక్ట్ ఎకనమిక్ ప్రొఫైల్
- మూడు ఎకనామిక్ రీజియన్లపై సమీక్షలో సీఎం చంద్రబాబు

రాష్ట్రంలోని మూడు ఎకనామిక్ రీజియన్లపై సచివాలయంలో అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. విశాఖ, అమరావతి, తిరుపతి రీజియన్ల అభివృద్ధికి కార్యాచరణపై మార్గదర్శకాలను సూచించారు. వనరుల వినియోగంతో సమగ్రా భివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. తిరుపతి ఎకనామిక్ రీజియన్ పురోగతికి హార్టికల్చర్ గ్రోత్ ఇంజిన్ అవుతుందని.. 25కు పైగా ఉద్యాన ఉత్పత్తులు సాధించేలా చూడాలని ఆదేశించారు. ఉద్యానవన పంటల సాగుతో తలసరి ఆదాయంలో సరికొత్త రికార్డ్ సృష్టించిన కడప జిల్లా లింగాల మండలం స్ఫూర్తితో రాయల సీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఇప్పటికే విశాఖ ఎకనామిక్ రీజియన్ ప్రణాళిక ఆవిష్కరించగా... ఆరు నెలల్లో అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్ల మాస్టర్ ప్లాన్ కూడా సిద్ధం చేయాలని ఆదేశించారు.

## రియల్ టైమ్‌లో అర్జీల పరిష్కారం




- వేగంగా స్పందిస్తేనే పౌరులకు మెరుగైన సేవలు
- ప్రజాభిప్రాయం ప్రస్ఫుటంగా ప్రతిబింబించాలి
- కలెక్టర్లు, ఉన్నతాధికారులు బాధ్యత తీసుకోవాలి
- గిరిజన ప్రాంతాల్లో అన్న క్యాంటీన్లకు చర్యలు
- పట్టణ ప్రాంత స్థానిక సంస్థల్లో జీరో వేస్ట్ లక్ష్యం
- ఆర్టీజీఎస్ నుంచి సమీక్షలో సీఎం చంద్రబాబు

3

ప్రజల నుంచి వచ్చే అర్జీలపై రియల్ టైమ్‌లోనే స్పందించి పరిష్కారం అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. వేగంగా స్పందించగలిగితేనే పౌరులకు మెరుగైన సేవలు అందించగలుగుతామని స్పష్టం చేశారు. ఆర్టీజీఎస్ కేంద్రం 24 గంటలూ ప్రజలకు సేవలందించేలా చర్యలు చేపట్టాలని నిర్దేశిం చారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమస్యల పరిష్కారంలో కలెక్టర్లు, ఉత్నతాధికారులు క్షేత్రస్థాయిలో బాధ్యత తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు.

## పెట్టుబడులపై ఫోకస్

- దక్షిణకొరియా పర్యటనలో లోకేష్ బిజీబిజీ
- కొరియన్ స్టార్టప్ ఫౌండర్లతో రౌండ్ టేబుల్ సమావేశం
- రాష్ట్రంలో 20 వేల స్టార్టప్‌లు, లక్ష ఉద్యోగాలే లక్ష్యం
- భారత ఏఐ రాజధానిగా ఏపీని నిలపడమే ధ్యేయం
- ఆర్‌టీఐహెచ్‌లోకి కొరియన్ సంస్థలకు ఆహ్వానం
- రెండోరోజు పలు కంపెనీల ప్రతినిధులతో కీలక భేటీలు



4,5లో...

దక్షిణకొరియా పర్యటనలో పెట్టుబడులే లక్ష్యంగా మంత్రి లోకేష్ రెండోరోజు వివిధ కంపెనీల ప్రతినిధులతో వరుసగా భేటీ అయ్యారు. భవిష్యత్ ఆర్థిక వ్యవస్థకు పునాది అయిన స్టార్టప్‌లు, ఆవిష్కరణలు, కృత్రిమ మేధస్సు, క్వాంటం టెక్నాలజీ రంగాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించారు. సియోల్ బిజినెస్ ఏజెన్సీ ఆధ్వ ర్యంలో కొరియన్ టెక్ స్టార్టప్ వ్యవస్థాపకులతో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ విజన్‌ను ఆవిష్క రించారు. ఏపీ ఆవిష్కరణల వెన్నెముకగా ఉన్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ నినాదంతో ఐదేళ్లలో 20 వేల స్టార్టప్‌లు, లక్ష ఉద్యోగాలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ఆర్‌టీఐహెచ్‌ను కేంద్రంగా చేసుకుని ఇండియా–కొరియా స్టార్టప్ కారిడార్ ఏర్పాటు కోసం కలిసి పనిచేద్దామని కొరియన్ సంస్థలను ఆహ్వానించారు.



పార్టీ

## జగన్ మాయలో పడొద్దు!

- అతని ప్రేమ..ఎడారిలో ఎండమావిలాంటిది
- "హే రామ్" అనడం.. దుష్టరాజకీయానికి నిదర్శనం
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ధ్వజం


12

చైతన్యరథం

# వనరుల వినియోగంతో సమగ్రాభివృద్ధి

- **గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా రాయలసీమ**
- **లింగాల మండలం కేస్ స్టడీగా తీసుకోవాలి**
- **51.88 చదరపు కి.మీ విస్తీర్ణంలో 'వైజాగ్ బే సిటీ'**
- **ప్రైవేట్ భాగస్వామ్యంతో రీజియన్లలో స్పోర్ట్స్ సిటీలు**
- **అంతర్జాతీయ క్రీడలకు ప్రణాళికలు రూపొందించాలి**
- **అమరావతి, తిరుపతి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయండి**
- **రెండు నెలల్లో ప్రతి జిల్లాకు డిస్ట్రిక్ట్ ఎకనామిక్ ప్రొఫైల్**
- **ప్రజలు, ప్రజాప్రతినిధుల అభిప్రాయంతో తుది ప్రణాళిక**
- **మూడు ఎకనామిక్ రీజియన్లపై సమీక్షలో సీఎం చంద్రబాబు**





అమరావతి (చైతన్యరథం): ఉద్యానవన పంటల సాగుతో తలస రి ఆదాయంలో సరికొత్త రికార్డ్ సృష్టించిన కడప జిల్లా లింగాల మండలం స్ఫూర్తితో రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. సచివాలయంలో సోమవారం రాష్ట్రంలోని మూడు ఎకనామిక్ రీజియన్లపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించా రు. విశాఖ, అమరావతి, తిరుపతి రీజియన్ల అభివృద్ధికి కార్యాచర ణపై పలు మార్గదర్శకాలను సూచించారు. తిరుపతి ఎకనామిక్ రీజియన్ పురోగతికి హార్టికల్చర్ గ్రోత్ ఇంజిన్ అవుతుందని.. 25కు పైగా ఉద్యాన ఉత్పత్తులు సాధించేలా చూడాలని ఆదేశించా రు. ఈ ప్రాంత స్థితిగతులు మార్చే శక్తి హార్టికల్చర్‌కు ఉందని, తిరుపతి ఎకనామిక్ రీజియన్ మాస్టర్ ప్లాన్‌లో రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని నిర్దే శించారు. పూర్వోదయ పథకం కింద రూ.40,000 కోట్లు, ప్రైవేట్ పెట్టుబడుల రూపంలో వచ్చే మరో రూ.60,000 కోట్లు ఉద్యానవన రంగానికి ఊతమిస్తాయని చెప్పారు. పారిశ్రామికంగా అత్యంత అభివృద్ధి చెందిన ప్రాంతాల కన్నా.. సీమలోని ఓ మండలంలో ప్రజల తలసరి ఆదాయం అధి కంగా ఉండటాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. కడప జిల్లా లింగాల మండలంలో ప్రజలు రూ.7.30 లక్షలు తలసరి ఆదాయం కలిగి ఉండడం హార్టి కల్చర్ పంటల సాగు వల్ల కలిగే లాభాలకు నిదర్శనమని స్పష్టం చేశారు. హార్టికల్చర్‌కు అత్యంత అనువైన రాయలసీమలో ఆ దిశగా ప్రజలను మరింత ప్రోత్సహిం చాలని సూచించారు. సీమలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను తీసు కువస్తే అక్కడ ప్రజల జీవన ప్రమాణాలు పూర్తిగా మారుతాయని పేర్కొన్నారు. ఆ దిశగా జిల్లా అధికారుల నుంచి ఎమ్మెల్యేలు, మంత్రుల వరకు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. ఇప్పటికే విశాఖ ఎకనామిక్ రీజియన్ ప్రణాళిక ఆవిష్కరిం చగా...ఆరు నెలల్లో అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్ల మాస్టర్ ప్లాన్ కూడా సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదే శించారు. మాస్టర్ ప్లాన్ సిద్ధమయ్యాక ముసాయిదాను ప్రజలు, ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉంచి అభిప్రాయాలు తీసుకో వాలని సూచించారు. రెండు నెలల్లో డిస్ట్రిక్ట్ ఎకనమిక్ ప్రొఫైల్‌ను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. జిల్లాల కలెక్టర్లు ఏ రంగాల్లో తమ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉందో ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

## అంతర్జాతీయ ప్రమాణాలతో స్పోర్ట్స్ సిటీలు

అమరావతి, తిరుపతి, విశాఖలో అంతర్జాతీయ క్రీడలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రైవేట్ భాగస్వామ్యంతో మూడు ప్రాంతాల్లోనూ స్పోర్ట్స్ సిటీల అభివృద్ధి జరగాలి. ఏపీకి ఉన్న సుదీర్ఘ తీర ప్రాంతం లో సూర్యలంక సహా వివిధ ప్రాంతాల్లోని బీచ్ ఫ్రంట్‌లను అభివృ ద్ధి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. సూర్య లంక బీచ్ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని నిర్దేశించారు. తీరప్రాంత పర్యాటకం, గ్లోబల్ బిజినెస్-ఇన్నోవేషన్ ఎకో సిస్టమ్, గ్లోబల్ టాలెంట్-ఎలైట్ లివింగ్ అనే 3 పిల్లర్లపై 'వైజాగ్ బే సిటీ' అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విశాఖ ఎకనామిక్ రీజియన్‌లోని 51.88 చదరపు కి.మీ. విస్తీర్ణం లో 'వైజాగ్ బే సిటీ' అభివృద్ధికి పెట్టుబడులు పెట్టేలా ప్రముఖ సంస్థలను ఆహ్వానించాలన్నారు. బే సిటీలో 3,291 ఎకరాల ప్రభుత్వ భూమి లభ్యత ఉందని గుర్తించినట్టు ఈ సందర్భంగా అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. అలాగే విశాఖ ఎకనామిక్ రీజియన్లో ఇప్పటికి మొత్తం 49 ప్రాజెక్టులు రాగా...వీటిలో 18 ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యాయని, మరో 12 త్వరలో గ్రౌండ్ కాను న్నాయని అధికారులు వివరించారు. మరో 19 ప్రాజెక్టులు ప్రణాళి క దశలో ఉన్నాయని చెప్పారు. అయితే వీటితో పాటు వచ్చే 3 నెలల్లో లక్ష చదరపు అడుగుల్లో ఇంటర్నేషనల్ కన్వెన్సన్ సెంటర్, హోటళ్లు, ఐటీ ప్రాజెక్టులు వచ్చేలా చూడాలని సీఎం లక్ష్యాన్ని నిర్దేశించారు. అరకు-పాడేరు-విశాఖను పర్యాటక సర్కిల్‌గా రూపొందించి ప్రత్యేక ఆకర్షణ తీసుకురావాలని సూచించారు. పోర్టులు, ఫిషింగ్ హార్బర్లతో విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృ ద్ధికి ఎంతో ఆస్కారం ఉందన్నారు. వెల్‌నెస్ సెంటర్లకు ప్రత్యేకంగా భూ కేటాయింపులు చేయాలని ఆదేశించారు.

## అమరావతి ఎకనామిక్ రీజియన్

రాష్ట్ర జనాభాలో 32 శాతం అమరావతి ఎకనామిక్ రీజియన్ లో నివసిస్తున్నారని.. భౌగోళికంగా 33 శాతం విస్తరించి ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. భౌగోళికంగా రాష్ట్రానికి మధ్యలో ఉండటం, నైపుణ్యం కలిగిన మానవవనరులు ఉండటం ఏఈఆర్‌కు కలిసొచ్చే అంశమని పేర్కొన్నారు. పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపు రం, ప్రకాశం...మొత్తం 9 జిల్లాలు అమరావతి ఎకనామిక్ రీజియ న్ పరిధిలో ఉండగా వీటిలో అన్నింటికన్నా కృష్ణా జిల్లా తలసరి ఆదాయంలో ముందుందని తెలిపారు. జిల్లాల వారీగా రీజియన్ అభివృద్ధి జరిగేలా వర్క్‌షాపులు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఆక్వా, పామాయిల్, కోకో ఉత్పత్తులతో పాటు..కొల్లేరు సరస్సును రీజియ న్ అభివృద్ధి కోసం వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందిం చాలని సీఎం చంద్రబాబు సూచించారు.

వీఈఆర్, ఏఈఆర్‌తో పోటీపడేలా టీఈఆర్


ఖనిజ సంపద నుంచి హార్టికల్చర్ వరకు...పుణ్యక్షేత్రాల నుంచి పర్యాటక ప్రాంతాల వరకు రాయలసీమకు ఉన్న అనుకూలతను మార్కెటింగ్ చేసుకోవాలి. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు కలిసి పనిచేస్తే పెద్దఎత్తున పెట్టుబడులు... తద్వారా యువతకు ఉపాధి లభిస్తుంది. విశాఖ, అమరావతి రీజియన్లతో పోటీ పడేలా తిరుపతి ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి జరగాలని సీఎం స్పష్టం చేశారు. తిరుపతి, శ్రీకాళహస్తి, శ్రీశైలం వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలు, ఐఐటీ వంటి విద్యాసంస్థలు, గోల్డ్, ఐరన్ ఓర్, లైమ్ స్టోన్ వంటి ఖనిజ వనరులు రాయలసీమ అభివృద్ధికి దోహదప డుతుంది. గండికోట, హార్సిలీ హిల్స్, తలకోన వంటి పర్యాటక ప్రాంతాలను ఇంటిగ్రేట్ చేయాలి. శ్రీసిటీ దేశంలోనే నెంబర్ వన్ ఇండస్ట్రియల్ పార్క్‌గా నిలుస్తోంది. అలాగే ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామికవాడలను సద్వినియోగం చేసుకోవాలి. స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్స్, రెన్యువబుల్ ఎనర్జీ, ఆటో మొబైల్, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్... ఇలా అన్ని రంగాల్లో నూ పెట్టుబడులకు తిరుపతి రీజియన్ అనుకూలంగా ఉందని తెలిపారు. ఇచ్ఛాపురం నుంచి చెన్నై వరకు నాలుగు వరుసల రైల్వే లైన్ వస్తోందని... మౌలికవసతులను వినియోగించుకుని టీఈఆర్‌ను మరింతగా ఎలా అభివృద్ధి చేయాలో ఆలోచన చేయాలని సూచించారు.

## 0.90 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా టీఈఆర్

స్వర్ణాంధ్ర 2047 విజన్ మేరకు 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీని తయారు చేయాలన్న లక్ష్యంలో భాగంగా తిరుపతి ఎకనమిక్ రీజియన్ వాటాగా 0.90 ట్రిలియన్ డాలర్లకు చేరుకోవాలని లక్ష్యం పెట్టుకున్నట్టు ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. టీఈఆర్ ప్రణాళికల కోసం ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీ ఏర్పాటు చేశామన్నారు. తిరుపతి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, కడప, అనంతపురం, శ్రీ సత్య సాయి, కర్నూలు, నంద్యాల, చిత్తూరు, అన్నమయ్య మొత్తం 9 జిల్లాలను సమగ్రంగా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొంది స్తున్నామని చెప్పారు. ప్రతీ రెండు నెలలకు ఒకసారి మూడు ఎకనామిక్ రీజియన్లపై సమీక్ష నిర్వహిస్తామని సీఎం తెలిపారు. సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఈ మూడు రీజియన్ల ప్రత్యేక అధికారులు ముఖేష్‌కుమార్ మీనా, సురేశ్ కుమార్, యువరాజ్‌లు పాల్గొన్నారు.





# రియల్ టైమ్‌లో అర్జీల పరిష్కారం

- వేగంగా స్పందిస్తేనే పౌరులకు మెరుగైన సేవలు
- ప్రజాభిప్రాయం ప్రస్ఫుటంగా ప్రతిబింబించాలి
- కలెక్టర్లు, ఉన్నతాధికారులు బాధ్యత తీసుకోవాలి
- గిరిజన ప్రాంతాల్లో అన్న క్యాంటీన్లకు చర్యలు
- పట్టణ ప్రాంత స్థానిక సంస్థల్లో జీరో వేస్ట్ లక్ష్యం
- ఆర్టీజీఎస్ నుంచి సమీక్షలో సీఎం చంద్రబాబు

అమరావతి(చైతన్యరథం): రియల్ టైమ్ గవర్నెన్స్ కేంద్రం నుంచి రియల్ టైమ్‌లోనే ప్రజల సమస్యలు, ఇబ్బందులపై రెస్పా న్స్ అందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. వేగంగా స్పందించగలిగితేనే పౌరులకు మెరుగైన సేవలు అందించగలుగుతామని స్పష్టం చేశారు. సీఎస్ ఆధ్వర్యంలో మల్టీ డిపార్ట్‌మెంట్ కోఆర్డినేషన్ సమావేశం జరగాలలి.. విశాఖ సముద్రంతీరంలో బోటు మునిగి మత్స్యకారులు గల్లం తైన ఘటనలో తక్షణ స్పందనగా ఏఏ విభాగాలు ఎలా స్పందించాయన్నదే కీలకమని పేర్కొన్నారు. ఆర్టీజీఎస్ కేంద్రం 24 గంట లూ ప్రజలకు సేవలందించేలా చర్యలు చేపట్టాలని నిర్దేశించారు. ఐదు రోజుల జిల్లాల పర్యటన అనంతరం అమరావతికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. పురపాలక, పంచాయితీ రాజ్, హోం, ఎక్సైజ్ తదితర శాఖల ద్వారా అందిస్తున్న ప్రభుత్వ సేవలపై చర్చించారు. ఏఐ మెథడాలజీ ద్వారా చిత్తూరు జిల్లాలో సంతృప్తి స్థాయి నమోదు చేస్తున్నాం. అధికారులు క్షేత్రస్థాయి పర్యటనల వల్ల ప్రజాభిప్రాయం నేరుగా తెలుసుకునే అవకాశం ఉంటుంది. నియోజకవర్గస్థాయిలో లాస్ట్ మైల్ గవర్నెన్స్ ప్రజలకు అందాలి. రాష్ట్ర అభివృద్ధిలో ప్రజాపాలనలో పొలిటికల్ మేనేజ్ మెంట్–బ్యూరోక్రటిక్ యాక్షన్ సమపాళ్లలో ఉండాలి. పబ్లిక్ గ్రీవె న్స్ రెడ్రెసల్ సిస్టమ్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలి. వివిధ కేటగిరీలు, శాఖలకు చెందిన పీజీఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి ఓ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి. క్షేత్రస్థాయిలో ఫలితాలు కనిపించేలా కలెక్టర్లు, ఉన్నతాధికారులు బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు.



## మూడు నెలల్లో యూఎల్‌బీల్లో చెత్త తొలగింపు

గిరిజన ప్రాంతాల్లో అన్న క్యాంటీన్ల ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో మహిళల పై నేరాలు గణనీయంగా తగ్గాలని, గంజాయి ముఠాలను పూర్తిగా నియంత్రించాలని సూచించారు. గంజాయి నిర్మూలనపై తీసుకుం టున్న చర్యలపై సమాచారాన్ని ప్రజల్లోకి వెళ్లేలా చూడాలని నిర్దేశించారు. కేంద్రం కూడా డ్రగ్ ఫ్రీ కంట్రీగా భారత్‌ను తయారు చేసేలా కార్యాచరణ చేపట్టిందని దానికి అనుగుణంగానే లక్ష్యాలను నిర్దేశించుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాల ద్వారా ఎలాంటి ఫలితాలు సాధిస్తున్నామో అన్న అంశాన్ని కూడా ఎప్పటికప్పుడు విశ్లేషించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో తాగునీరు, వ్యర్థాల సేకరణకు స్వచ్ఛ రథాలు, ఇంటింటికీ చెత్త సేకరణ లాంటి అంశాల్లో నిర్దుష్టమైన ఎస్ఓపీ జారీ చేయాలని పేర్కొన్నారు. మున్సిపాలిటీలు, కార్పోరేషన్లలో పేరుకున్న 23 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను మూడు నెలల్లోగా తొలగించాలని దీనిపై ప్రజాప్రతినిధులు కూడా శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. జీరో వేస్ట్ మున్సిపల్ ప్రాంతాలు మన లక్ష్యం కావాలని ముఖ్యమంత్రి అన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి పెద్దపీట

ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, పీజీఆర్ఎస్ ద్వారా వస్తున్న దరఖాస్తులను ఆర్థిక, ఆర్థికేతర కేటగిరీలుగా విభజించి పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో కలెక్టర్లు అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. వివిధ సమస్యలు ఎదుర్కోనేలా ఇతర ప్రాంతాల్లో అనుసరిస్తున్న ఉత్తమ విధానాలను అనుసరించటంతో పాటు ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతీ అంశంలోనూ పొదుపు మంత్రం పాటించాలని నిర్దేశించారు. నెలరోజుల్లోగా అన్ని ప్రభుత్వ శాఖలూ అవేర్ 2.0 ద్వారా ఏ మేరకు ఫలితాలు వచ్చాయో విశ్లేషించాలని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనికేషన్ నెట్‌వర్క్ కనెక్టివిటీ కోసం మారు మూల ప్రాంతాల్లో టవర్లను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. ఆపరేటర్లను సంప్రదించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్షలో మంత్రి కొలు సు పార్థసారథి, సీఎస్ సాయిప్రసాద్, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, పురపాలక, ఎక్సైజ్, పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు.



**వివాహ రిసెప్షన్‌కు సీఎం చంద్రబాబు**

టీడీపీ యువనాయకులు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహం చౌదరి వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో జరిగిన కార్యక్రమంలో దంపతులు బ్రహ్మం చౌదరి, గౌతమి శ్వేతలను దీవించి ఆశీర్వదించారు.



# 20 వేల స్టార్టప్‌లు, లక్ష ఉద్యోగాలే లక్ష్యం

- ఆర్‌టీఐహెచ్‌లోకి కొరియన్ సంస్థలను ఆహ్వానిస్తున్నాం
- భారత ఏఐ రాజధానిగా ఏపీని నిలపడమే ధ్యేయం
- కొరియన్ స్టార్టప్ ఫౌండర్లతో మంత్రి నారా లోకేష్



సియోల్ (సౌత్‌కొరియా): ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణల వెన్నెముక గా ఉన్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ నినాదంతో ఐదేళ్లలో 20 వేల స్టార్టప్‌లు, లక్ష ఉద్యోగాలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సియోల్ బిజినెస్ ఏజెన్సీ కొరియన్ టెక్ స్టార్టప్‌లతో సోమవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో లోకేష్ పాల్గొన్నారు. అమరావతి ప్రధాన కేంద్రంగా ఆర్‌టీఐ హెచ్ విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, అనంత˘పురం ప్రాంతీయ శాఖలతో పనిచేస్తోందని వివరించారు.

టాటా, ఎల్‌అండ్‌టీ, జీఎంఆర్, గ్రీన్‌కో, అదానీ, జేఎస్‌డబ్ల్యూ వంటి ప్రఖ్యాత సంస్థల సహకారంతో దీనిని ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. ఆర్‌టీఐహెచ్ ఫుల్ లైఫ్ సైకిల్ ప్రోగ్రామ్స్ అయిన స్పార్క్ (ఆలోచనల రూపకల్పన), క్యాటలిస్ట్ (18 వారాల ఇంక్యుబేషన్), వెలాసిటీ ల్యాబ్‌లలోకి కొరియన్ స్టార్టప్‌లకు ఆహ్వానం పలుకుతున్నామన్నారు. ఈ వేదిక ఇప్పటికే 2,500కు పైగా స్టార్టప్‌లకు మద్దతు ఇచ్చిందని, 5,200కు పైగా ఎంటర్‌ప్రెన్యూర్‌లను భాగస్వాములను చేసిందని వివరించారు.

ఏపీ ఇన్నోవేషన్ అండ్ స్టార్టప్ పాలసీ 2024-29లో భాగంగా ప్రోటోటైపింగ్, డీప్-టెక్ గ్రాంట్ల కింద రూ.22 కోట్ల ఆర్‌టీఐహెచ్, సిడ్బీ సీడ్ ఫండ్, రూ.20 కోట్ల వరకు ఏఐఎఫ్ సీడ్ ఈక్విటీ, క్రెడిట్-గ్యారెంటీ వర్కింగ్ క్యాపిటల్ సమకూ ర్చామని తెలిపారు. 160కి పైగా వీసీ/ఏంజెల్ సిండికేషన్ నెట్ వర్క్ కలిగిన ఆర్‌టీఐహెచ్ ఇప్పుడు ఏఐ, క్వాంటం, అధునాతన తయారీ కోసం సిడ్బీ భాగస్వామ్యంతో కొత్తగా ఏర్పాటు చేసిన డీప్-టెక్ ఏంజెల్ ఫండ్‌తో ఇప్పుడు మరింతగా విస్తరించినట్లు తెలిపారు.

### స్టార్టప్ కారిడార్ ఏర్పాటుకు కలిసి పనిచేద్దాం

ఆర్‌టీఐహెచ్‌ను కేంద్రంగా చేసుకుని ఇండియా-కొరియా స్టార్టప్ కారిడార్ ఏర్పాటు కోసం కలిసి పనిచేద్దామని కొరియన్ సంస్థలను ఆహ్వానించారు. ఒక ప్రత్యేక కొరియా డెస్క్, సాఫ్ట్-ల్యాండింగ్ "విసి బే", కొరియన్ ఏజెన్సీలతో (కోట్రా/కె-స్టార్టప్) సహ-ఇంక్యుబేషన్ ఏర్పాటు చేస్తాం. దీనిద్వారా రెండువైపులా మార్కెట్ ప్రవేశం లభిస్తుంది. కొరియన్ స్టార్టప్‌లు భారతదేశం లోని టైర్ 2-3 మార్కెట్లలోకి, ఆంధ్రప్రదేశ్ స్టార్టప్‌లు కొరియా లోకి రావడం సులభతరమవుతుందని తెలిపారు. భారతదేశ ఆక్వాకల్చర్‌లో ఆంధ్రప్రదేశ్ సుమారు 40 శాతం వాటాను కలిగి ఉందని చెబుతూ 1,053 కిలోమీటర్ల సుదూర తీరప్రాంతం వెంబడి లాజిస్టిక్స్, ఫిన్‌టెక్, డీప్-టెక్, ఫ్రాంటియర్ టెక్, అధునాతన తయారీ హబ్‌లలో పెట్టుబడులు కొరియన్ సంస్థలకు లాభసాటి కాగలవని వివరణాత్మకంగా చెప్పారు.

### అమరావతిలో తొలి క్వాంటం-ఏఐ యూనివర్సిటీ

ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశ ఏఐ రాజధానిగా నిలపడం మా ధ్యేయం. ఇందులో భాగంగా గూగుల్ ఏఐ హబ్‌కు ఏప్రిల్‌లో శంకుస్థాపన చేశాం. రిలయన్స్, సిఫీ, కంట్రోల్ ఎస్ తదితర సంస్థలు ఏపీలో 10 గిగావాట్ల డేటా-సెంటర్ పైప్‌లైన్ ఏర్పాటు చేస్తున్నాయి. తద్వారా స్టార్టప్‌లకు సరసమైన ధరలకు పెద్దఎత్తు న కంప్యూటింగ్, డిజిటల్ మౌలిక సదుపాయాలు అందుబాటు లోకి వస్తాయి. భారతదేశపు మొట్టమొదటి క్వాంటం ఏఐ విశ్వ విద్యాలయం అమరావతి క్వాంటం వ్యాలీలో ఆవిష్కృతమవు తోంది. దీనిద్వారా భారతదేశపు అత్యంత అధునాతన 133-క్యూబిట్ ఐబీఎం క్వాంటం సిస్టమ్ టూల్, ఐబీఎం-టీసీఎస్ క్వాంటం క్లౌడ్ సర్వీసెస్, ఒక క్వాంటం హార్డ్‌వేర్ పార్క్ అందు బాటులోకి రానున్నాయి. కొరియన్ డీప్-టెక్ స్టార్టప్‌ల పరిశోధ న, సహ-అభివృద్ధికి ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. రౌండ్ టేబుల్ సమావేశంలో స్టార్టప్‌ల వ్యవస్థాపకులు, ఆయా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏపీలో షూఆల్స్, ఇన్నోవేషన్ సెంటర్



*పాదరక్షల యూనిట్ పనులు వేగవంతం చేయండి - సంస్థ ఛైర్మన్ లీ చియాంగ్-గెన్‌తో లోకేష్ భేటీ*



సియోల్ (సౌత్‌కొరియా): దక్షిణ కొరియాకు చెందిన ప్రఖ్యాత మెడికల్ డివైస్ సర్టిఫైడ్ స్మార్ట్ హెల్త్‌కేర్ ఫుట్‌వేర్ సంస్థ షూఆల్స్ (Shoealls) కంపెనీ లిమిటెడ్ చైర్మన్, సీఈవో లీ చియాంగ్-గెన్‌తో మంత్రి నారా లోకేష్ సియోల్‌లో భేటీ అయ్యారు. షూఆల్స్ సంస్థ ప్రభుత్వంతో చేసుకున్న ఎంవోయూ మేరకు ఆంధ్రప్రదేశ్‌లో పాదరక్షల తయారీ యూనిట్ పనులను వేగంగా ప్రారంభించా ల్సిందిగా విజ్ఞప్తి చేశారు. రూ.300 కోట్లతో ఏర్పాటు కానున్న ఈ యూనిట్ ద్వారా సుమారు 3 వేల మందికి ఉపాధి లభించనుం దని తెలిపారు. రాష్ట్రంలో ఒక ఆర్‌అండ్‌డీ, ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేసి ఏపీని రిటైల్, డిస్ట్రిబ్యూషన్ హబ్‌గా మార్చాలని కోరారు. షూఆల్స్ సంస్థ చైర్మన్ లీ చియాంగ్-గెన్ మాట్లాడుతూ మాగ్నెటిక్ థెరపీ, షాక్



అబ్సార్ప్షన్, కూలింగ్ సోల్స్, యాంటీ బాక్టీరియల్ మెటీరియల్స్ ఏకీకరణతో ఎంఎఫ్‌డీఎస్-సర్టిఫైడ్ మెడికల్ ఫుట్‌వేర్ తయారీలో తమ సంస్థ ప్రత్యేకత కలిగి ఉందని చెప్పారు. సియోల్ నేషనల్ యూనివర్సిటీ, ఈవా ఉమెన్స్ యూని వర్సిటీ మెడికల్ సెంటర్‌తో కలిసి ఏఐ స్మార్ట్ మెడికల్ ఫుట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనల ను సానుకూలంగా పరిశీలిస్తామని తెలిపారు.




## శ్రీసిటీ యూనిట్ నిర్మాణం త్వరగా పూర్తిచేయండి

*సోలమ్ గ్రూప్ ప్రతినిధితో లోకేష్ భేటీ*




సియోల్ (సౌత్ కొరియా): దక్షిణ కొరియాకు చెందిన ఎలక్ట్రా నిక్ షెల్ఫ్ లేబుల్స్, ఐఓటీ అండ్ పవర్ ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థ సోలమ్ గ్రూప్ గ్లోబల్ ఆపరేషన్స్ ఆఫీసర్ జీగాబ్ హాతో మంత్రి నారా లోకేష్ సియోల్‌లో భేటీ అయ్యారు. శ్రీసిటీలో రూ.338 కోట్లతో సోలమ్ సంస్థ ఈవీ ఛార్జర్ పవర్ మాడ్యుల్స్, ఆటోమోటి వ్ ఎలక్ట్రానిక్స్ యూనిట్ నిర్మిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. త్వరగా శ్రీసిటీ యూనిట్ నిర్మాణ పనులు పూర్తి చేసి ఉత్పత్తిని ప్రారంభించాలని కోరారు. సీఎస్‌వోటీ(టీసీఎల్)కి తిరుపతి నుంచి డిస్‌ప్లే అసెంబ్లీ ఫెసిలిటీ ఉన్నందున ఎలక్ట్రానిక్ షెల్ఫ్ లేబుల్స్, ఇతర డిస్‌ప్లే సంబంధిత ఉత్పత్తుల తయారీని శ్రీసిటీ యూనిట్‌లో చేపట్టి కార్యకలాపాల ను విస్తరించాలని సోలమ్ సంస్థ సీఈవోకు విజ్ఞప్తి చేశారు. సోలమ్ గ్రూప్ గ్లోబల్ ఆపరేషన్స్ ఆఫీసర్ జీగాబ్ హా మాట్లాడుతూ సోలమ్ ఇండియా హైటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా నోయిడా (యూపీ)లో పీబీబీఏ తయారీ కేంద్రం, శ్రీసిటీలో కొత్త ప్లాంట్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. సోలమ్ సంస్థ 16 దేశాల్లో తమ కార్యకలాపాలను విస్తరించి సరఫరా, విక్రయ నెట్‌వర్క్ కలిగి ఉందని తెలిపారు. Vusion Group, E Ink, Panasonic వంటి సంస్థలతో పాటు ప్రపంచ ఈఎస్ఎల్ రంగంలో అగ్రశ్రేణిలో నిలుస్తోందని చెప్పారు. సాధ్యమైనంత త్వరగా శ్రీసిటీ యూనిట్ నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.





# శ్రీసిటీలో విద్యుత్ పరికరాల తయారీ యూనిట్

### హ్యోసంగ్ ప్రతినిధితో భేటీలో లోకేష్ విజ్ఞప్తి



సియోల్ (సౌత్ కొరియా): హ్యోసంగ్ హెవీ ఇండస్ట్రీస్ కార్పో రేషన్ పవర్ సిస్టమ్స్ పీయూ ప్రెసిడెంట్ యోకోటా తకేషితో మంత్రి నారా లోకేష్ సియోల్‌లోని హ్యోసంగ్ ప్రధాన కార్యాలయంలో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రస్తుతం రూ.8 వేల కోట్ల విలువైన ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్ కలిగి ఉందని చెప్పారు. 2034 నాటికి 15 గిగావాట్ల ట్రాన్స్‌మిషన్ రోడ్ మ్యాప్‌తో 160 జీడబ్ల్యూ క్లీన్ ఎనర్జీ సాధన ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పనిచేస్తుందని వివరించారు. 7,248 ఎండబ్ల్యూ కొవ్వాడ అణు విద్యుత్ ప్రాజెక్టు లకు ప్రభుత్వం ఆమోదం తెలిపింద ని, వీటన్నింటికీ భారీ స్థాయిలో 765/800 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు, జీఐఎస్, స్టాట్‌కం పరికరాలు అవసరం అవుతాయన్నారు. వీటితో పాటు రాష్ట్రంలో పారిశ్రామిక అవసరాల కోసం విద్యుత్ మౌలిక సదుపాయాల విస్తరణ నేపథ్యంలో విద్యుత్ పరికరా లకు భారీ డిమాండ్ ఉందన్నారు. తిరుపతి లేదా శ్రీసిటీ సమీపంలో స్విచ్ గేర్లు, ఇతర విద్యుత్ పరిక రాల తయారీ లేదా అసెంబ్లింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. హ్యోసంగ్ హెవీ ఇండస్ట్రీస్ కార్పోరేషన్ పవర్ సిస్టమ్స్ పీయూ ప్రెసిడెంట్ యోకోటా తకేషి మాట్లాడుతూ 2006 నుంచి భారత్(పూణే)లో తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్న దని చెప్పారు. భారతదేశంలో 66-800 కేవీ జీఐఎస్ పరికరాలను తయారు చేసే ఏకైక సంస్థ హ్యోసంగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మాత్రమే నని చెప్పారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తా మని చెప్పారు.

# ఏపీలో మైక్రో ఎల్ఈడీ డిస్‌ప్లే మెటీరియల్ హబ్

### సాఫ్ట్-ఈపీఐ సీఈవోతో లోకేష్ భేటీ



సియోల్ (సౌత్ కొరియా): దక్షిణ కొరియాకు చెందిన GaN ఎపిటాక్సీ, మైక్రో ఎల్ఈడీ, పవర్ ఎలక్ట్రానిక్స్ మెటీరియల్ తయారీ సంస్థ సాఫ్ట్-ఈపీఐ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో సుంగ్ మిన్ హ్వాంగ్, సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్ ఇన్-సుంగ్ చోలతో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. భారత్‌లోని కంపెనీ లతో భాగస్వామ్యం కుదుర్చుకుని డిస్‌ప్లే తయారీదారుల కోసం ఏపీలో మైక్రో ఎల్ఈడీ డిస్‌ప్లే-మెటీరియల్ హబ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. తిరుపతి ఐఐటీ సహకారంతో ఒక అడ్వాన్స్‌డ్ ఎపిటాక్సీ సెంటర్, GaN ఎపిటాక్సీ, MOCVD, మైక్రో ఎల్ఈడీలలో ఏటా 500 మంది టెక్నీషియన్లకు శిక్షణ ఇచ్చే సాఫ్ట్-ఈపీఐ అకాడమీని ఏపీ ప్రభుత్వంతో కలిసి ఏర్పాటు చేయాలని కోరారు. సాఫ్ట్-ఈపీఐ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో సుంగ్ మిన్ హ్వాంగ్ మాట్లాడుతూ తమ సంస్థ దక్షిణ కొరియాలో GaN ఎపివేఫర్లు, మైక్రో-ఎల్ఈడీ ఉత్పత్తులను తయారు చేసి ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతి చేస్తుందని చెప్పారు. భారత్‌లో ప్రస్తుతానికి ప్రత్యక్ష తయారీ కార్యకలాపాలు లేవని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతి పాదనలను పరిశీలిస్తామని తెలిపారు.







# సెమీ కండక్టర్స్ డిస్ ప్లే ఫ్యాబ్ ఏర్పాటు చేయండి

### సియోల్ ప్రతినిధితో భేటీలో లోకేష్ వినతి



సియోల్ (సౌత్‌కొరియా): సియోల్ సెమీ కండక్టర్స్ వైస్ ప్రెసిడెంట్ తాయెహ్యుంగ్ లీతో మంత్రి నారా లోకేష్ సియోల్‌లో భేటీ అయారు. 2026లో భారతదేశం మొత్తం పెట్టుబడుల్లో 25 శాతం, గత 24 నెలల్లో 240 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆంధ్రప్రదేశ్ ఆకర్షించిందని చెప్పారు. పరిశ్రమ అవసరాలను గుర్తించి నైపుణ్యాలను అందించడానికి నైపుణ్యం, కౌసలం పథకా లను ప్రారంభించామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో కియా, ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్, ఎల్‌జీ కెమ్, ఎంసీఎన్‌ఎక్స్ (కెమెరా మాడ్యూల్స్), సోలమ్ (ఏసీ విడిభాగాలు), హ్వాసంగ్ (పాదరక్షలు) వంటి 40కి పైగా కొరియన్ కంపెనీలు తమ యూనిట్లను నెలకొల్పాయని చెప్పారు. ఏపీ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం ఉందని తెలిపారు. బుల్లెట్ రైళ్లు, రేర్ ఎర్త్ కారిడార్లు, గ్రీన్‌ఫీల్డ్ రాజధాని నగరాన్ని నిర్మించడంలో కేంద్రం మద్దతుతో ఏపీ ముందుకెళు తున్నట్లు వివరించారు. ఇటీవల ఇండియా సెమీ కండక్టర్స్ మిషన్ ఆమోదించిన ప్రాజెక్ట్ ఏఎస్ఐపీ, ఏపీఏసీ లిమిటెడ్ కొరియన్ కంపెనీతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. దీనిని శ్రీసిటీ లేదా దాని పరిసర ప్రాంతాల్లో సియోల్ సెమీ కండక్టర్స్ సంస్థ తమ డిస్‌ప్లే ఫ్యాబ్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

**ప్రతిపాదనలను పరిశీలిస్తాం**

సియోల్ సెమీ కండక్టర్స్ వైస్ ప్రెసిడెంట్ తాయెహ్యుంగ్ లీ మాట్లాడుతూ తమ సంస్థ గత నెలలో ప్రపంచం లోనే మొట్టమొదటి హెచ్‌వీ ఆప్టో సెమీ కండక్టర్‌ను ప్రారంభించిందని చెప్పారు. భారత్‌లో తమ సంస్థ ప్రస్తుతం సేల్స్, డిస్ట్రిబ్యూషన్ కార్యాలయా నికి మాత్రమే పరిమితమైనట్లు తెలిపారు. భారత్‌లో నేరుగా లేదా జాయింట్ వెంచర్ ద్వారా పెట్టుబడి ప్రణాళికలు ఉన్నాయని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని అన్నారు.

# బీసీల అభ్యున్నతి టీడీపీ లక్ష్యం

మంగళగిరి (చైతన్య రథం): బీసీల అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో బీసీలకు మరోసారి మంచి రోజులు ప్రారంభమయ్యాయని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. సోమవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె బీసీ సంక్షేమం, విద్య, ఉపాధి, రాజకీయ సాధికారత, రాయలసీమ అభివృద్ధి, గత ప్రభుత్వ వైఖరిపై విస్తృతంగా మాట్లాడారు. బీసీలు సమాజానికి వెన్నెముక అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశ్వసిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. సమాజంలో సగానికి పైగా ఉన్న బీసీల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి రూ.39 వేల కోట్లు, రెండో బడ్జెట్‌లో రూ.47 వేల కోట్లు, మూడో బడ్జెట్‌లో రూ.51 వేల కోట్లు కేటాయించామని వెల్లడించారు. మూడు బడ్జెట్లలో కలిపి రూ.1.37 లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించడం చరిత్రలోనే తొలిసారని, బీసీల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 109 మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల విద్యాసంస్థలు పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు. వాటిలో 56 బాలుర, 53 బాలికల గురుకులాలు ఉండగా, దాదాపు 50 వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని చెప్పారు. మరో 10 కొత్త ఎంజేపీ గురుకులాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యం, భోజనం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ప్రస్తుత పోటీ ప్రపంచానికి అనుగుణంగా సాంకేతిక విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. గురుకులాల్లో ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం ఏడాదికి రూ.1.50 లక్షలు, బీసీ హాస్టళ్లలో ఒక్కో విద్యార్థిపై రూ.75 వేల వరకు వ్యయం చేస్తోందని చెప్పారు.

ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో బీసీ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని మంత్రి తెలిపారు. ఈ ఏడాది పదో తరగతిలో ఎంజేపీ విద్యార్థులు 96.02 శాతం ఉత్తీర్ణత సాధించగా, బీసీ హాస్టళ్ల విద్యార్థులు 85.99 శాతం ఉత్తీర్ణత నమోదు చేశారని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్‌లో జూనియర్ ఇంటర్‌లో 97 శాతం, సీనియర్ ఇంటర్‌లో 94 శాతం ఉత్తీర్ణత సాధించడం గర్వకారణమన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్నామని, పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని తెలిపారు. బీసీ విద్యార్థులకు నీట్, ఐఐటీ ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందించేందుకు శ్రీసత్యసాయి జిల్లా టేకులోడు, విశాఖ జిల్లా సింహాచలంలో రెండు ఎక్స్‌లెన్స్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. గత ఏడాది ఐఐఐటీలలో 302 మంది, ఈ ఏడాది ఇప్పటివరకు 275 మంది బీసీ గురుకుల విద్యార్థులు ఎంపికయ్యారని, కౌన్సెలింగ్ కొనసాగుతున్నందున మరింత మంది ఎంపికయ్యే అవకాశం ఉందన్నారు. గత ఏడాది ఐఐటీ, ఎన్ఐటీ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో 10 మంది విద్యార్థులు ప్రవేశం పొందారని చెప్పారు.

- మూడు బడ్జెట్లలో రూ.1.37 లక్షల కోట్ల కేటాయింపు
- బీసీ విద్య, గురుకులాలు, హాస్టళ్ల అభివృద్ధికి ప్రాధాన్యం
- బీసీలను అణగదొక్కింది జగన్ సర్కారే
- జగన్ నిర్లక్ష్యాన్ని సరిదిద్దుతూ సంక్షేమ కార్యక్రమాల అమలు
- మీడియా సమావేశంలో బీసీ సంక్షేమ మంత్రి సవిత వెల్లడి



అలాగే, గురుకుల విద్యార్థులకు క్రీడా సామగ్రిని అందజేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే ట్రాక్‌సూట్లు పంపిణీ చేశామని చెప్పారు. చెస్‌లో విద్యార్థులు రాణించేందుకు ఏపీ చెస్ అకాడమీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నామని, దీని ద్వారా విద్యార్థుల్లో మేధస్సు, ఏకాగ్రత పెరగడంతో పాటు మానసిక ఒత్తిడిని అధిగమించే సామర్థ్యం కూడా పెరుగుతుందని పేర్కొన్నారు.

### 'తల్లికి వందనం'తో విద్యార్థులకు అండ

తల్లికి వందనం పథకం కింద కుటుంబంలో చదువుతున్న ప్రతి విద్యార్థికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని, విద్యామిత్ర కిట్లను కూడా పంపిణీ చేస్తున్నామని మంత్రి తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి ఆరు ఎంజేపీ బాలికల పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేశామని, దీని ద్వారా 960 మంది బాలికలకు ఉన్నత విద్య అవకాశాలు కల్పించామని వెల్లడించారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న 10 గురుకులాల ద్వారా మరో 5 వేల మంది బీసీ విద్యార్థులకు విద్యా అవకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు.

### శాశ్వత భవనాలకు రూ.500 కోట్లు

ఎంజేపీ గురుకులాలకు శాశ్వత భవనాల నిర్మాణం కోసం సాస్కీ నిధుల ద్వారా రూ.500 కోట్లు కేటాయించామని మంత్రి తెలిపారు. గురుకులాల్లో ఖాళీ స్థలాల్లో కిచెన్ గార్డెన్లను అభివృద్ధి చేసి కూరగాయల సాగు చేపడుతున్నామని, విద్యార్థులకు సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పించే చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

### జగన్ ప్రభుత్వం నిలిపివేసిన గురుకులాలను పూర్తి చేశాం

2014-19లో మంజూరు చేసిన గుడిబండ, గుండుమల, పులివెందుల, రొద్దం బీసీ గురుకులాలను గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మంత్రి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.30 కోట్లతో వాటి నిర్మాణాలు పూర్తి చేసి త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే రూ.26.71 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా 62 ఎంజేపీ భవనాలకు మరమ్మతులు చేపట్టామని వెల్లడించారు.

### బీసీ హాస్టళ్ల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

రాష్ట్రంలో ప్రస్తుతం 998 బీసీ హాస్టళ్లలో 85 వేల మంది విద్యార్థులు వసతి పొందుతున్నారని మంత్రి తెలిపారు. ఐవీఆర్ఎస్ సర్వేలో హాస్టళ్ల పనితీరుపై 78.02 శాతం మంది తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారని చెప్పారు. గత ప్రభుత్వం ఐదేళ్లపాటు హాస్టళ్ల మరమ్మతులకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, డైట్ బిల్లులు కూడా చెల్లించలేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్‌లో ఉన్న రూ.110 కోట్ల డైట్ చార్జీలను చెల్లించిందన్నారు.

104 బీసీ హాస్టళ్లలో ఎస్.ఆర్. శంకరన్ రిసోర్స్ సెంటర్లను ఏర్పాటు చేశామని, ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ ద్వారా విద్యార్థుల హాజరు నమోదు చేసి నిధుల దుర్వినియోగాన్ని అరికడుతున్నామని తెలిపారు. 2024లో రూ.13.10 కోట్లు, 2025లో సాస్కీ నిధుల ద్వారా రూ.20 కోట్లతో మరమ్మతులు చేపట్టామని, ఈ ఏడాది మరో రూ.20 కోట్లతో భవనాల మరమ్మతులు, కొత్త నిర్మాణాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

### హాస్టళ్లలో మౌలిక సదుపాయాల కల్పన

డీఎంఎఫ్, సీఎస్ఆర్ నిధులు, ఇతర వనరుల ద్వారా దాదాపు రూ.35 కోట్లకు పైగా సమీకరించి బీసీ హాస్టళ్లలో మరమ్మతులు, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించామని మంత్రి తెలిపారు. రూ.6 కోట్లతో దోమతెరలు ఏర్పాటు చేశామని, రూ.18 కోట్లతో వంట పాత్రలు, విద్యార్థులకు అవసరమైన సామగ్రి కొనుగోలు చేశామని చెప్పారు. రూ.16.85 కోట్లతో 772 ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేశామని, హాస్టళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. 642 హాస్టళ్లలో నిరంతర విద్యుత్ సరఫరా కోసం ఇన్వర్టర్లు ఏర్పాటు చేస్తున్నామని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని తెలిపారు.

స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా 971 మరుగుదొడ్లు నిర్మిస్తున్నామని, రూ.4 కోట్లతో బట్టలు ఆరేసే స్టాండ్లు, వాల్ హ్యాంగర్లు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. 260 మంది వంట కార్మికులను నియమించామని, మరో 142 మందిని త్వరలో నియమిస్తామని, హాస్టళ్ల పరిశుభ్రత కోసం 1,291 మంది పారిశుధ్య సిబ్బందిని నియమిస్తున్నామని చెప్పారు.

### బీసీ యువతకు ఉచిత కోచింగ్

బీసీ యువత ఉన్నత ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో సివిల్ సర్వీసెస్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ అందిస్తున్నామని మంత్రి వెల్లడించారు. విజయవాడ గొల్లపూడిలో ప్రత్యేక సివిల్ సర్వీసెస్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేసి ప్రతి ఏడాది వంద మందికి శిక్షణతో పాటు ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే కొందరు అభ్యర్థులు సివిల్స్ ప్రిలిమ్స్‌కు అర్హత సాధించగా, మరికొందరు ఆర్ఆర్‌బీ, బ్యాంకులు, ఎస్ఐ, గ్రూప్-2 ఉద్యోగాలు సాధించారని వెల్లడించారు.

మెగా డీఎస్సీ కోసం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో ఉచిత శిక్షణ అందించామని, రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లోని బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా 5,720 మందికి శిక్షణ ఇచ్చామని, వారిలో 280 మంది ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారని తెలిపారు. శిక్షణ పొందుతున్న ప్రతి అభ్యర్థికి రెండు నెలల పాటు నెలకు రూ.1,500 స్టైఫండ్‌తో పాటు స్టడీ మెటీరియల్ కొనుగోలుకు రూ.1,000 అందిస్తున్నామని, ప్రభుత్వం త్వరలో మరో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నందున వెంటనే ఉచిత కోచింగ్ ప్రారంభిస్తామని వెల్లడించారు. గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షల కోసం విశాఖపట్నం, అనంతపురం, తిరుపతిలో మూడు ప్రత్యేక బీసీ స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

### ఆదరణ 3.0తో స్వయం ఉపాధి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. గీత కార్మికులకు మద్యం దుకాణాలు, బార్ల కేటాయింపుల్లో 10 శాతం వాటా కల్పించామని, వడ్డెరలకు క్వారీల కేటాయింపులో 33 శాతం రిజర్వేషన్, సినరేజ్ ఫీజు, ప్రీమియంలో 50 శాతం మినహాయింపు కల్పించామని వెల్లడించారు. మత్స్యకారులకు వేట నిషేధకాలంలో ఇచ్చే ఆర్థిక సాయాన్ని రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచామని తెలిపారు.

నాయీ బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్‌ను 150 యూనిట్ల నుంచి 200 యూనిట్లకు పెంచడంతో పాటు దేవాలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణుల గౌరవ వేతనాన్ని రూ.20వేల నుంచి రూ.25వేలకు పెంచామని చెప్పారు. 93వేల నేతన్నలకు 200 యూనిట్లు, 11 వేల మంది మరమగ్గం నేతన్నలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ఇందుకోసం రూ.150కోట్లు వెచ్చిస్తున్నామని వెల్లడించారు. ఆదరణ 3.0 అమలుకు రూ.1,000 కోట్లు కేటాయించామని, ఆధునిక పరికరాలు అందించి

- (మిగతా వివరాలు 6లో)





చైతన్యరథం

# తుగ్లక్ షాకయ్యేలా జగన్ మాటలు!



- విషయ పరిజ్ఞానంలేని, ఈ జగనేనా పాలించింది..
- చరిత్రలో కోలుకోలేని ఓటమిచ్చిన ప్రజలపై కక్షగట్టాడు
- గొడ్డలి పార్టీ అనుసరిస్తున్న విధానాలు ఏ పార్టీకీ ఉండవు
- అమరావతి లక్ష కోట్ల ఆదాయాన్నిచ్చే సెల్ఫ్ ఫైనాన్స్ క్యాపిటల్
- పాలకొల్లులో మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టీకరణ

పాలకొల్లు (చైతన్య రథం): అమరావతి రాజధానిపై జగన్ మాట్లాడుతున్న మాటలకు, పిచ్చి తుగ్లక్ కూడా అసూయ పడేలా ఉన్నాయని మంత్రి నిమ్మల రామానాయుడు ఎద్దేవా చేశారు. సోమవారం పాలకొల్లు మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన గొడ్డలి పార్టీ నాయకుల్లో జగన్ మావిగన్ అజెండాతో ముందుకు వెళ్తాం అంటుంటే, సజ్జల విజయవాడే రాజధాని అంటున్నారని, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి 30 రాజధానులు కావాలంటూ ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఇలా విషయపరిజ్ఞానం లేని జగనా, గత 5 ఏళ్ళు ముఖ్యమంత్రిగా పరిపాలించింది అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారని విమర్శించారు.

నాడు ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు అమరావతిని స్వాగతిస్తున్నాను, రాజధానికి 30వేల ఎకరాలు కావాలి, నేను ఇక్కడే ఇల్లు కట్టుకుంటున్నాను అని అసెంబ్లీలో జగన్ మాట్లాడాడని మంత్రి నిమ్మల గుర్తు చేశారు. 2019 ఎన్నికల్లో 151 సీట్లతో, 50 శాతంకుపైగా ఓట్లతో, ప్రజలు అధికారం ఇస్తే, అధికారంలోకి వచ్చాక మాట మార్చి, మూడు రాజధానులు అని, ఒక్కచోట కూడా, ఒక్క ఇటుక ముక్క కూడా జగన్ పేర్చలేకపోయాడని ఎద్దేవా చేశారు. నాడు చంద్రబాబు కట్టించిన అసెంబ్లీ, సెక్రటేరియట్‌లో జగన్ ఐదేళ్లు కాలక్షేపం చేశాడన్నారు.

కూటమి ప్రభుత్వం అమరావతి రాజధానిని లక్ష కోట్ల ఆదాయం తెచ్చే, సెల్ఫ్ ఫైనాన్స్ రాజధానిగా నిర్మిస్తుందని, సంపద సృష్టించేలా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా, అమరావతిని అభివృద్ధి చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. కర్ణాటకకు బెంగుళూరు, తమిళనాడుకు చెన్నై, తెలంగాణకు హైదరాబాద్ నుండి 70 శాతం ఆదాయం అందిస్తున్నట్లే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కూడా అమరావతి అదేస్థాయిలో ఆదాయం ఆర్జిస్తుందని అన్నారు. అమరావతి రాజధాని విషయంలో గొడ్డలి పార్టీ నాయకుడు జగన్ పూటకో మాట, రోజుకో మాట, కనీస జ్ఞానం లేకుండా మాట్లాడితే భవిష్యత్తులో బెంగుళూరు, తాడేపల్లి ప్యాలెస్‌లకే పరిమితమవ్వాల్సి వస్తుందని హితవు పలికారు.

చరిత్రలో కోలుకోలేని విధంగా 2024 ఎన్నికల్లో గొడ్డలి పార్టీకి 11 సీట్లు ఇచ్చి ఓడించారని.. కనీస ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని, ప్రజలపై జగన్ కక్ష కట్టాడని.. అందుకే రాష్ట్రంలో విధ్వంశ రాజకీయాలకు తెరలేపారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో గొడ్డలి పార్టీ అనుసరిస్తున్న విధానాలు, భారతదేశంలో ఏపార్టీకి ఉండవన్నారు.

సొంత తల్లి, చెల్లి, చిన్నాన్నను పట్టించుకోని జగన్, రాష్ట్ర ప్రజల భవిష్యత్తును ఏం పట్టించుకుంటాడని మంత్రి నిమ్మల రామానాయుడు ఎద్దేవా చేశారు. సీఎం చంద్రబాబు సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలూ పని చేస్తూ, రాష్ట్రానికి పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలను తీసుకువస్తున్నారని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామ స్వరాజ్యాన్ని తీసుకురావాలని పని చేస్తున్నారని, మంత్రి నారా లోకేశ్ విద్యావ్యవస్థలో విన్నూత్న మార్పులు తీసుకొస్తున్నారని ఇలా కూటమి పార్టీల నాయకులు కిందిస్థాయినుండి పైస్థాయి వరకూ ప్రతి ఒక్కరం అహర్నిశలూ శ్రమించి రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం పని చేస్తుంటే, గొడ్డలి పార్టీనాయకులు రాష్ట్రంలో విధ్వంశాలకు వ్యూహాలు పన్నుతున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు.

## గల్లంతైన మత్స్యకారుల కోసం
# సహాయక చర్యలు ముమ్మరం

- ఒకరిని సురక్షితంగా వైజాగ్‌కు తెచ్చిన నేవీ
- మెరుగైన వైద్యం కోసం ఐఎన్ఎస్ డేగాకు తరలింపు
- మిగిలినవారి కోసం గాలింపు కొనసాగుతోంది: మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి (చైతన్య రథం): విశాఖపట్నం తీరంలో గల్లంతైన మత్స్యకార పడవలోని ఆరుగురు మత్స్యకారుల కోసం భారత కోస్ట్ గార్డ్, భారత నౌకాదళం, కోస్టల్ సెక్యూరిటీ పోలీసులు, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ తదితర సంస్థలు సమన్వయంతో ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయని వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఇప్పటికే పడవ యజమాని కర్రి చిన్నను ఎంవీ యూనివర్స్ వెల్తీ అనే వాణిజ్య నౌక సురక్షితంగా రక్షించిందని మంత్రి తెలిపారు. అనంతరం భారత నౌకాదళం, భారత కోస్ట్ గార్డ్, కోస్టల్ సెక్యూరిటీ పోలీసులు, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ సమన్వయంతో భారత నౌకాదళానికి చెందిన హెలికాప్టర్ ద్వారా ఆయనను వాణిజ్య నౌక నుంచి ఎయిర్‌లిఫ్ట్ చేసి సోమవారం సాయంత్రం విశాఖలోని ఐఎన్ఎస్ డేగాకు సురక్షితంగా తరలించారని చెప్పారు. ప్రస్తుతం కర్రి చిన్న క్షేమంగా ఉన్నారని, మెరుగైన వైద్య చికిత్స కోసం గాజువాకలోని కిమ్స్ ఐకాన్ ఆసుపత్రికి తరలించినట్టు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

మిగిలిన ఆరుగురు మత్స్యకారుల కోసం ప్రతికూల వాతావరణ పరిస్థితులు, బలమైన గాలులు, ఎత్తైన అలలు ఉన్నప్పటికీ గాలింపు చర్యలు ఏమాత్రం తగ్గకుండా కొనసాగుతున్నాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. కోస్ట్ గార్డ్ నౌకలు ఐసీజీఎస్ కనక్‌లతా బరువా, ఐసీజీఎస్ వీరా నిరంతరం గాలింపు నిర్వహిస్తుండగా, వైమానిక నిఘా, ఎలక్ట్రానిక్ పర్యవేక్షణ కూడా కొనసాగుతోందని పేర్కొన్నారు. కోస్టల్ సెక్యూరిటీ పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న విశాఖ రేంజ్ ఐజీ గోపీనాథ్ జట్టి స్వయంగా సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ అన్ని శాఖల మధ్య సమన్వయం చేస్తున్నారని మంత్రి తెలిపారు. మిగిలిన మత్స్యకారులను సురక్షితంగా గుర్తించి తీసుకురావడమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత. అందుబాటులో ఉన్న అన్ని నౌకలు, హెలికాప్టర్లు, సాంకేతిక వనరులతో నిరంతరాయంగా గాలింపు కొనసాగుతోంది. బాధిత కుటుంబాలు ధైర్యంగా ఉండాలి. ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు.



# బీసీల అభ్యున్నతి టీడీపీ లక్ష్యం

(5వ పేజీ తరువాయి)

సంప్రదాయ వృత్తిదారులకు శాశ్వత ఉపాధి కల్పించనున్నామని తెలిపారు.

### బీసీల రాజకీయ సాధికారతకు చర్యలు

బీసీలకు రాజ్యాధికారం చేరువ చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని మంత్రి సవిత పేర్కొన్నారు. చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపినట్లు తెలిపారు. నామినేటెడ్ పదవుల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని, స్థానిక సంస్థల్లో కూడా 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. ఇందుకోసం రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ప్రత్యేక డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి ఇప్పటికే జిల్లాల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు.

### త్వరలో బీసీ రక్షణ చట్టం

బీసీల ఆత్మగౌరవం, రక్షణ, సామాజిక న్యాయం కోసం "బీసీ రక్షణ చట్టం–2026" తీసుకురానున్నట్లు మంత్రి తెలిపారు. దేశంలోనే తొలిసారిగా ఇటువంటి చట్టాన్ని తీసుకువస్తున్నామని, 138 బీసీ కులాలకు ఈ చట్టం రక్షణ కల్పిస్తుందని చెప్పారు. చట్టానికి సంబంధించిన తుది ముసాయిదా సిద్ధమైందని, బీసీ మంత్రులు ఇప్పటికే మూడుసార్లు సమావేశమై



చర్చించారని, అసెంబ్లీ ఆమోదం అనంతరం కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నట్లు వెల్లడించారు.

ప్రతి జిల్లా కేంద్రంలో బీసీ భవనాల నిర్మాణం చేపడుతున్నామని, ఇప్పటికే కర్నూలు, ఏలూరు, నెల్లూరులో ఒక్కోటి రూ.7 కోట్ల వ్యయంతో భవనాలు మంజూరు చేశామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.10 కోట్లతో 48 బీసీ కమ్యూనిటీ హాళ్లు నిర్మిస్తున్నట్లు వెల్లడించారు.

### బీసీ కార్పొరేషన్ ద్వారా రూ.32,533 కోట్ల లబ్ధి

గత రెండేళ్లలో బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అమలైన వివిధ సంక్షేమ పథకాల ద్వారా 117.68 లక్షల మంది బీసీ లబ్ధిదారులకు రూ.32,533.68 కోట్లు అందజేశామని మంత్రి తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కింద 2024–26 మధ్య 29,16,610 మంది బీసీ లబ్ధిదారులకు రూ.25,021.88 కోట్లు చెల్లించినట్లు వెల్లడించారు. దీపం–2 పథకం కింద 54,10,116 మంది బీసీ లబ్ధిదారులకు రూ.1,864.77 కోట్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద 1,17,034 మంది విద్యార్థులకు రూ.911.51 కోట్లు, తల్లికి వందనం పథకం కింద 30,38,564 మంది విద్యార్థులకు రూ.3,950.13 కోట్లు అందించినట్లు తెలిపారు. ఆటో డ్రైవర్ సేవలో భాగంగా 1,61,538 మంది ఆటో డ్రైవర్లకు రూ.242.31 కోట్లు, పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల రూపంలో 558 మంది విద్యార్థులకు రూ.72 లక్షలు, ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం ద్వారా 327 మంది విద్యార్థులకు రూ.38.95 కోట్లు, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి కింద 55 మంది విద్యార్థులకు రూ.6.92కోట్లు అందించినట్లు చెప్పారు. మత్స్యకార సేవలో భాగంగా 1,23,973 మంది మత్స్యకారులకు రూ.496.49 కోట్లు చెల్లించామని వెల్లడించారు. బీసీల విద్య, ఉపాధి, రాజకీయ సాధికారత, సామాజిక రక్షణ కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి సవిత స్పష్టం చేశారు. బడ్జెట్ కేటాయింపుల నుంచి విద్య, హాస్టళ్లు, గురుకులాలు, స్వయం ఉపాధి, సంక్షేమ పథకాలు, రాజకీయ అవకాశాలు, బీసీ రక్షణ చట్టం వరకు ప్రతి అంశంలో బీసీలకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో బీసీల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా మరిన్ని కార్యక్రమాలు అమలు చేస్తామని మంత్రి సవిత తెలిపారు.

చైతన్యరథం

# 'జువ్వలదిన్నె' నిర్వహణ ప్రయివేట్‌కు!

- రూ.306.29 కోట్లతో ఫిషింగ్ హార్బర్ నిర్మాణం
- 6100 మంది మత్స్యకారులకు ప్రత్యక్ష ప్రయోజనం
- పారదర్శక వేలం విధానంతో మధ్యవర్తుల ప్రభావానికి కళ్లెం
- కేరళ, తమిళనాడు తరహా నిర్వహణ: మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

అమరావతి (చైతన్య రథం): మత్స్యకారుల సంక్షేమం, జీవనోపాధి మెరుగుదలతోపాటు వారి ఆర్థికాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, నెల్లూరు జిల్లాలో నిర్మితమవుతున్న జువ్వలదిన్నె మత్స్యకార హార్బర్ ఇందుకు ప్రత్యేక నిదర్శనమని పెట్టుబడులు, మౌలిక సదుపాయాల మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. ఫిషింగ్ హార్బర్‌కు సంబంధించి కీలకమైన నిర్వహణ బాధ్యతలను అప్పగించేందుకు అర్హత కలిగిన సంస్థల నుంచి ప్రతిపాదనలు ఆహ్వానించేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు మంత్రి ఒక ప్రకటనలో వెల్లడించారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను సమర్థవంతంగా నిర్వహించడం, పరిశుభ్రత, భద్రత, మానవ వనరుల వినియోగం, మౌలిక సదుపాయాల నిర్వహణను మరింత మెరుగుపరచడం కోసం ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ కింద ప్రతిపాదనలు ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి స్పష్టం చేశారు.

### కేరళ, తమిళనాడు విధానాల అధ్యయనం

కీలకమైన పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్వహణ ప్రస్తుతం ప్రభుత్వాలకు తలకు మించిన భారంగా మారుతున్న నేపథ్యంలో, ఈ అంశంపై దేశంలోని ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అధ్యయనం చేసిందని మంత్రి తెలిపారు. ముఖ్యంగా కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ప్రైవేట్ ఆపరేటర్లు అత్యంత సమర్థవంతంగా పోర్టులు, ఫిషింగ్ హార్బర్లను నిర్వహిస్తున్న ఉదంతాలు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మత్స్యకారులకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన, నిర్వహణ అందించేందుకు ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ కింద ప్రైవేట్ సంస్థల నుంచి టెండర్లు పిలవాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా అత్యధిక వార్షిక లైసెన్స్ ఫీజు కోట్ చేసిన సంస్థను ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ (ఓ&ఎమ్) కోసం ఎంపిక చేయనున్నారని, అదే సమయంలో హార్బర్ భూమిపై ఎంపికైన సంస్థకు ఎటువంటి యాజమాన్య బదిలీ లేదా లీజు హక్కులు కల్పించబడవని మంత్రి స్పష్టం చేశారు.

### పారదర్శక వేలం విధానం, మెరుగైన సేవలు

ప్రైవేట్ ఆపరేటర్ ద్వారా హార్బర్‌లో పరిశుభ్రత, పారిశుధ్యం, భద్రత అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించబడుతుందని మంత్రి తెలిపారు. బోట్ల నిలుపుదల నుంచి ఐస్ ప్లాంట్లు, కోల్డ్ స్టోరేజ్ వరకు అన్ని సదుపాయాలు నిరంతరం అందుబాటులో ఉండేలా నిర్వహణ చేపట్టబడుతుందని చెప్పారు. పారదర్శకమైన వేలం విధానం అమలు చేయడం ద్వారా మధ్యవర్తుల ప్రభావం తగ్గి, మత్స్యకారులకు వారి చేపలకు పోటీ ధరలు లభించి ఆదాయం పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. ఐస్ ప్లాంట్లు, కోల్డ్



స్టోరేజ్‌లను సమర్థవంతంగా నిర్వహించడం వల్ల చేపల వేట అనంతర నష్టాలు గణనీయంగా తగ్గి, చేపల నాణ్యత మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా విశ్రాంతి గదులు, నెట్ మెండింగ్ షెడ్లు, ఇతర సౌకర్యాలన్నీ నిరంతరం నిర్వహించబడటం వల్ల మత్స్యకారులు మరింత సురక్షితమైన, పరిశుభ్రమైన, అనుకూలమైన వాతావరణంలో తమ వృత్తిని కొనసాగించగలుగుతారని తెలియజేశారు.

### 95.51 శాతం పూర్తయిన నిర్మాణ పనులు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను ఆధునిక ఫిషింగ్ సెంటర్‌గా అభివృద్ధి చేసి, మత్స్యకారుల ఆదాయం, జీవన ప్రమాణాలు, ఎగుమతి అవకాశాలు పెంపొందించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతోందని మంత్రి వెల్లడించారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌లో ఇప్పటివరకు రూ.306.29 కోట్ల వ్యయంతో 95.51 శాతం భౌతిక పురోగతి సాధించినట్లు తెలిపారు. హార్బర్‌లో మొత్తం 1,250 మత్స్యకార బోట్లకు నిలుపుదల సౌకర్యం కల్పించగా, ఇందులో 1,000 మోటరైజ్డ్ బోట్లు, 200 మెకనైజ్డ్ బోట్లు, 50 ట్యూనా లాంగ్‌లైనర్ బోట్లకు వసతి కల్పించే విధంగా రూపకల్పన చేసినట్లు వివరించారు.

### 6,100 మంది మత్స్యకారులకు ప్రత్యక్ష ప్రయోజనం

ఈ హార్బర్ ద్వారా సుమారు 6,100 మంది మత్స్యకారులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరనుండగా, చేపల వ్యాపారులు, ఐస్ పరిశ్రమ కార్మికులు, రవాణా రంగం, అనుబంధ సేవల ద్వారా వేలాది మందికి పరోక్ష ఉపాధి లభించనున్నట్లు మంత్రి తెలిపారు. హార్బర్‌లో 835 మీటర్ల ఉత్తర బ్రేక్‌వాటర్, 620 మీటర్ల దక్షిణ బ్రేక్‌వాటర్, 10.50 లక్షల క్యూబిక్ మీటర్ల డ్రెడ్జింగ్, 909 మీటర్ల క్వేలు పూర్తయ్యాయి. అలాగే ఆధునిక ఆక్షన్ హాల్స్, ట్యూనా ప్యాకింగ్ హాల్, చేపల ఎండబెట్టే యార్డ్, 500 కేఎల్ సామర్థ్యంతో ఎఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్, ఐస్ ప్లాంట్, కోల్డ్ స్టోరేజ్ వంటి సదుపాయాలు సిద్ధంగా ఉన్నాయని మంత్రి తెలిపారు. మత్స్యకారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని 9 గేర్ షెడ్లు, 4 నెట్ మెండింగ్ షెడ్లు, 3 విశ్రాంతి గదులు, కమ్యూనిటీ హాల్, రెస్టారెంట్-డార్మిటరీ, గెస్ట్ హౌస్ నిర్మించారు. అదనంగా 53,695 చ.మీ. అంతర్గత రహదారులు, 33,938.73 చ.మీ. పార్కింగ్, ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్, రేడియో కమ్యూనికేషన్ టవర్, కోస్టల్ పోలీస్ స్టేషన్ వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగింది.

# ఆప్కో స్వర్ణోత్సవ వేళ నేతన్నలకు వరాల జల్లు

- చేనేతలకు గుడ్ న్యూస్ చెప్పిన మంత్రి సవిత
- త్వరలో 'నేతన్న భరోసా' అమలు
- సహకార సంఘాలకు రూ.6.5 కోట్ల బకాయిలు కూడా...
- 15న రూ.4కోట్లు, ఆగస్టు మొదటి వారంలో రూ.2.5 కోట్లు చెల్లింపు
- పెట్టుబడి భారం తగ్గించేలా నూలు సరఫరా
- 365 రోజులపాటు ఉపాధి కల్పనే కూటమి లక్ష్యం
- చేనేత బ్రాండ్ అంబాసిడర్లుగా చంద్రబాబు, పవన్, లోకేశ్
- ఆప్కోకు పూర్వ వైభవం తీసుకొస్తాం: మంత్రి సవిత
- మంగళగిరిలో ఘనంగా ఆప్కో స్వర్ణోత్సవ వేడుకలు

మంగళగిరి/అమరావతి: ఆప్కో స్వర్ణోత్సవం సందర్భంగా నేతన్నలకు, చేనేత సహకార సంఘాలకు చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత వరాల జల్లు కురిపించారు. త్వరలోనే నేతన్న భరోసా పథకం అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణ పూర్తయిందన్నారు. చేనేత సహకార సంఘాలకు ఆప్కో బకాయిలు చెల్లించనున్నట్లు తెలిపారు. ఈనెల 15న రూ.4 కోట్లు, ఆగస్టు మొదటివారంలో రూ.2.5 కోట్లు బకాయిలు క్లియర్ చేస్తామన్నారు. నేతన్నలకు పెట్టుబడి భారం తగ్గించేలా ఆప్కో ద్వారా నూలు అందజేసే ఆలోచన చేస్తున్నామన్నారు. రెండేళ్ల కూటమి పాలనలో ఆప్కో బలోపేతానికి చర్యలు తీసుకున్నామన్నారు. మంగళగిరిలోని ఆప్కో తోటలో ఆ సంస్థ స్వర్ణోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా




జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సవిత జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం సవిత మాట్లాడుతూ తాను చేనేత, జౌళి మంత్రిగా ఉన్న సమయంలో ఆప్కో స్వర్ణోత్సవాలు జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఏ లక్ష్య సాధనకు ఆప్కోను ఏర్పాటు చేశారో ఆ దిశగా సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ రేయింబవళ్లు కష్టపడుతున్నారన్నారు. అన్న ఎన్టీఆర్ జనతా వస్త్రాల పేరుతో చేనేత వస్త్రాలకు ప్రాచుర్యం కల్పించారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు... నేతన్నల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూనే, ఏపీ చేనేత రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తామన్నారు. ఆప్కో చేపట్టిన డిజిటలైజేషన్‌కు కేంద్ర ప్రభుత్వంనుంచి ప్రతిష్ఠాత్మక స్కోచ్ అవార్డు లభించిందన్నారు. ఆప్కోను లాభాల బాట పట్టేలా ప్రక్షాళన చేపట్టామన్నారు. నేటితరం అభిరుచులను దృష్టిలో పెట్టుకుని, చేనేత రెడీమేడ్ వస్త్రాలను అమ్మకాలు చేస్తున్నామన్నారు. ఇందుకు అవసరమైన శిక్షణను నేతన్నలకు అందజేస్తున్నామన్నారు. నేత కార్మికులకు ఆర్థిక భరోసా కలిగించేలా డైయింగ్, బ్లీచింగ్ ఛార్జీలు, టవల్స్, ఇతర వస్త్రాల నేత ఛార్జీలు పెంచామన్నారు. త్వరలో నేతన్న భరోసా పథకాన్ని అమలు చేయనున్నట్టు తెలిపారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణ ఇప్పటికే ప్రారంభమైందని మంత్రి సవిత వెల్లడించారు. రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా మాట్లాడుతూ ఆప్కో బలోపేతానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రెడీమేడ్ వస్త్రాల తయారీపై చేనేతలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

### త్వరలో రూ.6.5 కోట్ల బకాయిల చెల్లింపు

అనంతరం తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడుతూ 2014-19లో సీఎం చంద్రబాబు పాలన చేనేత రంగానికి స్వర్ణయుగం లాంటిదన్నారు. తరవాత వచ్చిన జగన్ ...అన్ని వ్యవస్థల మాదిరిగానే చేనేత రంగాన్నీ భ్రష్టుపట్టించారన్నారు. ఆప్కో పేరుమీద తీసుకొచ్చిన రూ.100 కోట్లను జగన్ పక్కదారి పట్టించారన్నారు. ఇప్పుడు ఆ బకాయి భారం ఆప్కోపై పడిందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా చేనేత సహకార సంఘాల కొనుగోలు చేసిన వస్త్రాలకు నగదు చెల్లిస్తున్నామన్నారు. ఈనెల 15న సంక్షేమ హాస్టళ్లకు అందజేసిన దుప్పట్లు, ఇతర వస్త్రాలకు చెందిన రూ.4కోట్ల బకాయిలను చెల్లించనున్నామన్నారు. వచ్చే నెల మొదటివారంలో సాధారణ చేనేత ఉత్పత్తులకు రూ.2.5 కోట్లను చెల్లించనున్నట్టు తెలిపారు. ఆప్కో బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఆ సంస్థకు పూర్వ వైభవం తీసుకొస్తామని మంత్రి సవిత వెల్లడించారు.

### బ్రాండ్ అంబాసిడర్లుగా చంద్రబాబు, పవన్, లోకేశ్

అందరూ చేనేత వస్త్రాలు ధరించాలంటూ చేనేత ఉత్పత్తుల అమ్మకాలు పెంచేలా సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని మంత్రి సవిత కొనియాడారు. రాష్ట్రంలో చేనేత రంగానికి ఆ ముగ్గురూ బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేనేత రంగానికి మరోసారి స్వర్ణయుగం ప్రారంభమైందన్నారు. చేనేతలకు 50 ఏళ్లకే రూ.4 వేల పెన్షన్ అందజేస్తున్నామన్నారు. ఏటా త్రిఫ్ట్ ఫండ్ కింద రూ.5 కోట్లు మంజూరు చేస్తున్నామన్నారు. ఆప్కో కొనుగోలు చేసే వస్త్రాలపై 5 శాతం జీఎస్టీ మినహాయించామన్నారు. 15 శాతం సబ్సిడీతో నూలు అందజేస్తున్నామన్నారు. నేతన్నలకు పెట్టుబడి భారం తగ్గించేలా ఆప్కో ద్వారా నూలు అందజేసే ఆలోచన కూడా చేస్తున్నామన్నారు. చేనేతలకు 365 రోజుల పాటు ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఆప్కో చరిత్రలో మొట్టమొదటిసారిగా టీటీడీతో ఒప్పందం చేసుకున్నట్లు వెల్లడించారు. ఆసక్తి కలిగిన చేనేత సహకార సంఘాలు ముందు కొస్తే... టీటీడీకి అవసరమైన దుశ్శాలువాలు, చీరలు, జాకెట్లు, కండువాలు పంపిణీ చేసే ఆర్డర్ ఇస్తామని మంత్రి సవిత తెలిపారు. అనంతరం రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు చెందిన చేనేత సహకార సంఘాల ప్రతినిధులను మంత్రి సవిత సత్కరించారు. ఆప్కోలో పనిచేసే పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు రూ.1.2 లక్షల విలువ చేసే బెనిఫిట్స్‌ను చెక్ రూపంలో మంత్రి సవిత అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆప్కో ప్రతినిధులు, పలు కార్పొరేషన్ చైర్మన్లు నందం అబద్ధయ్య, పేరేపి ఈశ్వర్, ఆకాశపు స్వామి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ధనుంజయ రావు, పెద్ద సంఖ్యలో నేతన్నలు పాల్గొన్నారు.

# 'కాన్పులమధ్య విరామం.. తల్లీబిడ్డకు క్షేమం'

- 11 నుంచి 18 వరకు ప్రచార వారోత్సవం
- ముగ్గురు పిల్లలున్న దంపతులకు నగదు పురస్కారం
- వైద్య, ఆరోగ్య మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడి



అమరావతి (చైతన్య రథం): కాన్పులమధ్య తగిన విరామం పాటించడం, అవాంఛిత గర్భధారణలను నివారించడం, కుటుంబ నియంత్రణ సేవలను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జూలై 11నుంచి 18 వరకు అన్ని జిల్లాల్లో కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'పిల్లల మధ్య ఎడం పాటిద్దాం.. ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన కుటుంబాన్ని నిర్మిద్దాం' అనే నినాదంతో ఈసారి ప్రచారం సాగనుంది. గర్భధారణకు సరైన సమయాన్ని ఎంచుకోవడం, కాన్పులమధ్య తగిన విరామం పాటించడంవల్ల తల్లీబిడ్డల ఆరోగ్యానికి మేలు కలుగుతుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారు.

### ముగ్గురు పిల్లలుంటే సదరు దంపతులకు నగదు పురస్కారం

ముగ్గురు అంతకంటే ఎక్కువమంది పిల్లలు కలిగిన దంపతులకు నగదు పురస్కారాన్ని అందచేయనున్నామని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ప్రతి జిల్లాలో మూడు జంటల (మొత్తం 84 జంటలు)కు రూ.5 వేల చొప్పున నగదును అందచేస్తామని తెలిపారు.

### ఎడమ పాటించిన వారికి కూడా..!

కాన్పుల మధ్య కనీసం రెండేళ్లపాటు ఎడమ పాటించిన దంపతులకు కూడా నగదు పురస్కారాన్ని ఇస్తామని తెలిపారు. ప్రతి జిల్లాలో ఆరు జంటలకు పైవిధంగానే రూ.5వేల చొప్పున నగదు అందచేస్తామని మంత్రి తెలిపారు. ఎక్కువ మంది ఉంటే లక్కీ డిప్ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని తెలిపారు.

కాన్పు, కాన్పునకు మధ్య కనీసం రెండేళ్ల వరకు విరామం పాటిస్తే తల్లీబిడ్డల ఆరోగ్యానికి మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ఈ విధానాన్ని పాటిస్తే మాతృత్వ మరణాల్లో 30శాతం, శిశు మరణాల్లో 10శాతం వరకు తగ్గుతాయని పేర్కొన్నారు. యుక్తవయస్సు గర్భధారణలు ఎక్కువగా నమోదవుతున్న జిల్లాలు, మండలాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు. ప్రసవానంతరం అమర్చే గర్భనిరోధక సాధనం, 'అంతరా' సూది తదితర పద్ధతులపై అవగాహన కల్పించనున్నారు.

జిల్లా, మండలస్థాయిలో సమావేశాలు, ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పంచాయతీరాజ్ సంస్థలు, పురపాలక సంఘాలు, స్వయం సహాయక సంఘాలు, మహిళా శిశు అభివృద్ధిశాఖ సిబ్బంది, ఇతర ప్రజా భాగస్వామ్య సంస్థలను ప్రచారంలో భాగస్వాములను చేస్తున్నట్లు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ చక్రధర్ బాబు తెలిపారు

### వైద్యులు ఇతర సిబ్బందికి కూడా

ఉత్తమంగా పనిచేసిన వైద్యులు, సిబ్బందికి నగదు పురస్కారాలు ఇవ్వనున్నట్లు చక్రధర్ బాబు తెలిపారు. కార్యక్రమాల నిర్వహణకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కలిపి రూ.2 లక్షల చొప్పున మొత్తం రూ.56 లక్షలను విడుదల చేశామని చెప్పారు.

# మూడు దశల్లో.. అమరావతి ఛాంపియన్‌షిప్- 2026

**అధికారులతో సమీక్షలో శాప్ ఛైర్మన్ రవినాయుడు వెల్లడి**



అమరావతి (చైతన్య రథం): అంతర్జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఆంధ్రలో మూడు దశల్లో అమరావతి ఛాంపియన్‌షిప్-2026 నిర్వహించనున్నట్టు శాప్ ఛైర్మన్ రవినాయుడు వెల్లడించారు. అంతర్జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న అమరావతి ఛాంపియన్‌షిప్--2026పై సంబంధిత అధికారులతో శాప్ కార్యాలయంలో రవినాయుడు సమీక్ష నిర్వహించారు. క్రీడా ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతూ.. "అమరావతి ఛాంపియన్‌షిప్-2026 పోటీలను మూడు దశల్లో నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. జూలై 15 నుంచి 30 వరకు నియోజకవర్గస్థాయి పోటీలు, ఆగస్టు 1నుంచి 15 వరకు జిల్లాస్థాయి పోటీలు, ఆగస్టు 21నుంచి 25 వరకు రాష్ట్రస్థాయి పోటీలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని సూచించారు. అలాగే, పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు అవసరమైన అన్ని సౌకర్యాలు, మౌలిక వసతులు, వసతి, రవాణా, తాగునీరు, వైద్య సేవలు తదితర అంశాలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. పోటీల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేసి, మెగా క్రీడా వేడుకను విజయవంతం చేయాలని సూచించారు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి ప్రోత్సాహం అందించడంతో పాటు క్రీడా సంస్కృతిని మరింత బలోపేతం చేయడమే ఛాంపియన్‌షిప్ లక్ష్యమన్నారు. అంతర్జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న అమరావతి ఛాంపియన్‌షిప్-2026ను రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక క్రీడా మహోత్సవంగా విజయవంతం చేసేందుకు ప్రతి అధికారి సమన్వయంతో పనిచేయాలని శాప్ ఛైర్మన్ రవినాయుడు ఆదేశించారు.

# ప్రజా సంక్షేమ ప్రభుత్వం.. కూటమే!

- నాడు పెన్షన్ల పేరుతో వైసీపీ దారుణంగా దగా చేసింది
- ఎన్టీఆర్ పింఛనును బలోపేతం చేసింది చంద్రబాబే
- గొడ్డలి పార్టీ హయాంలో లక్షలాదిమందికి అన్యాయం
- రాష్ట్రంలో 62 లక్షలమందికి పింఛన్ల పంపిణీ
- ప్రతి నెలా రూ.2.7 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అప్పసాని రాజేష్

మంగళగిరి (చైతన్య రథం): గత వైసీపీ ప్రభుత్వం పింఛన్ల పేరిట ప్రజలను మోసం చేసిందని, ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల హామీలను నిలబెట్టుకుని లబ్ధిదారులకు న్యాయం చేస్తోందని తెలుగుదేశం రాష్ట్ర అధికార ప్రతినిధి అప్పసాని రాజేష్ పేర్కొన్నారు. సోమవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్రంలో సామాజిక పింఛన్ల చరిత్ర, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాలు చేసిన పెంపుదల, గత ప్రభుత్వ విధానాలు, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ కార్యక్రమాలను అప్పసాని వివరించారు.

### ఎన్టీఆర్‌తో ప్రారంభమైన సామాజిక భద్రత

సామాజిక పెన్షన్లకు దేశంలోనే ఆద్యుడిగా నిలిచింది తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావేనని అప్పసాని రాజేష్ గుర్తు చేశారు. వృద్ధాప్యం కుటుంబాలకు భారంగా మారకూడదనే ఉద్దేశంతో నెలకు రూ.30 చొప్పున వృద్ధాప్య పింఛను ప్రారంభించారన్నారు. కుటుంబ యజమానిని కోల్పోయిన వితంతువులకూ భరోసా కల్పించేందుకు వితంతు పింఛను ప్రవేశపెట్టారన్నారు. అప్పటినుంచి సామాజిక బాధ్యతగా భావిస్తూ తెలుగుదేశం పార్టీ పెన్షన్ వ్యవస్థను నిరంతరం బలోపేతం చేస్తూ వచ్చిందన్నారు. 1995నుంచి 2004 మధ్య ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు రూ.30 పెన్షన్‌ను రూ.75కు పెంచారని గుర్తు చేశారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం దానిని రూ.200కు పెంచిందని, రాష్ట్ర విభజన అనంతరం సీఎంగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు నాయుడు అప్పటివరకు ఉన్న రూ.200 పెన్షన్‌ను ఒకేసారి రూ.1000కు పెంచి దేశంలోనే రికార్డు సృష్టించారని పేర్కొన్నారు. అనంతరం అదే పదవీకాలంలో మరోసారి పెంచి రూ.2000కు చేర్చారని గుర్తు చేశారు. వికలాంగుల పెన్షన్‌ను రూ.500నుంచి రూ.1500కు, తర్వాత రూ.3000కు పెంచారన్నారు. ఒంటరి మహిళలు, ట్రాన్స్‌జెండర్లు, చేనేత కార్మికులు, కళాకారులు, మత్స్యకారులు, కల్లుగీత కార్మికులు తదితర అనేక వర్గాలకు కొత్త పెన్షన్లు ప్రవేశపెట్టింది కూడా చంద్రబాబు ప్రభుత్వమేనని గుర్తు చేశారు.

### జగన్ హామీ ఇచ్చి మాట తప్పారు

2019 ఎన్నికలకు ముందు వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌రెడ్డి అధికారంలోకి వస్తే పెన్షన్‌ను రూ.3000కు పెంచుతానని హామీ ఇచ్చారని అప్పసాని రాజేష్ గుర్తు చేశారు. ప్రజలు ఒకేసారి పెంపు ఉంటుందని ఆశించినప్పటికీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని మార్చి ప్రతి ఏడాది రూ.250 చొప్పున నాలుగు విడతల్లో పెంచే విధానాన్ని అవలంబించారని విమర్శించారు. ఎన్నికల ముందు ప్రజల్లో పెంచిన అంచనాలను అధికారంలోకి వచ్చిన తర్వాత దెబ్బతీశారని ఆరోపించారు. కరోనా రెండో దశ సమయంలో ప్రజలు ఇంటివద్దే ఉండాల్సిన పరిస్థితుల్లో విద్యుత్ వినియోగం పెరిగిందని, ఆ పరిస్థితిని సాకుగా చూపిస్తూ 300 యూనిట్లకుపైగా విద్యుత్ వినియోగించిన కుటుంబాల పేరుతో సుమారు ఏడు లక్షల పెన్షన్లను గత ప్రభుత్వం తొలగించిందని గుర్తు చేశారు. ప్రజలు తీవ్ర



ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. తెలుగుదేశం హయాంలో ఒక నెల పెన్షన్ తీసుకోకపోయినా తదుపరి నెలల్లో కలిపి పొందే అవకాశం ఉండేదని గుర్తుచేస్తూ.. వైసీపీ ప్రభుత్వం ఆ విధానాన్ని రద్దు చేసి.. సంబంధిత నెలలో తీసుకోని పెన్షన్ మొత్తాన్ని పూర్తిగా రద్దు చేసే విధానాన్ని అమలు చేసిందని దుయ్యబట్టారు. వాలంటీర్ వ్యవస్థ పేరుతో ప్రచారం చేసుకున్నప్పటికీ, లబ్ధిదారులకు నష్టం కలిగించే నిర్ణయాలు తీసుకుందని విమర్శించారు.

### 19 రోజుల్లో హామీ అమలు చేసిన కూటమి ప్రభుత్వం

2024 ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల హామీని అమలు చేసిందని ఆయన తెలిపారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన 19 రోజుల్లోనే వృద్ధాప్య, వితంతు పెన్షన్లను రూ.3000 నుంచి రూ.4000కు పెంచడమే కాకుండా, ఏప్రిల్, మే, జూన్ నెలల బకాయిలను కూడా కలిపి ఒక్కో లబ్ధిదారునికి రూ.7000 చెల్లించిందని పేర్కొన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయడంలో చంద్రబాబు ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో వృద్ధులు, వితంతువులకు రూ.4000 చొప్పున పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. వికలాంగులకు రూ.6000, 85 శాతం కంటే ఎక్కువ వైకల్యంతో మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేల పెన్షన్ అందిస్తున్నామని చెప్పారు. కిడ్నీ డయాలసిస్ రోగులకు రూ.10 వేల పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు. ప్రతి నెల రూ.2700 కోట్లకు పైగా పెన్షన్ల కోసం ఖర్చు చేస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని వివరించారు. రాష్ట్రంలో అమలవుతున్న సామాజిక పెన్షన్ల ద్వారా సుమారు 62 లక్షల మంది లబ్ధి పొందుతున్నారని అప్పసాని రాజేష్ తెలిపారు. గత రెండు సంవత్సరాల్లోనే రూ.68,597 కోట్లను పెన్షన్ల పంపిణీ కోసం ప్రభుత్వం వ్యయం చేసిందన్నారు. ప్రతి నెల ఒకటో తేదీ ఉదయం నుంచే సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు అందజేయడం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు.

### కొత్త పెన్షన్ల మంజూరుకు సిద్ధం :

కొత్త వితంతు పెన్షన్లు, 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అర్హులైన వృద్ధులకు పెన్షన్ల కోసం చాలామంది ఎదురుచూస్తున్నారని రాజేష్ స్పష్టం చేశారు. వచ్చే నెలనుంచి మరో రెండు లక్షల వరకు కొత్త వితంతు పెన్షన్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఇప్పటికే ప్రకటించారని గుర్తు చేశారు.

ఎన్టీఆర్ భరోసా ప్రజలకు ఆత్మవిశ్వాసం

సామాజిక పెన్షన్‌ను ఒక సంక్షేమ పథకంగా మాత్రమే కాకుండా సమాజంపట్ల ప్రభుత్వ బాధ్యతగా తెలుగుదేశం భావిస్తోందని అప్పసాని రాజేష్ తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వేల కోట్ల రూపాయలు వెచ్చించి వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు భరోసా కల్పిస్తున్నామన్నారు. ప్రతి నెల అందుతున్న "ఎన్టీఆర్ భరోసా" పెన్షన్ వల్ల లబ్ధిదారుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతోందని, వృద్ధాప్యం, వైకల్యం, ఒంటరితనం వారికి భారంగా కాకుండా ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు.

# సీమ ద్రోహి జగన్!

- 'రైజింగ్ రాయలసీమ' కూటమి ప్రభుత్వ లక్ష్యం
- కర్నూలులో గోల్డ్ మైనింగ్, డ్రోన్ సిటీ..
- తిరుపతిలో రాయల్ ఎన్‌ఫీల్డ్ ప్లాంట్
- రాయలసీమకు భారీ మౌలిక వసతులు
- మీడియా సమావేశంలో బీసీ సంక్షేమ మంత్రి సవిత

మంగళగిరి (చైతన్య రథం): ఎన్నికల సమయంలో "నా బీసీలు" అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి, అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను ఉక్కుపాదంతో అణచివేశారని మంత్రి సవిత ఆరోపించారు. బీసీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించారని, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి రుణాలు నిలిపివేశారని, ఆదరణ పథకాలను రద్దు చేశారని విమర్శించారు. పల్నాడు జిల్లాలో తోట చంద్రయ్య, బాపట్ల జిల్లాలో అమర్‌నాథ్‌గౌడ్ వంటి బీసీల హత్యలు జరిగాయని, అనేకమంది బీసీలపై అక్రమ కేసులు బనాయించారని దుయ్యబట్టారు. ప్రస్తుత అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్రతోపాటు తనపైనా, సామాన్య బీసీ కార్యకర్తలపైనా తప్పుడు కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు.

### 'రైజింగ్ రాయలసీమ' సీఎం చంద్రబాబు లక్ష్యం

రాయలసీమను హార్టికల్చర్, ఐటీ, పరిశ్రమలు, డిఫెన్స్, పర్యాటకం, డ్రోన్ రంగాల్లో దేశంలోనే ముందంజలో నిలబెట్టడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని మంత్రి తెలిపారు. గత రెండేళ్లలో రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడుల్లో దాదాపు మూడో వంతు, అంటే రూ.85వేల కోట్లకు పైగా పెట్టుబడులు రాయలసీమకే వచ్చాయని వెల్లడించారు. కడపజిల్లాలో భారీ ప్రాజెక్టు లు జమ్మలమడుగు నియోజకవర్గంలోని సున్నపురాళ్ల పల్లెలో రూ.16,350కోట్లతో రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణం కొనసాగుతోందని తెలిపారు. 2028 నాటికి పూర్తి స్థాయిలో ఉత్పత్తి ప్రారంభించి సుమారు 2,500 మందికి ప్రత్యక్ష ఉపాధి కల్పించడం లక్ష్యమని చెప్పారు. టి.కొండూరు గ్రామంలో రూ.3,000 కోట్లతో 600 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టు ఇప్పటికే అందుబాటులోకి వచ్చిందని, అదానీ సంస్థ రూ.12 వేల కోట్లతో హైడ్రో ఎనర్జీ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తోందని వెల్లడించారు. స్థానిక యువతలో నైపుణ్యాభివృద్ధి కోసం 'స్టార్టప్ కడప' కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు.

### కర్నూలులో గోల్డ్ మైనింగ్, డ్రోన్ సిటీ

కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరిలో భారతదేశంలో తొలి ప్రైవేట్ గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు రూ.406కోట్లతో ప్రారంభమై వాణిజ్య ఉత్పత్తి చేప ట్టిందని మంత్రి తెలిపారు. అదే విధంగా ఓర్వకల్లులో అత్యాధునిక డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నామని, పారి శ్రామిక ప్రాంతంలో భారీబెవరేజెస్ తయారీ యూనిట్ త్వరలో ప్రారంభం కానుందని చెప్పారు.

### శ్రీసత్యసాయిలో డిఫెన్స్ హబ్

పుట్టపర్తిలో డీఆర్‌డీవో ఆధ్వర్యంలో రూ.15,800 కోట్లతో యుద్ధ విమానాల తయారీ కేంద్రం ఏర్పాటు కానుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా 7,500 మందికి ప్రత్యక్ష ఉపాధి లభిస్తుందని వెల్లడించారు. అదే జిల్లాలో రిలయన్స్ సంస్థ రూ.51 వేల కోట్లతో సోలార్ పవర్, గ్రిడ్ బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు.

### తిరుపతిలో రాయల్ ఎన్‌ఫీల్డ్ ప్లాంట్

తిరుపతిలో రూ.2,508 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ తయారీ యూనిట్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఏడాది వ్యవధిలోనే ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని చెప్పా రు. అన్నమయ్య-తిరుపతి జిల్లాల సరిహద్దులో స్రీసిటీ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. తిరుపతిని ఐటీ హబ్‌గా, తిరుపతి-కడప ప్రాంతాన్ని ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.

### సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం

రాయలసీమను శాశ్వత కరవు రహిత ప్రాంతంగా మార్చేందుకు హంద్రీ-నీవా, గాలేరు-నగరి, పోతిరెడ్డి పాడు, వెలిగొండ వంటి సాగునీటి ప్రాజెక్టులకు



ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టులన్నీ తెలుగుదేశం పార్టీ హయాంలోనే ప్రారంభమయ్యా యని, వాటిని పూర్తి చేసేది కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనని ఆమె పేర్కొన్నారు.

### రాయలసీమకు భారీ మౌలిక వసతులు

రాయలసీమ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో భారీ పెట్టుబడులు తీసుకొస్తోందని, గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మాత్రం అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత విమర్శించారు. మంగళగిరిలో జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాయలసీమ అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టులు, పారిశ్రామికీకరణ, గత ప్రభుత్వ వైఖరిపై తీవ్ర విమర్శలు చేశారు.

### మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

బెంగళూరు--హైదరాబాద్ పారిశ్రామిక కారిడార్ పరిధిలోకి వచ్చే అనంతపురం, కర్నూలు జిల్లాల్లో రహదారులు, కనెక్టివిటీ నెట్‌వర్క్‌ను వేగంగా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాయలసీమలో పరిశ్రమలు, ఐటీ, డిఫెన్స్, వ్యవసాయం, పర్యాటక రంగాలకు అనుగుణంగా మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్ రెడ్డిపై విమర్శలు గుప్పించిన మంత్రి, రాయలసీమ అభివృద్ధిపై ఆయనకు ఆసక్తి లేదన్నారు. "ఒక సైకో రెడ్డి ఉన్నాడు... ఆయనకు అభివృద్ధి పట్టదు. రక్తం చూస్తేనే ఆయనకు తెల్లారుతుంది... శవాలు చూస్తేనే పూట గడుస్తుంది. ఆయన విజన్ విధ్వంసం, హత్యలు, దోపిడీలు, దౌర్జన్యాలైతే... మా నాయకుడు చంద్రబాబు నాయుడు విజన్ అభివృద్ధి, సంక్షేమం, ప్రపంచంలో తెలుగువారిని అత్యున్నత స్థానంలో నిలబెట్టడం" అని వ్యాఖ్యానించారు.

### 'రాయలసీమ ద్రోహి జగన్'

వైసీపీ ప్రభుత్వ హయాంలో రాయలసీమకు తీవ్ర అన్యాయం జరిగిందని మంత్రి ఆరోపించారు. ఐదేళ్ల పాలనలో 102 రాయలసీమ అభివృద్ధి ప్రాజెక్టులను జగన్ ప్రభుత్వం రద్దు చేసిందని విమర్శించారు. 2014--19 మధ్య చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాయలసీమ ప్రాజెక్టులకు రూ.12,441 కోట్లు ఖర్చు చేయగా, జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం రూ.2,011 కోట్లు మాత్రమే వ్యయం చేసిందని తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే రూ.7 వేల కోట్లకు పైగా ఖర్చు చేసిందని, ఇంకా భారీగా నిధులు వెచ్చించనున్నట్లు పేర్కొన్నారు. రాయలసీమ రైతాంగం, ప్రజల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమన్నారు.

### పరిశ్రమలను తీసుకొచ్చింది కూటమి ప్రభుత్వమే

గత ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్క కొత్త పరిశ్రమను కూడా రాష్ట్రానికితీసుకురాలేదని మంత్రి విమర్శిం చారు. "జే ట్యాక్స్" పేరుతో ఇప్పటికే ఉన్న పరిశ్రమ లను కూడా రాష్ట్రం నుంచి వెళ్లగొట్టిందని ఆరోపిం చారు. రాయలసీమ స్టీల్ ప్లాంట్‌కు కేవలం టెంకాయ కొట్టి వదిలేసిందని, కానీ కూటమి ప్రభుత్వం మాత్రం ప్రాజెక్టును కార్యరూపంలోకి తీసుకొచ్చిందని చెప్పారు.

### రతనాల సీమగా తీర్చిదిద్దడమే లక్ష్యం

రాయలసీమ అంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ప్రత్యేకమైన అభిమానం ఉందని మంత్రి తెలిపారు. ఒకప్పుడు రాయలవారు పాలించిన ఈ ప్రాంతాన్ని మళ్లీ "రతనాల సీమ"గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.అందుకే వ్యవసాయం, సాగునీరు,పరిశ్రమలు,ఐటీ, డిఫెన్స్,విద్య, పర్యాటకం, హార్టికల్చర్ వంటి అన్ని రంగాల్లో రాయలసీమకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. గతంలో అభివృద్ధి లో వెనుకబడిన జిల్లాలు నేడు పెట్టుబడుల గమ్య స్థానాలుగా మారుతున్నాయంటే దానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వమే కారణమని మంత్రి సవిత పేర్కొన్నారు.

# "హే రామ్" అనే అర్హత జగన్‌కు లేదు

- ఐదేళ్ల విధ్వంసానికి హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలి
- ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్

మంగళగిరి (చైతన్య రథం): జగన్మోహన్ రెడ్డి నోటివెంట 'హే రామ్' అనే పదం తరచూ వినిపిస్తోందని, అయితే 'హే రామ్' అనేది రాజకీయాల్లో వాడుకునే స్లోగన్ కాదని ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్ జగన్ వైఖరిపై తీవ్రంగా ధ్వజమెత్తారు. నేడు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, శ్రీరాముడు అంటే తండ్రి ధర్మాన్ని, సోదర ధర్మాన్ని, భార్యాభర్తల బంధాన్ని, తల్లిదండ్రి ఉండాల్సిన పూజ్యభావాన్ని సమాజానికి నేర్పిన ఆదర్శ పురుషుడని కొనియాడారు. 'హే రామ్' అనేది కోట్లాది మంది భక్తుల అచంచలమైన మనోభావమని, శ్రీరామునిపై ఉన్న పరమ పవిత్రమైన గౌరవమని పేర్కొంటూ జగన్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత తల్లిని, చెల్లిని కేవలం రాజకీయ స్వార్థం, అవసరాల కోసం వాడుకుని, ఆపై బయటకు నెట్టేసిన జగన్మోహన్ రెడ్డికి అసలు ఆదర్శ పురుషుడైన రాముడి పేరు ఎత్తే కనీస నైతిక అర్హత ఎక్కడుందని ఘాటుగా ప్రశ్నించారు.

నాడు వైసీపీ ఐదేళ్ల తుగ్లక్ పాలనలో రామతీర్థంలో శ్రీరాముని విగ్రహాన్ని నిర్దాక్షిణ్యంగా శిరచ్ఛేదం చేసినప్పుడు, అంతర్వేదిలో శతాబ్దాల నాటి దివ్య రథాన్ని తగలబెట్టినప్పుడు జగన్మోహన్ రెడ్డికి ఈ 'హే రామ్' ఎందుకు గుర్తుకురాలేదని బుచ్చి రాంప్రసాద్ నిలదీశారు. విజయవాడ దుర్గమ్మ రథానికి ఉన్న వెండి సింహాలు మాయమైనప్పుడు, పాడేరులో గిరిజనుల ఆరాధ్య దైవమైన కోమలమ్మ అమ్మవారి విగ్రహ పాదాలను నరికేసినప్పుడు, రాష్ట్రవ్యాప్తంగా అర్చకులు, బ్రాహ్మణులపై దాడులు జరుగుతున్నప్పుడు నాటి ముఖ్యమంత్రిగా జగన్ ఏనాడైనా స్పందించారా? అని ప్రశ్నించారు. ప్రస్తుత కూటమి పాలనలో ఎలాంటి దాడులు లేకుండా ఆలయాలన్నీ పూర్వ వైభవంతో వెలుగొందుతుంటే, జగన్ ప్రతిరోజూ 'హే రామ్' అనడం భక్తితో కాదు, కేవలం రాజకీయ వ్యంగ్యంతోనేనని యావత్ హిందూ సమాజం భావిస్తూ ఆగ్రహిస్తోందని మండిపడ్డారు. 'హే రామ్' అనే ముందు... జగన్మోహన్ రెడ్డికి హిందూమతంపై, దేవుడిపై నమ్మకం ఉందని బహిరంగంగా ఒప్పుకోవాలని, తన హయాంలో జరిగిన ఆలయాల దాడులకు హిందువులందరికీ క్షమాపణ చెప్పాకే రాముడి పేరు ఎత్తాలని హెచ్చరించారు.

ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై బురద చల్లడానికి వైసీపీ ముఠా నిత్యం నీచమైన సోషల్ మీడియా కుట్రలకు పాల్పడుతోందని బుచ్చి రాంప్రసాద్ గారు ఆధారాలతో సహా దుయ్యబట్టారు. గత 2019లో వైసీపీ హయాంలో దుర్గగుడిలో జరిగిన "లడ్డూలో మేకు" పాత వీడియోను, ప్రస్తుత కూటమి



ప్రభుత్వంలో జరిగినట్లుగా దొంగ ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే తిరుమల దర్శన కంపార్ట్‌మెంట్‌లో ఉద్దేశపూర్వకంగా గొడవ చేస్తూ వీడియో వదిలిన వ్యక్తి... వైసీపీ పెయిడ్ కార్యకర్త, కాకినాడకు చెందిన 'అచ్చారావు' అని విజిలెన్స్, పోలీసుల విచారణలో సాక్ష్యాలతో సహా బట్టబయలు అయిందని తెలిపారు. చివరికి శ్రీశైలం లడ్డూలో బొద్దింక వచ్చిందంటూ నానాయాగీ చేస్తే, సీసీ కెమెరాల తనిఖీల్లో వైసీపీ కార్యకర్తే స్వయంగా లడ్డూ కొని అందులో బొద్దింకను గుచ్చినట్లు నిజాలు బయటపడ్డాయని, ఇలాంటి చౌకబారు రాజకీయాలతో ఆలయాల ప్రతిష్ఠను దిగజార్చుతున్నారని నిప్పులు చెరిగారు. టీటీడీ గోశాలలో వయసుపైబడి సహజంగా ఆవులు చనిపోతే వైసీపీ బ్యాచ్ పనిగట్టుకుని అబద్ధాలు వండి వార్చిందని మండిపడ్డారు. పవిత్ర ఏడుకొండల కింద నాన్-వెజ్, మద్యం సర్వ్ చేసేలా ఫైవ్ స్టార్ 'ముంతాజ్ హోటల్' నిర్మాణానికి అనుమతులు ఇచ్చింది జగన్ ప్రభుత్వం అయితే... ఆ పాపాన్ని కడిగేస్తూ ఆ అనుమతులను రద్దు చేసిన కూటమి ప్రభుత్వంపై ఉల్టా నిందలు వేయడం వారి సిగ్గుమాలినతనానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల దుర్మార్గపు పాలనలో పవిత్రమైన "ఆగమ శాస్త్రాన్ని" పూర్తిగా ఆగం చేసింది జగన్మోహన్ రెడ్డేనని బుచ్చి రాంప్రసాద్ దుయ్యబట్టారు. దాదాపు 50 ఏళ్లుగా శృంగేరి పీఠం, కంచి పీఠాల నిర్ణయాల ప్రకారం నడిచే పవిత్ర ఆలయ సాంప్రదాయాలను తుంగలో తొక్కి, శారదా పీఠం చేతుల్లో పెట్టి హిందూ దేవాలయాల పద్ధతులను విధ్వంసం చేశారన్నారు. నేడు సీఎం నారా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో నిజమైన రామరాజ్యం నడుస్తోందని, ఎక్కడా ఆలయాలపై, బ్రాహ్మణులపై దాడులు లేవని బుచ్చి రాంప్రసాద్ స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో అన్ని వర్గాలు, ముస్లింలు, క్రైస్తవులు సంతృప్తిగా ఉన్నారని, ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి తన కుట్రపూరిత రాజకీయాలు ఆపాలని హితవు పలికారు. దేవుడికి, భక్తులకు క్షమాపణ చెప్పకుండా 'హే రామ్' అని వ్యంగ్యంగా మాట్లాడితే హిందువులు, రామభక్తులు చూస్తూ ఊరుకోరని, తగిన బుద్ధి చెప్తారని బుచ్చి రాంప్రసాద్ తీవ్రంగా హెచ్చరించారు.

# ఉదయగిరి అభివృద్ధికి పరిశ్రమలే బలమైన పునాది

ఉదయగిరి (చైతన్య రథం): ఉదయగిరి ప్రాంత సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, పరిశ్రమల స్థాపన ద్వారా ఉపాధి అవకాశాలు పెంచి ఆర్థికాభివృద్ధికి బాటలు వేస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. గత రెండేళ్లలో ఉదయగిరి సంక్షేమం కోసం రూ.1,098.79 కోట్లు కేటాయించామని, ఇప్పటికే నాలుగు పరిశ్రమలకు ఆమోదం లభించగా.. వాటి ద్వారా సుమారు నాలుగు వేల మందికి ఉపాధి కల్పించనున్నట్టు తెలిపారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో కలిసి సోమవారం ఉదయగిరి చేరుకున్న మంత్రి నారాయణకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్, టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. రూ.1.7 కోట్ల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించి, దర్గా సెంటర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని, యువనేత నారా లోకేష్ కృషితో దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకి రప్పించగలిగామని పేర్కొన్నారు. ఉదయగిరి ప్రాంతం పరిశ్రమల ఏర్పాటుకు అనువైన ప్రాంతమని, పరిశ్రమలతోపాటు పర్యాటక రంగ అభివృద్ధికీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పుల భారం మోపిందని విమర్శించిన మంత్రి, టీడీపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని తిరిగి గాడిలో పెడుతోందన్నారు. గతంలో మూసివేసిన అన్న కాంటీన్లను తిరిగి ప్రారంభించి రోజుకు 2.25 లక్షలమంది పేదలకు భోజనం అందిస్తున్నామన్నారు.



- రెండేళ్లలో రూ.1,098.79 కోట్లతో అభివృద్ధి
- సంక్షేమానికి 1,086,87 కోట్లు కేటాయించాం
- పరిశ్రమలతో 4 వేల మందికి ఉపాధి కల్పిస్తున్నాం
- కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం..
- అభివృద్ధిపై సమీక్షలో మంత్రి నారాయణ స్పష్టం

అలాగే 2014లో రూ.38 వేల కోట్లతో ప్రారంభించిన 7 లక్షల టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని గత ప్రభుత్వం 2.5 లక్షల ఇళ్లకే పరిమితం చేసిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవంతో రాష్ట్ర పరిస్థితులు క్రమంగా మెరుగుపడుతున్నాయని చెప్పారు. వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అందిస్తున్న సేవలు అభినందనీయమని మంత్రి కొనియాడారు. తాను కూడా "నారాయణ నేత్రజ్యోతి" కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజలకు సేవలందిస్తున్నట్లు తెలిపారు.

ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి నారాయణ రాకతో ఉదయగిరి అభివృద్ధికి మరింత వేగం వస్తుందని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తయితే ఉదయగిరి రూపురేఖలు మారి పోతాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు దీనిపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో ఉదయగిరిలో అభివృద్ధి వేగంగా సాగుతోందన్నారు. సీఎం చంద్రబాబు, యువనేత లోకేష్ కృషితో పరిశ్రమలు ప్రారంభం కానున్నాయని, ఉదయగిరి-సీతారాంపురం మండలాలకు తాగు, సాగునీటి శాశ్వత పరిష్కారం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు ప్రతిపాదనలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కలిగిరి-సంగం రోడ్డు పనులు ప్రారంభించడం, దుత్తలూరు-కావలి రోడ్డు సమస్య పరిష్కారం, నందవరం-ఉదయగిరి రోడ్డుకు నిధుల కేటాయింపు, బనగానపల్లి రోడ్డుకు అటవీ శాఖ అనుమతుల సమస్య పరిష్కారం, ఉదయగిరిలో మరో అన్నా కాంటీన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యేలు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, కంభం విజయరామిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ మేకపాటి శాంతమ్మ, టీడీపీ నేతలు చెంచల బాబు యాదవ్, చిరంజీవి రెడ్డి, బాబు, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, బీజేపీ, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విస్తృత ప్రయోజనం... మేలైన ప్రయోగం

- 'మీ మార్ట్'లతో సరికొత్త విపణి విప్లవం
- బయటి మార్కెట్‌కంటే తక్కువకే సరుకులు
- తొలిదశలో 1000 మార్టులతో ప్రారంభం
- డీలర్లకు ఆర్థిక భరోసా..
- భవిష్యత్తులో డిజిటల్ రూపీతో అనుసంధానం
- దీనివల్ల ప్రజల జీవన విధానంలోనూ మార్పులు
- చౌక డిపోలకు ఆధునిక కళ
- 'మీ మార్టు' ప్రారంభోత్సవంలో మంత్రి నాదెండ్ల



గుంటూరు (చైతన్య రథం): బహిరంగ మార్కెట్లోని సరకుల ధరలకంటే అతి తక్కువ ధరకే మీ మార్టుల్లో అందుబాటులో ఉండాలి. సుమారు 30 వేల చౌకడిపోల డీలర్ల కుటుంబాలకు ఆర్థిక స్థిరత్వం పెరగాలి. ప్రజా ప్రయోజనం విస్తృతంగా ఉండాలి. ప్రజలకు మేలు చేసే వినూత్నం ప్రయోగం మొదలుపెట్టాలనే లక్ష్యంగా "మీమార్టు"లకు రూపకల్పన చేశామని ఆహార, పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. మీ మార్టులకు స్వల్పకాలిక ప్రయోజనాలకంటే, ప్రజాధనం ఆదాకు, భవిష్యత్తు విపణి పెరుగుదలకు నూతన దశను చూపే మార్గాలుగా నిలుస్తాయన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మొదలుపెట్టనున్న 1000 మినీ మార్టు (మీ మార్టు)ల్లో భాగంగా మొదటి మీ మార్టును గుంటూరు జిల్లా లాలూపురం 1వ నంబరు చౌకడిపోనకు అనుసంధానంగా సోమవారం మంత్రి నాదెండ్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.... "ప్రజా పంపిణీలో సాంకేతిక విప్లవాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు మీ మార్టులు బాటను వేస్తాయి. ప్రజలకు మీ మార్టుల్లో నాణ్యమైన సరకులు అందుతాయి. ఇవి బయటి మార్కెట్ ధరలు, వివిధ మార్టుల్లో లభించే ధరలుకంటే తక్కువగా ఉంటాయి. ప్రజలు రోజువారీ ఉపయోగించే సరకులు, వస్తువులన్నీ దీనిలో అందుబాటులో ఉంటాయి. చౌకడిపోలకు అనుసంధానంగా పనిచేసే ఈ మార్టులు కేవలం బియ్యం, గోధుములు అమ్మేవి మాత్రమే కావు. 250కిపైగా సరకులు వీటిలో లభిస్తాయి. దీన్ని ప్రజలకు పూర్తిస్థాయిలో ఉపయోగపడేలా డిజైన్ చేశాం" అని వెల్లడించారు.




## గత ప్రభుత్వం డీలర్లకు జీవితం లేకుండా చేసింది

"రాష్ట్రవ్యాప్తంగా 29,764 మంది చౌక డిపోలున్నాయి. డిపోలు నిర్వహించే డీలర్లకు ప్రభుత్వం ఇచ్చే కమీషన్ మాత్రమే ఆధారం. గత వైసీపీ ప్రభుత్వం చౌకడిపోల డీలర్ల జీవనాన్ని, బతుకుదెరువును ఏమాత్రం పట్టించుకోకుండా దెబ్బతీయాలని చూసింది. 9,360 ఎండీయూ వాహనాలను తీసుకొచ్చి డీలర్ల జీవితంపై దెబ్బ కొట్టింది. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన మీ మార్టులతో డీలర్లకు అదనపు ఆదాయం చేకూరుతుంది. వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా అందుతుంది. ఇటు ప్రజలకు తక్కువ ధరకు సరకులు అందడమే కాదు... డీలర్లకు కూడా దీనివల్ల ప్రయోజనం కలుగుతుంది. అన్ని వర్గాలకు మేలు చేసే కార్యక్రమం ఇది" అని మంత్రి నాదెండ్ల వివరించారు.

## బయటి మార్కెట్‌కంటే రూ.3నుంచి రూ.5 తక్కువకే సరకులు

ప్రస్తుత మార్కెట్‌లో ప్రజలకు కొన్ని మార్టుల్లో సరకులు కొనడం అలవాటుగా మారింది. అయితే ప్రభుత్వ ఆధ్వర్యంలోని మీ మార్టులోని ధరలు బయటి మార్కెట్‌కంటే రూ.3 నుంచి రూ.5 వరకు తక్కువకే దొరుకుతాయి. నాణ్యతలో ఏ మాత్రం రాజీపడకుండా ఇవి అందుతాయి. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్ ఫెడరేషన్ (ఎన్సీసీఎఫ్) భాగస్వామ్యంతో ఈ మినీ మార్టులను నిర్వహిస్తున్నాం. ఫ్రాంటియర్ మార్కెట్ నుంచి 250కు పైగా సరకులు మినీ మార్టులకు అందుతాయి. ఆయా ప్రాంతాల్లోని డిమాండుసుబట్టి డీలర్లు ఏ సరకులు కావాలో ఫ్రాంటియర్ మార్కెట్ చైన్‌కు ఆర్డర్ చేసి, వాటిని ప్రజలకు తక్కువ ధరకే అమ్ముతారు. భవిష్యత్తులో దీని ప్రయోజనాలను విస్తృతం చేస్తాం. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 1000 మార్టులకుగాను, 553 మార్టులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాయి. ప్రత్తిపాడులో సోమవారం ప్రారంభించిన మార్టుతోపాటు 9 మార్టులు ప్రారంభమయ్యాయి. త్వరలోనే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు మీ మార్టులను విస్తరిస్తాం.." అని నాదెండ్ల వివరించారు.

## డిజిటల్ రూపంలో కొత్త ప్రయోగం

"ఇటీవల గుజరాత్‌లో పర్యటించినపుడు అక్కడ అమలవుతున్న డిజిటల్ రూపీ విధానం అద్భుతం అనిపించింది. ముఖ్యంగా ప్రజలు ప్రజా పంపిణీ రాయితీ సొమ్మును వారికిష్టమైన సరకులు కొనుగోలుకు ఉపయోగించడం వల్ల ప్రజలకు ఏం కావాలో వారే నిర్ణయించుకునే వెసులుబాటు ఉంటుంది. సెంట్రల్ బ్యాంకు డిజిటల్ కరెన్సీ (సీబీడీసీ) విధానం వల్ల డిజిటల్ విప్లవం సరికొత్త అడుగులు వేస్తుంది. భవిష్యత్తులో ప్రజలు మీ మార్టుల ద్వారా నాణ్యమైన సరకులను డిజిటల్ రూపీ విధానంలో అందుకునే వీలు ఉంటుంది. దీనివల్ల ప్రజాధనం పారదర్శకంగా లబ్ధిదారులకు అందుతుంది. త్వరలో చౌకడిపోలను ఆధునీకరణ చేసి మెరుగైన సేవలు అందిలా తీర్చిదిద్దుతాం. నెలలో అన్ని రోజులు రేషన్ దుకాణాలు ప్రజలకు అందుబాటులో ఉండేలా చూస్తాం. మీ మార్టులకు ప్రజాదరణ దక్కుతుందని ఆశిస్తున్నాం. మీ మార్టు నీది.. నాది.. మనందరిది" అన్నారు. కార్యక్రమంలో ఎంపీ భాష్యం రామకృష్ణ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, పౌర సరఫరాల సంస్థ ఛైర్మన్ తోట సుధీర్, పౌర సరఫరాల శాఖ కమిషనర్ కన్నబాబు, పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ నుపుర్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ఎంపీ అవినాష్ ఆదేశాలతో
# ఆరు ఎకరాల భూ కబ్జాకు మాస్టర్ ప్లాన్

- **ఆస్తిని లాక్కొని వృద్ధ దంపతులను గెంటేసిన కొడుకు, అల్లుడు**
- **30 గ్రామాలకు జలాలను అడ్డుకుంటున్న వైసీపీ కార్యకర్త**
- **సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భరోసానిచ్చిన నేతలు**
- **అర్జీలు స్వీకరించిన మంత్రి సవిత, కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్**



మంగళగిరి (చైతన్య రథం): కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం ముద్దనూరు గ్రామానికి చెందిన మునగాల శ్రీనివాసరెడ్డి గ్రీవెన్స్‌లో అర్జీ ఇస్తూ.. తనకు చెందిన ఆరు ఎకరాల భూమిని వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు జమ్మలమడుగు ఆర్డీఓ పులివెందుల భాస్కరరెడ్డి పేరిట ఆన్‌లైన్‌లోకి మార్చారని, కడప జిల్లా జాయింట్ కలెక్టర్‌కి తెలియచేస్తే ఆర్డీవో ఉత్తర్వులు రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. పైవిషయం స్థానిక ఎమ్మార్వో దృష్టికి ఎన్నిసార్లు తెచ్చినా సమస్యను పరిష్కరించడం లేదు. కలెక్టర్ ఆదేశాలను సైతం లెక్కచేయడం లేదని గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశాడు. ఎన్టీఆర్ కృష్ణా జిల్లా విజయవాడ పట్టణం సింగ్ నగర్‌కు చెందిన ఎలమందయ్య గ్రీవెన్స్‌లో అర్జీనిస్తూ.. "తాను కష్టపడి సంపాదించుకున్న ఆస్తిని తమ కొడుకు, అల్లుడు దౌర్జన్యంగా తీసుకుని తనను, తన భార్యను ఇంటినుంచి గెంటేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. తమ ఆస్తిని అడిగితే కొడుతున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. వృద్ధాప్యంలో ఉన్నామని బతకడం కష్టంగా ఉందని మొరపెట్టుకుంటూ.. తమ కొడుకు, అల్లుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుని తమకు రక్షణ కల్పించాలని వేడుకున్నాడు.

అనంతపురం జిల్లా పుట్లూరు మండలం కొండుగారికుంట గ్రామానికి చెందిన గరికపాటి సుదర్శన నాయుడు గ్రీవెన్స్‌లో అర్జీనిస్తూ.. "పుట్లూరు మండలం సుబ్బరాయ సాగర్‌నుండి 29వ కాలువ ద్వారా వయా కొండుగారికుంట బొప్పేపల్లి చెరువుకు వాగు ద్వారా నీరు వస్తుంది. కానీ గత పదేళ్లుగా ఆ చెరువుకు నీరు అందడం లేదు. కారణం వాగు మధ్యలో వైసీపీకి చెందిన సి కుల్లాయిరెడ్డి భూమి ఉంది. అతను ఆ నీరును చెరువులోకి రాకుండా అడ్డుపడుతున్నాడు. దీని వలన దాదాపు 30 గ్రామాలకు తాగునీరు, భూగర్భజలాల సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సదరు రైతుకు కేవలం 20 సెంట్లు భూమి మాత్రమే ఉంది. ఆ భూమిని అడ్డంపెట్టుకుని 30 గ్రామాలను ఇబ్బంది పెడుతున్నారు. ఈ సమస్యపై ఆరా తీసి పరిష్కరించాలని కోరుతూ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చారు. అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పెదముషిడివాడ గ్రామం ఆర్సి అప్పారావు గ్రీవెన్స్‌లో అర్జీనిస్తూ.. పెదముషిడివాడ పంచాయితీ గండివానిపాలెంలో సుమారు రూ.5 లక్షల విలువైన ఎమ్.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. నిధులతో సీసీ రోడ్డు పనులు వేయించాను. తర్వాత ప్రభుత్వం మారిపోవడంతో వైసీపీ ప్రభుత్వం కావాలనే నాపై కక్షగట్టి బిల్లులు వేయడం లేదు. ప్రస్తుతం ప్రభుత్వంలో కొంత డబ్బులు గత ఏడాది అక్టోబర్‌లో వేశారు. మిగిలిన డబ్బులు కూడా త్వరగా విడుదల చేయాలని కోరుతూ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చారు.

అన్నమయ్య జిల్లా కలకట మండలం ముడిదంవారిపల్లి గ్రామానికి చెందిన ఎస్ బాదుల్లా, ఎస్ హైదర్‌సాబ్, ఎస్ ఖాదీర్ బాషా గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేస్తూ.. సదరు గ్రామంలో నచ్చుకూరి సుబ్బమ్మ, భర్త గంగయ్యకు చెందిన భూమిని గత 40 సంవత్సరాలుగా సాగు చేస్తున్నాం. సదరు గ్రామానికి చెందిన నాగరాజు అనే అతను దౌర్జన్యంగా ఆ పొలానికి కంచె వేయించాడు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మార్వోకి తెలియజేసాం. ఎమ్మార్వో ఇచ్చిన ఉత్తర్వులను సైతం వారు పక్కన పెట్టి మాపై దౌర్జన్యం చేస్తూ.. కంచెను తొలగించడం లేదు. దీనిపై సమగ్రంగా విచారణ చేపట్టి సమస్యను పరిష్కరించాలని కోరుతూ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. వీటితోపాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు. సమస్యలను సావధానంగా విన్న మంత్రి సవిత, కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వర్‌లు పరిష్కారానికై బాధితులకు భరోసానిచ్చారు.





# జగన్ మాయలో పడొద్దు!

- **అతని ప్రేమ ఎడారిలో ఎండమావిలాంటిది**
- **టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ధ్వజం**
- **"హే రామ్" అనడం.. దుష్టరాజకీయానికి నిదర్శనమని వ్యాఖ్య**


మంగళగిరి (చైతన్య రథం): కుల, మత, ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతూ గొడ్డలి పార్టీ నేత వైఎస్ జగన్‌రెడ్డి నీచ రాజకీయాలకు తెరలేపుతున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారం పోయిన తర్వాత గంగవెర్రిలెత్తుతూ ఏదోరకంగా అధికారంలోకి రావాలని జగన్ ఆరాటపడుతున్నారని మండిపడ్డారు. జన్మతః క్రైస్తవుడైన జగన్ "హే రామ్ రాష్ట్రాన్ని రక్షించు" అని వ్యాఖ్యానించడం ఆయన దుష్ట రాజకీయాలకు నిదర్శనమన్నారు. మత విద్వేషాలను రెచ్చగొడుతూ దేశ ద్రోహం కేసులో అరెస్టైన ప్రశ్న రావణ్‌కు వైఎస్ జగన్ మద్దతు ఇవ్వడం దేనికి సంకేతమని నిలదీశారు. సోమవారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వర్ల మాట్లాడుతూ.. "దళితులపట్ల జగన్ చూపిస్తున్న ప్రేమ.. తన పిల్లలను తానే తినే పాములాంటిది" అని తీవ్రస్థాయిలో విమర్శించారు. జగన్ మాయ మాటలు నమ్మి విష కాటుకు గురి కావొద్దని హితవు పలికారు.

"స్వార్థ రాజకీయాల కోసం కుల విద్వేషాలను రెచ్చగొట్టడం వైసీపీ నాయకుల ట్రేడ్ మార్క్‌గా మారింది. జగన్‌రెడ్డి కుట్రలను అమలు చేయడానికి దళితులను ఉపయోగించి వారిపై కేసులు పెట్టి జైలుకి పంపి దళితులను రాజకీయ పావులుగా జగన్ వాడుకుంటున్నాడు. కోడికత్తి డ్రామాతో దళిత యువకుడు శ్రీనుని ఐదేళ్లపాటు జైల్లోపెట్టి అతని జీవితాన్ని నాశనం చేశారు. 2024ఎన్నికల్లో మాకొద్దు ఈ జగన్ అని తిరస్కరించిన దళిత జాతిని తిరిగి ఆకర్షించడం కోసం కులం, మతం, ప్రాంతాల ను రెచ్చగొడుతూ అవినీతి డబ్బు వెదజల్లుతున్నారు. "దళిత వ్యతిరేకైన జగన్ వలలో దళిత సోదరులు పడొద్దు. జగన్ అవినీతి సొమ్ముకు ఆశపడి కొందరు కుహనా దళిత నాయకులు రాష్ట్రంలో సమావేశాలు పెట్టడం, మత ఘర్షణలు రెచ్చగొట్టడం సరైంది కాదు. జగన్ మొసలి కన్నీరు నమ్మొద్దు.అధికారం చేజిక్కించుకోవడం కోసం ఎన్ని కుట్రలైన, హత్యలైన అవినీతి పనులుకైనా సిద్ధమని ఆయా వర్గాలను మభ్యపెట్టి



రాష్ట్రంలో శాంతి భద్రతల విఘాతానికి జగన్ తెరలేపుతున్నారు. జగన్ అవినీతి సొమ్ముకు ఆశపడి కొందరు కుహనా దళిత నాయకులు రాష్ట్రంలో సమావేశాలు పెట్టడం, మత ఘర్షణలు రెచ్చగొట్టడం సరైంది కాదు. జగన్ మొసలి కన్నీరు నమ్మొద్దు. జగన్ చూపించే దళితులపట్ల ప్రేమ ఎడారిలో ఎండమావిలాంటిది. దళితుల ఎవరూ జగన్‌రెడ్డిని నమ్మొద్దు. జగన్ మాయ మాట నమ్మి ఆయన చుట్టూ పరిభ్రమిస్తున్న కొందరు రిటైర్డ్ ఉద్యోగులు, దళిత నాయకులు అతన్ని నమ్మి చరిత్రహీనులు కాకండి" అని వర్ల రామయ్య హితవు పలికారు.

"అధికారం కోసమే జగన్మోహన్ రెడ్డికి దళితులు కావాలి. అధికారంలోకి రాగానే అంటరాని వారిగా దళితులను చూస్తారు. జగన్మోహన్ రెడ్డికి నిజంగా దళితులపై ప్రేమ ఉంటే డ్రైవర్ సుబ్రమణ్యాన్ని హత్య చేసి డోర్ డెలివరి చేసిన ఎమ్మెల్సీ అనంతబాబుకు ఎందుకు అండగా నిలుస్తున్నారు. డాక్టర్ సుధాకర్‌ను పిచ్చివాడిని చేసి ఎందుకు ఆత్మహత్య చేసుకునేలా చేశారు. జగన్ సొంత జిల్లాలో దళిత మహిళ నాగమ్మపై అత్యాచారం జరిగినా స్థానిక ఎమ్మెల్యేగా ఎందుకు పట్టించుకోలేదు. రాజమండ్రిలో 16ఏళ్ల బాలికపై గ్యాంగ్ రేప్‌నకు పాల్పడితే నిందితులపై ఏం చర్యలు తీసుకున్నారు. గుంటూరులో రమ్య అనే అమ్మాయిని పట్టపగలే దారుణంగా హత్య చేసిన వారిపై చర్యలు ఏవి? దళిత జాతిపై అంత ప్రేమ ఉంటే వారికి రావాల్సిన 27 పథకాలను ఎందుకు రద్దు చేశారు. ఎస్సీ కార్పొరేషన్ నిర్వీర్యం చేసి దళితులకు అన్యాయం చేసింది జగన్ కాదా? గొడ్డలి పార్టీ ఐదేళ్ల కాలంలో దళితులపై 56,981 దాడులు, 192 హత్యలు జరిగింది వాస్తవం కాదా జగన్?" అని వర్ల రామయ్య ప్రశ్నించారు.






## పెట్టుబడులకు చిరునామా..

# అభివృద్ధికి నిలయం

### రాయలసీమ తలరాత మార్చిన కూటమి ప్రభుత్వం - చంద్రబాబు సంకల్పంతో రెండేళ్లలో ప్రగతి పథం




ఒకప్పుడు "రాయలసీమ" అనే పేరు వినగానే దేశానికి గుర్తొచ్చేవి మూడు మాటలు... కరువు, వలసలు, ఫ్యాక్షన్. వర్షం కోసం ఆకాశం వైపు ఎదురు చూసే రైతు... ఉద్యోగాల కోసం హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలకు వలస వెళ్లే యువత... రాజకీ య కక్షలతో రక్తం చిందిన నేల... ఇదే రాయలసీమ గురించి బయట ప్రపంచానికి ఉన్న అభిప్రాయం. కానీ నేడు పరిస్థితి పూర్తిగా మారుతోంది. ఇప్పుడు రాయలసీమ అంటే.. స్టీల్ ప్లాంట్, స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, హార్టీకల్చర్ హబ్, గ్రీన్ ఎనర్జీ, డిఫెన్స్ కారిడార్, గోల్డ్ మైనింగ్, భారీ పరిశ్రమలు, లక్షల ఉద్యోగాలు గుర్తుకు వస్తున్నాయి. ఈ మార్పు ఒక్కరోజులో రాలేదు. రెండేళ్లలో కూటమి ప్రభుత్వం వేసిన బలమైన పునాదుల ఫలితం ఇది. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన రోజు నుంచే రాయలసీమను ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేయాలని సంకల్పించారు. యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేష్ ప్రకటించిన రాయలసీమ డిక్లరేషన్ ఇప్పుడు ఒక్కొక్కటిగా ఆచరణలో కనిపిస్తోంది.

**కరువు సీమను నీటి సీమగా మార్చిన ప్రభుత్వం**

జగన్ పాలనలో 102 సాగునీటి ప్రాజెక్టులు నిలిచిపోయాయి. పనులు ఆగిపోయాయి. రైతు ఆశలు ఎండిపోయాయి. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక పరిస్థితి మారింది. రెండేళ్లలోనే సాగునీటి ప్రాజెక్టులకు రూ.12,484 కోట్ల వ్యయం, ఈ ఏడాది బడ్జెట్‌లో మరో రూ.10 వేల కోట్లు కేటాయించింది. హంద్రీ-నీవా విస్తరణ వేగవంత మైంది. కుప్పం, పుంగనూరు బ్రాంచ్ కాలువల పనులు పూర్తయ్యాయి. శ్రీశైలం నుంచి రికార్డు స్థాయిలో 52 టీఎంసీల నీటిని ఎత్తిపోసి రాయల సీమలో 530 జలాశయాలు నింపారు. దీని ఫలితం భూగర్భజలాలు పెరిగాయి. వేలాది బోర్లలో మళ్లీ నీళ్లు వచ్చాయి. నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతోంది. రైతు ముఖంలో ఆశ కనిపిస్తోంది.

**హార్టీకల్చర్ రాజధానిగా తీర్చిదిద్దుతున్న విజన్**

రాయలసీమ భవిష్యత్తు నీటిపైనే ఆధారపడదని... అధిక ఆదా యం ఇచ్చే పంటలపైనా ఆధారపడాలని ముందుగానే ఆలోచిం చింది కూటమి ప్రభుత్వం. అందుకే లక్ష కోట్లతో రాయలసీమ మిషన్ ప్రారంభించింది. 90 శాతం రాయితీపై డ్రిప్ ఇరిగేషన్, మైక్రో ఇరిగేషన్ ప్రోత్సాహం, ఉద్యాన పంటలకు ప్రత్యేక సహాయం..ఇవన్నీ కలిసి రాయలసీమను దేశంలోనే అతిపెద్ద హార్టీకల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాయి. ఈరోజు ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్‌లో దేశంలోనే నెంబర్-1గా నిలవడం వెనుక రాయలసీమ రైతుల కృషి, ప్రభుత్వ ప్రోత్సాహమే కారణం.

**జలధార - జలహారతి... నీటికి కొత్త నిర్వచనం**

ఒకప్పుడు చెరువులు ఎండిపోయేవి. ఇప్పుడు చెరువులు కళకళ లాడుతున్నాయి. "జలధార - జలహారతి" కార్యక్రమంతో వేలాది చెరువులు నింపి భూగర్భజలాలను పెంచారు. అన్నమయ్య జిల్లాలోనే వేలాది ఎండిపోయిన బోర్లకు మళ్లీ నీళ్లు వచ్చాయి. వ్యవసాయ విద్యుత్ వినియోగం తగ్గింది. ఉద్యాన పంటల సాగు పెరిగింది. పాల ఉత్పత్తి కూడా గణనీయంగా పెరిగింది. నీరు వస్తే గ్రామం బతుకుతుందని... ప్రభుత్వం చేసి చూపించింది.

**రాయలసీమలో పరిశ్రమల విప్లవం**

ఇప్పటి వరకు పరిశ్రమలు కోస్తాకే వస్తాయని అనుకునే వాళ్లు. ఇప్పుడు దేశంలోని అతిపెద్ద పెట్టుబడులు రాయలసీమ వైపు పరుగులు తీస్తున్నాయి. రూ.4.63 లక్షల కోట్ల పెట్టుబడులు.. 4.11 లక్షల ఉద్యోగాలు.. 239 పరిశ్రమలు. ఇది సాధారణ విషయం కాదు. భారతదేశపు మొట్టమొదటి డ్రోన్ సిటీ, స్పేస్ సిటీ, డిఫెన్స్ కారిడార్, ఏరోస్పేస్ హబ్ అన్నీ రాయలసీమలోనే రూపుదిద్దుకుంటున్నాయి. సత్యసాయి జిల్లాలో ఏఎంసీఏ యుద్ధ విమానాల ఎకోసిస్టమ్.. కర్నూలులో డ్రోన్ సిటీ..తిరుపతిలో స్పేస్ సిటీ..చిత్తూరులో ఏవియేషన్ పరిశోధన కేంద్రాలు..ఇవి కేవలం ప్రాజెక్టులు కావు. రాయలసీమ యువత భవిష్యత్తును మార్చే అవకాశాలు.

**సీమ ఆత్మగౌరవానికి నిదర్శనం స్టీల్‌ప్లాంట్**

దశాబ్దాలుగా వినిపించిన ఒక కల "రాయలసీమ స్టీల్ ప్లాంట్. ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి. హామీలు ఇచ్చాయి. కానీ పనులు మొదలుపెట్టలేదు. ఆ కలకు ప్రాణం పోసింది చంద్రబాబు నాయు డు గారే. జమ్మలమడుగులో లిరూ.16,350 కోట్లతో జేఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభమయ్యాయి. 2,500 ప్రత్యక్ష ఉద్యోగాలు..20 వేలకు పైగా పరోక్ష ఉద్యోగాలు. రానున్నాయి. ఇది కేవలం ఒక ఫ్యాక్టరీ కాదు..రాయలసీమ ఆత్మగౌరవానికి ప్రతీక. దానికి అవసరమైన విద్యుత్ కోసం మరో రూ.20,350 కోట్ల సోలార్ క్యాప్టివ్ పవర్ ప్రాజెక్ట్ కూడా ప్రారంభమైంది.

**గ్రీన్ ఎనర్జీ రాజధానిగా రాయలసీమ**

సూర్యరశ్మి ఎక్కువగా ఉండే ప్రాంతం కావడంతో రాయల సీమను గ్రీన్ ఎనర్జీ కేంద్రంగా తీర్చిదిద్దుతున్నారు. అగస్త్య ఎనర్జీ, ప్రీమియర్ ఎనర్జీస్, వెబ్‌సోల్, వోల్ట్‌సన్, రెన్యూ, అదానీ గ్రీన్ వంటి దిగ్గజ సంస్థలు వేల కోట్ల పెట్టుబడులతో ముందుకు వస్తు న్నాయి. రాబోయే రోజుల్లో దేశానికి విద్యుత్ ఇచ్చే ప్రాంతంగా రాయలసీమ నిలబడబోతోంది.

**ఉద్యోగాల కోసం వలస వెళ్లే రోజులు ముగియాలి**

ఒకప్పుడు ఇంజినీరింగ్ పూర్తి చేసిన యువకుడు బెంగళూరు వెళ్లాల్సిందే. ఈరోజు పరిస్థితి మారుతోంది. సెమికండక్టర్లు, ఏరో స్పేస్, డిఫెన్స్, స్టీల్, గ్రీన్ ఎనర్జీ, ఆటోమొబైల్, స్పేస్ టెక్నాలజీ, డ్రోన్లు..ఇన్ని రంగాల్లో ఉద్యోగాలు రాయలసీమకే వస్తు న్నాయి. యువత తమ సొంత జిల్లాలోనే ఉద్యోగం చేసే రోజులు దూరంలో లేవు.

**రోడ్లు..ఎయిర్‌పోర్టులు..భవిష్యత్తు కనెక్టివిటీ**

రూ.39 వేల కోట్లతో జాతీయ రహదారులు... అమరావతి-అనంతపురం ఎక్స్‌ప్రెస్‌వే, కర్నూలు, కడప విమానాశ్రయాల అభివృద్ధి, కుప్పం ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదన, శాశ్వత హైకోర్టు బెంచ్ కోసం చర్యలు..ఇవి రాయలసీమను దేశ ఆర్థిక వ్యవస్థతో మరింత బలంగా అనుసంధానిస్తున్నాయి.

**సమపాళ్లలో సంక్షేమం..అభివృద్ధి**

తల్లికి వందనం...అన్నదాత సుఖీభవ...ఆటో డ్రైవర్లకు ఆర్థిక సహాయం...మత్స్యకారులకు జీవనభృతి... అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని కూడా సమానంగా అందిస్తున్న ప్రభుత్వం ఇది.

**నా రాయలసీమ..నా గర్వం**

రెండేళ్ల క్రితం వరకు "రాయలసీమలో ఏముంది?" అని అడిగేవారు. ఇప్పుడు "రాయలసీమలో ఏ పరిశ్రమ వస్తోంది?" అని అడుగుతున్నారు. అదే అసలు మార్పు. ఒకప్పుడు కరువుకు చిరునామా..ఈరోజు పెట్టుబడులకు చిరునామా. ఒకప్పుడు వలసలకు నిలయం.. ఈరోజు ఉద్యోగాలకు నిలయం. ఒకప్పు డు ఫ్యాక్షన్‌కు గుర్తింపు..ఈరోజు అభివృద్ధికి ప్రతీక. ఈ మార్పు ఇంకా ప్రారంభమే. రాబోయే పదేళ్లలో రాయలసీమ దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందే ప్రాంతంగా నిలుస్తుందనే నమ్మకం నాకు ఉంది. ఎందుకంటే విజన్ ఉన్న నాయకత్వం ఉంది. ప్రణాళిక ఉంది. అమలు చేసే సంకల్పం ఉంది. అందుకే ఒక రాయలసీమ యువకుడిగా నేను గర్వంగా చెప్ప గలను. 'ఇది కేవలం రాయలసీమ అభివృద్ధి కాదు... ఇది రాయలసీమ ఆత్మవిశ్వాసం పునర్జన్మ. రాళ్ల సీమగా అపహాస్యం ఎదుర్కొన్న నేల.. ఇప్పుడు నిజంగానే రత్నాల సీమగా ప్రపంచం ముందుకు వస్తోంది.

- శశికుమార్,
తెలుగుదేశం సైనికుడు



# సాగునీటి వనరుల వినియోగానికి ప్రాధాన్యత : కేంద్ర మంత్రి



హీరమండలం (చైతన్యరథం): రాష్ట్రంలో సాగునీటి వనరుల వినియోగానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. సోమవారం హీరమండలంలో కేంద్రమంత్రి పర్యటించారు. ధనుపురం, పొగడ వెళ్లిగడ్డలో రూ.18 లక్షలతో నిర్మించిన చెక్ డ్యామ్ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మర్రిగూడ పంచాయతీ గిరిజనులు ఆయనను కలిసి ఆశ్రమ కమిటీ పాఠశాలలో 9, 10 తరగతులు కొనసాగించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎం.గోవిందరావు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ పుండ్కర్ దినకర్, ఆర్డీవో అప్పలనాయుడు, నీటిపారుదల డీఈఈ శ్రీ రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న గిరిజన గ్రామాలు

అనకాపల్లి (చైతన్యరథం): వర్షాకాలం ప్రారంభమై రాష్ట్రవ్యాప్తంగా చెరువులు, వాగులు నిండుతున్నా.. అనకాపల్లి జిల్లాలోని ఓ గిరిజన గ్రామంలో మాత్రం మంచినీటి సమస్య ఇప్పటికీ వెంటాడుతోంది. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని ప్రభుత్వాలు చెబుతున్నా, రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ పరిధిలోని తాటిపర్తి ఆదివాసీ గిరిజన గ్రామ ప్రజలు ఇప్పటికీ గెడ్డ నీళ్లపైనే ఆధారపడుతున్నారు. తాగేందుకు స్వచ్ఛమైన నీరు అందించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు ఖాళీ బిందెలతో నిరసన చేపట్టారు. ఈ గ్రామంలో సుమారు 48 గిరిజన కుటుంబాలు నివసిస్తున్నాయి. రెండు దశాబ్దాల క్రితం నిర్మించిన రక్షిత మంచినీటి పథకం ట్యాంక్ ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి నెలకొన్నప్పటికీ ఇప్పటి వరకు దానిని పునరుద్ధరించలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఉన్న నాలుగు చేతి బోర్లు కూడా పాడైపోవడంతో నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయిందని చెబుతున్నారు.



# గొట్టా బ్యారేజీ నుంచి వంశధార ఎడమ కాలువకు నీరు విడుదల

హిరమండలం (చైతన్యరథం): గొట్టా బ్యారేజీ వద్ద వంశధార ఎడమ ప్రధాన కాల్వకు సోమవారం నీరు విడుదల చేశారు. వంశధార ప్రాజెక్టు చైర్మన్ అరవల రవీంద్రబాబు వంశధార ఎస్ఈ జి. రామచంద్రరావులు సాంప్రదాయబద్ధంగా పూజలు చేసి, దిగువకు నీటిని విడుదల చేశారు. శివారు భూములకు ముందుగా నీరు అందించేందుకు గేట్లు ఎత్తినట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆయకట్టు భూములకు నీరు అందిస్తామన్నారు. నదిలో 1700 క్యూసెక్కుల నీటి నిల్వ ఉందని, ఎడమ కాల్వ ద్వారా 150 క్యూసెక్కుల నీటి విడుదల చేసినట్లు చెప్పారు. కుడికాల్వకు త్వరలోనే నీటి విడుదల చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వంశధార డీసీ ఉపాధ్యక్షుడు వమ్మీ ఆనందరావు, ఈఈ మురళీధరరావు, గొట్టా బ్యారేజీ డీఈఈ బి.సరస్వతి, ఇంజినీర్లు డీసీ ఛైర్మన్లు పాల్గొన్నారు.



# విశాఖ తీరానికి సురక్షితంగా చేరుకున్న మత్స్యకారుడు కర్రిచిన్నా

విశాఖపట్నం: సముద్రంలో గల్లంతైన ఏడుగురు మత్స్యకారుల్లో ఒకరు సురక్షితంగా తీరానికి చేరుకున్నారు. బోటు యజమాని కారి చిన్నాను సోమవారం సాయంత్రం 7 గంటల సమయంలో నేవీ హెలికాప్టర్ సాయంతో ఐఎన్ఎస్ డేగాకు రక్షణ సిబ్బంది తీసుకొచ్చారు. అక్కడ వైద్యులు ప్రాథమిక పరీక్ష నిర్వహించి చిన్నా ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు నిర్ధరించారు. అనంతరం మరిన్ని వైద్య పరీక్షలు, అవసరమైన చికిత్స కోసం అంబులెన్స్లో షీలానగర్ లోని కిమ్స్ ఐకాన్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చిన్నాను ఆయన భార్య, కుటుంబ సభ్యులు కలిశారు. ఈ మొత్తం ప్రక్రియలో జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ నేవీ, కోస్ట్ గార్డ్ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ రక్షణ చర్యలను పర్యవేక్షించారు. గల్లంతైన మిగిలిన మత్స్యకారుల ఆచూకీ లభించే వరకు గాలింపు చర్యలు నిరంతరంగా కొనసాగుతాయని ఆయన తెలిపారు.



# అమరావతి ఛాంపియన్ షిప్- 2026ను సద్వినియోగం చేసుకోవాలి



విజయనగరం (చైతన్యరథం): ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఆధ్వర్యంలో 'అమరావతి ఛాంపియన్ షిప్-2026'ను నిర్వహించనున్నారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను కలెక్టర్ ఎస్. రామ సుందర్ రెడ్డి సోమవారం కలక్టరేట్ ఆడిటోరియంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని యువతీ, యువకులు, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను చాటాలని పిలుపునిచ్చారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించేందుకు అమరావతి ఛాంపియన్ షిప్ ఓ మంచి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. అమరావతి ఛాంపియన్ షిప్-2026 పోటీలు జులై 15 నుంచి ఆగస్టు 26 వరకు మూడు దశల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఆర్చరీ, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాక్సింగ్, బాస్కెట్బాల్, చెస్, హాకీ, కబడ్డీ, ఖోఖో, వెయిట్ లిఫ్టింగ్, వాలీబాల్, యోగా తదితర 12 క్రీడల్లో పోటీలు నిర్వహించనున్నారు. అండర్-17, అండర్-23 విభాగాలకు చెందిన బాల బాలికలు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ మాధవన్, జిల్లా రెవెన్యూ అధికారి సీహెచ్. సత్తిబాబు, డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్ పాణి, జిల్లా విద్యాశాఖాధికారి యు.మాణిక్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలకు అండగా ప్రభుత్వం : ఎంపీ శ్రీభరత్



విశాఖపట్నం (చైతన్యరథం): సముద్రంలో వేటకు వెళ్లి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలకు విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ భరోసా కల్పించారు. సోమవారం విశాఖపట్నంలోని ఆంధ్రప్రదేశ్ మెకనైజ్డ్ ఫిషింగ్ బోటు ఆపరేటర్స్ అసోసియేషన్ కార్యాలయానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్లిష్ట సమయంలో ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని వారికి ధైర్యం చెప్పారు. అనంతరం ఎంపీ శ్రీభరత్ మీడియాతో మాట్లాడుతూ... శనివారం మధ్యాహ్నం వేట ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఉన్నట్లు బోటు నుంచి చివరిసారిగా సమాచారం అందిన అనంతరం ఈ దురదృష్టకర ఘటన చోటుచేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. బోటులో ఉన్న ఏడుగురు మత్స్యకారుల్లో కరి చిన్న అనే మత్స్యకారుడు అప్రమత్తతతో పనామా రిజిస్ట్రేషన్ కలిగిన ఓ చైనీస్ మర్చంట్ నౌక యాంకర్ను పట్టుకుని ప్రాణాలను కాపాడుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఆయన సురక్షితంగా ఉన్నప్పటికీ సముద్రంలో ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఒడ్డుకు తరలించడంలో కొంత ఆలస్యం జరుగుతోందన్నారు. టగ్ బోట్ల సహాయంతో వీలైనంత త్వరగా ఆయనను సురక్షితంగా ఒడ్డుకు తీసుకువచ్చేందుకు అధికారులు చర్యలు చేపట్టారని వెల్లడించారు. ఇంకా గల్లంతైన ఆరుగురు మత్స్యకారుల కోసం భారత కోస్ట్ గార్డ్ అత్యంత వేగంగా గాలింపు చర్యలు కొనసాగిస్తోందన్నారు. కోస్ట్ గార్డ్కు చెందిన 'కనకలత', 'వీర' నౌకలతో పాటు మూడు హెలికాప్టర్లను రంగంలోకి దించి సముద్రంలో విస్తృతంగా అన్వేషణ కొనసాగుతోందని తెలిపారు. గల్లంతైన ప్రతి మత్స్యకారుడు సురక్షితంగా తిరిగి రావాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తోందని, వారి ఆచూకీ లభించే వరకు సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. ప్రభుత్వం తరపున కోస్టల్ సెక్యూరిటీ ఇన్చార్జి గోపీనాథ్ జెట్టి స్వయంగా రెస్క్యూ ఆపరేషన్ను పర్యవేక్షిస్తున్నారని, రాబోయే 72 గంటల పాటు గాలింపు చర్యలను మరింత ముమ్మరం చేయనున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని, ప్రభుత్వం వారి వెంటే నిలుస్తుందని ఎంపీ శ్రీభరత్ భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మత్స్యకారుల భద్రతకు సంబంధించి అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి అంశాన్ని తీసుకెళ్తామని తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మత్స్యకార సంఘాల ప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొని బాధిత కుటుంబాలకు తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

# పెమ్మసాని చొరవతో ఏటుకూరు భూముల సమస్యకు పరిష్కారం

- నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు



గుంటూరు (చైతన్యరథం): ఏటుకూరు గ్రామంలోని సర్వే నెం.74లో 5.93 ఎకరాల 22-ఏ భూముల సమస్య పరిష్కారానికి కీలక ముందడుగు పడింది. ఈ భూమిని నిషేధిత జాబితా (22-ఏ) నుంచి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ప్రక్రియలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు ప్రత్యేక చొరవ తీసుకొని సంబంధిత శాఖలతో నిరంతరం సమన్వయం చేయడంతో సమస్య పరిష్కారం దిశగా వేగంగా ముందుకు సాగింది. ప్రజల నుంచి సమస్యను తెలుసుకున్న వెంటనే డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ దీనిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని సంబంధిత అధికారులతో పలుమార్లు చర్చించి, న్యాయపరమైన అంశాలను పరిశీలిస్తూ పరిష్కారం కోసం నిరంతరం కృషి చేశారు. దీని ఫలితంగా రెవెన్యూ, ఎండోమెంట్స్, రిజిస్ట్రేషన్ శాఖల నివేదికలు, న్యాయపరమైన అంశాల పరిశీలన అనంతరం జిల్లా కలెక్టర్ సర్వే నెం.74లోని 5.93 ఎకరాల భూమిని 22-ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించేందుకు ఆమోదం తెలిపారు. ఈ ఉత్తర్వులు పెండింగ్లో ఉన్న రివ్యూ పిటిషన్ తుది తీర్పుకు లోబడి అమలులో ఉంటాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానిక కుటుంబాలకు గణనీయమైన ఊరట లభించనుంది. కాగా ఈ భూముల పరిష్కారం నిమిత్తం సహకరించిన ప్రతిపాడు ఎమ్మెల్యే బి. రామాంజనేయులుకి, కలెక్టర్ సాయి కాంత్ వర్మకి, జాయింట్ కలెక్టర్ అసుతోష్ శ్రీ వాస్తవకి సంబంధిత అధికారులకు కేంద్ర సహాయ మంత్రి పెమసాని ధన్యవాదాలు తెలియజేశారు.



# రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేకనే జగన్ అబద్ధాల ప్రచారం : జీవీ ఆంజనేయులు

**●జైల్లో చిప్పకూడు తిన్న బుద్ధిరాని బొల్లా: ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ**



వినుకొండ (చైతన్యరథం): జగన్‌కు పదవి పోయాక, అవినీతి సంపద ఆగిపోయాక ఏం చేయాలో పాలుపోవడం లేదని, అమరావతిలో జరుగుతున్న 50 వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులను చూసి తట్టుకోలేక ఈర్ష్యా ద్వేషాలతో రగిలిపోతున్నారని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మండిపడ్డారు. నిత్యం అబద్ధాలు చెప్పి నిజాలు మాట్లాడటమే జగన్ మర్చిపోయారని ఎద్దేవా చేశారు. గతంలో అధికారంలో ఉండగా గుంటూరు-విజయవాడ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా మాట్లాడి, 2019 ఎన్నికలకు ముందు అమరావతిలో ఇల్లు కట్టుకున్నానని చెప్పి, గెలిచిన తర్వాత మూడు రాజధానులంటూ మూడు ముక్కలాట ఆడారని విమర్శించారు. ఆనాడు మూడు రాజధానుల పేరుతో మూడు రూపాయలు ఖర్చు పెట్టలేదు సరే కదా, కనీసం మూడు ఇటుకలైనా పెట్టారా అని ప్రశ్నించారు. ఇప్పుడు కొత్తగా అమరావతి మధ్య పోటీ అనడం సిగ్గుచేటని, కేంద్రం చేసిన చట్టాలను గౌరవించడం జగన్‌కు గానీ, ఆ పార్టీ నాయకులకు గానీ తెలియదని ఆరోపించారు. జగన్ ఇకనైనా పద్ధతి మార్చుకోవాలని, 100 జన్మలెత్తినా అమరావతి రాజధానిగానే ఉంటుందని, దానిని జగన్ మార్చలేరని స్పష్టం చేస్తూ, ఆ విషయాన్ని మర్చిపోతేనే ఆయనకు గౌరవంగా ఉంటుందని హితవు పలికారు. వైఎస్సార్సీపీకి తెలిసిందల్లా ఎదుటివారిపై అవినీతి బురద చల్లటమేనని, గత ప్రభుత్వంలో ఇసుక, మద్యం, గనుల తవ్వకాల్లో విపరీతంగా దోచుకున్నారని దుయ్యబట్టారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్రాల్లో ఉన్న డబుల్ ఇంజన్ సర్కార్ దూకుడుగా అభివృద్ధి పనులు చేపడుతోందని చెప్పారు.

**జైల్లో చిప్పకూడు తిన్న బుద్ధిరాని బొల్లా**

దురాశ దుఃఖానికి చేటని, 1500 కోట్ల రూపాయల విలువైన ఆస్తిని కేవలం 30 కోట్ల రూపాయలకే కొట్టేయాలని వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పన్నాగం పన్నారని జీవీ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తన బంధువు నాగేశ్వరరావు పేరుతో దొంగ జీవో సృష్టించిన ఘనత బొల్లాదేనని, చంచల్‌గూడ జైలుకు వెళ్లి వచ్చినా ఆయన బుద్ధి మారలేదని, గతంలో చేసిన తప్పులకు కూడా మళ్లీ జైలుకు వెళ్లడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. పాల శాతం తగ్గించి రైతులను మోసం చేయవద్దని, బొల్లా యాజమాన్యంలోని పాల కంపెనీలపై కేసులు ఎందుకు ఉన్నాయో సమాధానం చెప్పాలన్నారు. ఈ దేశంలో చందాలు ఇవ్వబడవు అని బోర్డు పెట్టిన ఏకైక పిసినారి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అని ఎద్దేవా చేశారు. తాను క్రమబద్ధంగా ఆదాయపు పన్ను, అమ్మకపు పన్ను కడుతూ ఓడినా గెలిచినా ప్రజాసేవలోనే ఉన్నానని, వందల కోట్లు ఆస్తులు ఉండి ఏం లాభమని, బొల్లా ఒక పెద్ద విలన్ అని మండిపడ్డారు.

**తన భూములకు మాత్రమే సీసీ రోడ్లు...**

రామలింగేశ్వర స్వామి ఘాట్ రోడ్డు పనులను భక్తులు చందాలు వేసుకుని చేస్తే, ఆ పనులకు బొల్లా బ్రహ్మనాయుడు బిల్లులు ఎలా పెట్టుకుంటాడని నిలదీశారు. గిరి ప్రదక్షిణ రోడ్డును వేయకుండా, కేవలం తన భూములకు మాత్రం సిమెంట్ రోడ్డు ఎలా వేసుకున్నాడో చెప్పాలన్నారు. బ్రహ్మనపల్లి-కారంపూడి రోడ్డును జాతీయ రహదారి అని చెప్పి, చుట్టుపక్కల భూములు అమ్ముకుని, చివరికి పంచాయతీ డబ్బులతో రోడ్డు వేయించుకున్నాడని ఆరోపించారు. తెలివిగా దోపిడీ చేయడంలో బొల్లా బ్రహ్మనాయుడికి సాటి ఎవరూ లేరని విమర్శించారు.

# బాబు జగ్జీవన్ రామ్ భారత ప్రజాస్వామ్య చరిత్రలో చెరగని ముద్ర వేశారు : ఎంపీ కేశినేని



విజయవాడ (చైతన్యరథం): భారత మాజీ ఉపప్రధానమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ సాధనకు జీవితాంతం కృషి చేసిన మహానేత బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా గురునానక్ కాలనీలోని ఎంపీ కార్యాలయంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ చిన్ని మాట్లాడుతూ... బాబు జగ్జీవన్ రామ్ భారత ప్రజాస్వామ్య చరిత్రలో చెరగని ముద్ర వేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, సామాజిక సమానత్వం, ప్రజాసేవ కోసం ఆయన చేసిన కృషి దేశానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొనడంతో పాటు, కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానమంత్రిగా దేశ అభివృద్ధికి విశేష సేవలు అందించిన మహనీయుడిగా బాబు జగ్జీవన్‌రామ్ చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. సమాన అవకాశాలు, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం ఆయన చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఎంపీ కేశినేని చిన్ని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆ మహానేతకు ఘన నివాళులు అర్పిస్తూ, ఆయన సేవలను స్మరించుకున్నారు.

# రూ.140 కోట్లతో నగరంలో డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళన

**●40వ డివిజన్‌లో రూ.12.50 లక్షల ఆర్‌సీసీ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

రాజమహేంద్రవరం (చైతన్యరథం): నగరాన్ని ఆరోగ్యకరమైన నగరంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, నగరంలోని డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో ఆధునీకరించి ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం రూ.140 కోట్లను కేటాయించిందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) తెలిపారు. 40వ డివిజన్ ఎన్టీఆర్ కాలనీలో రూ.12.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఆర్‌సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 40వ డివిజన్‌లో బలహీన వర్గాలకు చెందిన ప్రజలు అధికంగా నివసిస్తున్నారని, వారి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ డ్రైనేజీ నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. స్థానిక ప్రజల అంగీకారం, సహకారంతో ఈ పనులను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఒకసారి నాణ్యమైన డ్రైనేజీ నిర్మాణం పూర్తయితే మరో 15 నుంచి 20 సంవత్సరాల పాటు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలు సౌకర్యవంతంగా జీవించగలరని పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన రాజమహేంద్రవరం నిర్మాణమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పరిశుభ్రమైన డ్రైనేజీ వ్యవస్థ అత్యంత కీలకమని, డ్రైనేజీలు సక్రమంగా పనిచేస్తే దోమల వ్యాప్తి తగ్గడంతో పాటు మురుగు నీటి వల్ల కలిగే అనేక రకాల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోందని చెప్పారు. ఇటీవల రాజమహేంద్రవరం పర్యటనకు వచ్చిన మంత్రి నారాయణ పుష్కరాలపై నిర్వహించిన సమీక్షలో నగరవ్యాప్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు రూ.140 కోట్ల నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. నగరంలోని ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉన్నాయో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూ ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని నగరంలో అవసరమైన రహదారులు, డ్రైనేజీలు, మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేస్తామని పేర్కొన్నారు.



# విజయవాడ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల కోసం “స్లీపింగ్ పాడ్స్” సేవలు ప్రారంభం

**●దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే రైల్వే జంక్షన్‌లలో విజయవాడ ఒకటి మ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు**



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఆధునిక “స్లీపింగ్ పాడ్స్” సేవలను ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ.... విజయవాడ దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే రైల్వే జంక్షన్‌లలో ఒకటని, ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణికులు ఇక్కడి నుంచి వివిధ ప్రాంతాలకు ప్రయాణిస్తుంటారని, అలాంటి ప్రధాన రైల్వే స్టేషన్‌లో ప్రపంచ స్థాయి సౌకర్యాలను కల్పించడం ద్వారా ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలనే కేంద్ర ప్రభుత్వ సంకల్పం నెరవేరుతోందన్నారు. ప్రయాణికుల సౌకర్యమే లక్ష్యంగా భారతీయ రైల్వే శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ వినూత్న సేవలను అందుబాటులోకి తీసుకువస్తోందని చెప్పారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో లేదా రైళ్ల ఆలస్యం కారణంగా వేచి ఉండే ప్రయాణికులకు ఈ స్లీపింగ్ పాడ్స్ ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన విశ్రాంతి సౌకర్యం కల్పించడం అభినందనీయమైన విషయమని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా రైల్వే రంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయని, అమృత్ భారత్ స్టేషన్ పథకం ద్వారా రైల్వే స్టేషన్ల రూపురేఖలు పూర్తిగా మారుతున్నాయని, ప్రయాణికులకు భద్రత, పరిశుభ్రత, సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ కేంద్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని చెప్పారు.

# అత్కూరు - ఉంగుటూరు వంతెన నిర్మాణానికి రూ.18 కోట్లు, భూసేకరణకు రూ.2.75 కోట్లు కేటాయింపు

**● భూసేకరణ పూర్తిచేసి త్వరలో టెండర్లు పిలిచే అవకాశం : ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**

గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గంలోని అత్కూరు-ఉంగుటూరు రహదారిపై ఏలూరు కాలువపై నిర్మించనున్న హై లెవల్ బ్రిడ్జి (హెచ్‌ఎల్‌బీ) నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.20.75 కోట్ల పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ఇందులో వంతెన నిర్మాణానికి రూ.18 కోట్లు, భూసేకరణకు రూ.2.75 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నో ఏళ్లుగా నిలిచిపోయిన ఈ ప్రాజెక్టును తిరిగి ప్రారంభించేందుకు గన్నవరం ఎమ్మెల్యే, ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. సంబంధిత అధికారులతో పలుమార్లు చర్చలు జరపటంతో పాటు, ప్రాజెక్టు ప్రాధాన్యతను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరు అయ్యేలా కృషి చేశారు. దీంతో ప్రభుత్వం సవరించిన అంచనాలకు ఆమోదం తెలిపి రూ.20.75 కోట్ల పరిపాలన అనుమతులు జారీ చేసింది. గతంలో ఈ పనులు ప్రారంభమైనప్పటికీ, ఏలూరు కాలువలో నిరంతర నీటి ప్రవాహం, భూసేకరణ ఆలస్యం, కోవిడ్-19 ప్రభావం, నిర్మాణ వ్యయాల పెరుగుదల కారణంగా మధ్యలోనే నిలిచిపోయాయి. తాజా పరిపాలన అనుమతులతో భూసేకరణను పూర్తి చేసి, మిగిలిన పనులకు త్వరలో టెండర్లు పిలిచి నిర్మాణాన్ని పునఃప్రారంభించనున్నారు. ఈ



ప్రాజెక్టుకు నిధులు మంజూరు కావడంతో అత్కూరు, ఉంగుటూరు, పరిసర గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వంతెన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు.

# ఏపీ రాజధాని ఎప్పటికీ అమరావతే : ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు

విశాఖపట్నం (చైతన్యరథం): మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల మేనిఫెస్టోలో 'మావిగన్' పెడతానని జగన్ చెప్పడం దురదృష్టకరమన్నారు. అమరావతే రాజధాని అని గతంలో జగన్‌తో సహా అన్ని పార్టీలు ఒప్పుకున్నాయని గుర్తుచేశారు. 2019లో అధికారంలోకి రాగానే జగన్ మాట మార్చి మూడు రాజధానులు అన్నారని మండిపడ్డారు. కూటమి హయాంలో రాష్ట్ర అభివృద్ధిని చూడలేక జగన్ ఏవేవో కామెంట్స్ చేస్తున్నారని విమర్శించారు. ఇప్పుడు మావిగన్ అంటున్నారని.. జగన్ ఇప్పటికైనా రాజకీయ కుట్రలు మానాలని హితవుపలికారు.



## సామాజిక న్యాయానికి ప్రతీక జగ్జీవన్ రామ్ : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): సామాజిక న్యాయం, సమానత్వం కోసం జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. భారత మాజీ ఉప ప్రధాని, స్వతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాలు గుడివాడ టిడిపి కార్యాలయంలో సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వర్ రావు, కూటమి నేతలతో కలిసి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జోహార్ జగ్జీవన్ రామ్ అంటూ టీడీపీ శ్రేణులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... బాబు జగ్జీవన్ రామ్ జీవితమే సామాజిక న్యాయానికి ప్రతీక అని అన్నారు. దళితులు, బడుగు బలహీన, పేద వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు. సమానత్వం, స్వాభిమానం కోసం జగ్జీవన్ రామ్ చూపిన బాటలో నడవడమే మనందరి కర్తవ్యమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం, సామాజిక న్యాయ సాధనే లక్ష్యంగా పనిచేస్తుందని, జగ్జీవన్ రామ్ లాంటి మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే రాము తెలిపారు.

## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే వసంత



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ రూరల్ మండలంలోని పైడూరుపాడులో రైతులకు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ చేశారు. గతంలో పాసు పుస్తకాలపై జగన్ తన వ్యక్తిగత ఫోటోలు వేసుకుంటే ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో రాజముద్రతో కూడిన ఫోటోలు ముద్రించడం జరిగిందని అన్నారు. రైతుల హక్కుల పరిరక్షణకు పాసు పుస్తకాలు ఎంతో కీలకమని, అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు ఏటా రూ.20 వేల పెట్టుబడి సాయంతో పాటు... వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. భూ రికార్డుల పారదర్శక నిర్వహణతో రైతులకు న్యాయం జరుగుతుందని, సూపర్ సిక్స్ హామీల అమలులో కూటమి ప్రభుత్వం విజయవంతమైందన్నారు. డబుల్ ఇంజిన్ సర్కారుతో అభివృద్ధి పథంలో ఏపీ ముందుకు దూసుకుపోతుందని, ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సేవకు అంకితమైన మహనీయుడు బాబు జగ్జీవన్‌రామ్



మచిలీపట్నం (చైతన్యరథం): కృష్ణా జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధానమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ సాధనకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ... బాబు జగ్జీవన్ రామ్ భారత రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత అని కొనియాడారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేశారని, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అలాగే దేశ వ్యవసాయ రంగ అభివృద్ధికి, ఆహార భద్రత బలోపేతానికి విశేషంగా కృషి చేశారని, రక్షణ శాఖ మంత్రిగా 1971 యుద్ధ సమయంలో సమర్థ నాయకత్వాన్ని అందించి దేశ విజయానికి తనవంతు సేవలు అందించారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ ప్రజాసేవకు అంకితమైన ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి బచ్చుల బోస్, జిల్లా ఉపాధ్యక్షుడు మోటమర్రి బాబా ప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి కొస్త్రె మురళి, జిల్లా కార్యదర్శి వసంత కుమారి, జిల్లా కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్ పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

●వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన దేవినేని ఉమామహేశ్వరరావు



విజయవాడ (చైతన్యరథం): సామాజిక న్యాయ సాధనకు, బడుగు బలహీన వర్గాల సాధికారతకు, సమాన అవకాశాలు కలిగిన సమసమాజ నిర్మాణానికి జీవితాంతం అంకితభావంతో కృషి చేసిన మహనీయుడు, భారత మాజీ ఉప ప్రధానమంత్రి డా. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా సోమవారం గొల్లపూడిలోని కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దళితుల హక్కుల పరిరక్షణ, సామాజిక సమానత్వం, అంటరానితనం నిర్మూలన కోసం బాబు జగ్జీవన్ రామ్ తుదిశ్వాస వరకు నిరంతరం పోరాడారని కొనియాడారు. కేంద్ర మంత్రిగా, దేశ ఉప ప్రధానిగా విశిష్ట సేవలందించిన ఆయన, వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవానికి బలమైన పునాది వేసి దేశ ఆహార భద్రత సాధనలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. అలాగే 1971 భారత--పాక్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా సమర్థ నాయకత్వాన్ని ప్రదర్శించి దేశ విజయానికి విశేషంగా దోహదపడ్డారని పేర్కొన్నారు.

## దాములూరు వంతెన పనులు పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరామ రాజగోల్ తాతయ్య

నందిగామ (చైతన్యరథం): మండలంలోని దాములూరు కూడలి వద్ద నిర్మించిన వంతెనను ప్రభుత్వ విప్ సౌమ్య, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ రాజగోపాల్ పరిశీలించారు. వంతెనకు రెండు వైపులా అప్రోచ్ రహదారులు నిర్మించేందుకు ప్రభుత్వం రూ.7.50 కోట్లు మంజూరు చేసిందని వారు తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రహదారి అభివృద్ధి నిలిచిపోయిందని చెప్పారు. నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆర్ అండ్ బీ శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్యూమరేషన్ ఫారాలు వెంటనే ఇవ్వండి

●ఫారాలు నింపడంలో కూటమి నేతల సహకారం తీసుకోండి

●సర్‌పై ప్రజలు చైతన్యవంతులు కావాలి

●బీఎల్వోలకు పూర్తి సహకారం అందించాలి

●12వ డివిజన్ లో పర్యటించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): బూత్ లెవెల్ అధికారులు మీకు అందించిన ఎన్యూమరేషన్ ఫారాలను తిరిగి అప్పగించారా? ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేయడంలో ఏవైనా సందేహాలు ఉన్నాయా? వెంటనే ఫారాలను బూత్ లెవెల్ అధికారులకు ఇవ్వండి అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ సూచించారు. నియోజకవర్గంలో ఇంటింటి పర్యటనలో భాగంగా సోమవారం స్థానిక 12 డివిజన్‌లో ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. సర్ కార్యక్రమంలో భాగంగా బీఎల్వోలు ఎన్యూమరేషన్ ఫారాలు అందించారా అని అడిగి తెలుసుకున్నారు. కుటుంబీకుల వివరాలను ఓట్లకు మ్యాచ్ అవుతున్నాయో ? లేదో సరి చూసుకోవాలన్నారు. ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసే వెంటనే బీఎల్వోలకు అందించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. సమయం చాలా తక్కువగా ఉన్నందున గుంటూరు తూర్పు నియోజకవర్గ ఓటర్లందరూ వెంటనే స్పందించాలని కోరారు. ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేయడంలో ఏవైనా సందేహాలు ఉంటే కూటమి నాయకుల వద్ద సహకారం తీసుకోవాలని, వారు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. సర్ గడువు చివరి రోజుల్లో ఏవైనా సర్వర్ సమస్యలు తలెత్తితే ఇబ్బందులు ఎదురవుతాయని, కావున ఓటర్లందరూ చైతన్యవంతులై సర్ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. వీటితోపాటు గుంటూరు తూర్పు నియోజకవర్గంలో పింఛన్లు, శానిటేషన్ వంటి అంశాలపై ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ప్రతి సమస్యకూ ప్రణాళికాబద్ధంగా పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే నసీర్ హామీ ఇచ్చారు.

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

● ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం (చైతన్యరథం): భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా కేసరపల్లి హరిజనవాడలో సోమవారం ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్థానిక నాయకులతో కలిసి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పుష్పమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, భారత రాజకీయాల్లో బాబు జగ్జీవన్ రామ్ పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. వెనుకబడిన వర్గం నుంచి వచ్చి అనేక సామాజిక అడ్డంకులను అధిగమించి దేశ ఉప ప్రధానిగా ఎదిగిన ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆనాటి రాజకీయ పరిస్థితుల కారణంగా ఆయన తన పూర్తి నాయకత్వ సామర్థ్యాన్ని చాటుకునే అవకాశం దక్కలేదని, లేకపోతే దేశ ప్రధానిగా సేవలందించే అవకాశం కూడా ఉండేదని పేర్కొన్నారు. చరిత్రలో ఆయనకు కొంత అన్యాయం జరిగినప్పటికీ, దేశానికి అందించిన సేవలు చిరకాలం గుర్తుండిపోతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



సత్తెనపల్లి (చైతన్యరథం): పట్టణంలోని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్త్రీ శక్తి పథకం సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా స్వచ్ఛ సత్తెనపల్లిలో భాగంగా బస్ డిపో నందు మొక్కలు నాటే కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ జాతీయ ఉపాధ్యక్షులు శాసన సభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని ప్రేమించాలని, మొక్కలను వీలైనంత ఎక్కువగా నాటటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, అధిక సంఖ్యలో మొక్కలు నాటాలని తద్వారా అధిక సంఖ్యలో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న ప్రభుత్వ అధికారులు మరియు రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సీఎం చంద్రబాబు మాటే శిరోధార్యం కావాలి

## పొగాకు బయ్యర్లకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్పష్టీకరణ



కందుకూరు (చైతన్యరథం): పామూరురోడ్డులోని 27వ నెంబరు పొగాకు వేలం కేంద్రాన్ని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం సందర్శించి, కొనుగోళ్లు పరిశీలించారు. వలేటివారిపాలెం నుంచి 500కు పైగా బేళ్లు రాగా, దాదాపు

గంటన్నరసేపు వేలాన్ని గమనించారు. 160 నుంచి 200 రూపాయల లోపే ఎక్కువగా కొనుగోళ్లు జరుపుతున్నట్లు ఎమ్మెల్యే గుర్తించారు. అనంతరం రీజనల్ మేనేజర్ ప్రసాదురావు, వేలంకేంద్రం సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, వ్యాపార ప్రతినిధులు, రైతు నాయకులతో ఎమ్మెల్యే నాగేశ్వరరావు సమావేశమయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వారం క్రితం స్వయంగా ముఖ్యమంత్రి గారు పొగాకు కంపెనీ ప్రతినిధులతో సమావేశమైనప్పుడు, కిలో పొగాకు 200 లోపు తగ్గకుండా కొనాలని, నో బిడ్స్ ఉండకూడదని ఆదేశించారు. కానీ ఇక్కడ చూస్తే ధరలు దారుణంగా తగ్గించి కొనుగోలు చేస్తున్నారు. నాణ్యమైన పొగాకు తీసుకువస్తున్నా 160 నుంచి 180 మధ్యనే కొంటున్నారని పేర్కొన్నారు. ఎప్పుడూ సగం పొగాకు కొనే ఐటీసీ, జీపీఐ కంపెనీలు కూడా 200 రూపాయలకు మించి కొనడం లేదన్నారు. వారిని చూసి మిగతా కంపెనీలు మరీ తక్కువకు కొనుగోళ్లు చేస్తున్నారన్నారు. ఇలాగైతే చాలా కష్టమని రైతుల్లో ఓపిక తగ్గిపోతోందని హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించినట్లుగా కొనుగోళ్లు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. రైతుల ఆవేదనను వ్యాపారులు అర్థం చేసుకోవాలన్నారు. బోర్డు నిర్దేశించిన 140 మిలియన్ కిలోల పొగాకుకు, ముందుగా అనుకున్న ప్రకారం గిట్టుబాటు ధర ఇవ్వాల్సిందేనన్నారు. సరైన రేట్లు లేని కారణంగా 1999లో పొగాకు పంటకు క్రాప్ హాలిడే ప్రకటించారన్నారు. మరోసారి అలాంటి పరిస్థితి రానివ్వద్దు. పొగాకు రైతులను ఆదుకోవాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. త్వరలో మరోసారి ప్రతినిధులతో సమావేశం జరుగుతుందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర లభించేలా వ్యాపారులపై ఒత్తిడి తెస్తున్నామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు మీడియాతో చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జేడి శ్రీనివాసరావు, ఏడి రహీం, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, రైతు సంఘం నాయకుడు తాటికొండ రమణయ్య, నియోజవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, వలేటివారిపాలెం మండల తెలుగు రైతు అధ్యక్షుడు కృష్ణారెడ్డి, రైతు నాయకులు వలేటి నరసింహం, మన్నం కృష్ణ, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర ముస్లిం మైనారిటీ కమిటీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, క్లస్టర్ ఇంచార్జ్ వడ్డేళ్ల రవిచంద్ర, అత్తంటి శ్రీహరినాయుడు తదితరులు పాల్గొన్నారు.



కనిగిరి పట్టణంలోని ఆర్‌డీవో కార్యాలయ ప్రాంగణంలో బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి కనిగిరి శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# అర్హులందరికీ ఓటు హక్కు ఉండాలి

## ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పిలుపు

ఒంగోలు (చైతన్యరథం):: ఓటర్ల సమగ్ర జాబితా సవరణ విషయంలో నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు అన్నారు. ఒంగోలు నగరంలోని గుంటూరు రోడ్డు లోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం లోని క్లస్టర్ 2,8,9,10 లోని ఇంచార్జిలతో, డివిజన్ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్దన్ వారిని ఉద్దేశించి మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేవిధంగా చూడాలి అన్నారు. మృతులు, డబుల్ ఎంట్రీలు, బోగస్ ఓటర్లు ఉంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలన్ని తెలియజేసారు. జూలై 14వ తేదీ లోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉన్నందున డివిజన్లలోని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు బండారు మదన్, క్లస్టర్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

## టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

నెల్లూరు రూరల్ (చైతన్యరథం): నియోజకవర్గం పరిధిలోని 30వ డివిజన్ కొత్తూరు రాజీవ్ స్వగృహ సుమవల్లి టౌన్షిప్‌లో 2 కోట్ల 80 లక్షల రూపాయలతో కాంపౌండ్ వాల్, పంపులు, మోటార్లు ఈ.ఎల్.ఎస్.ఆర్. 500 కి.లీ. కెపాసిటీ వాటర్ ట్యాంక్ పనులకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 30వ డివిజన్ అభివృద్ధికి 10 కోట్ల రూపాయల నిధులు కేటాయించామని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ లో 851 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఎప్పుడు ఏ సమస్య వచ్చినా ఎల్లప్పుడూ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం అందుబాటులో ఉంటుందన్నారు. ఇంత మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి మీ అందరి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలన్నారు. పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మన్నేపల్లి రఘు, కో క్లస్టర్ ఇంచార్జ్ పల్నాటి మస్తాన్ నాయుడు,30వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు అత్తివరపు యానాదయ్య, టీడీపీ నాయకులు బత్తల కృష్ణ, జమీర్, ఓబుల్ రాజు, కూకటి వేణు, విగ్నేశ్వర రావు, సురేష్, ఆఫీస్, అహ్మద్, ఖాదర్ బాషా, రాకేష్, రాజేష్, శ్రీధర్ రెడ్డి, జిలాని, విక్రమ్, మురళి నాయుడు, శివ, అబీద సుల్తానా, నాగమణి, ప్రభావతి, వెంకటలక్ష్మి,జనసేన నాయకులు కరిమ్,బిజెపి నాయకులు సుబ్బారావు స్థానిక ప్రజలు పాల్గొనారు.

# సంక్షేమాభివృద్ధికి కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత

## ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల




గిద్దలూరు (చైతన్యరథం): పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి" ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ, పట్టణ ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యేకి తెలిపారు అందులో కొన్ని సమస్యలను అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించగా, మిగిలిన సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దూర ప్రాంతాల వారిని ఉద్దేశించి వారి వద్దకే అధికారులు వచ్చి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు అన్ని విధాలుగా సహకారం అందించేందుకు కట్టుబడి ఉన్నారన్నారు. "ప్రజల వద్దకే పాలన" అనే ఉద్దేశంతో నియోజకవర్గ స్థాయిలో ప్రజాదర్బార్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి ప్రజా సంక్షేమంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని అర్జీలు అందించారు.

# కడప ఉక్కుతో మారనున్న రాయలసీమ రూపు రేఖలు

## ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆశాభావం



ఎమ్మిగనూరు (చైతన్యరథం): ముందుగా, దళితుల ఆశాజ్యోతి, స్వాతంత్ర్య సమర యోధుడు, భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ గారి 40 వ వర్థంతిని నివాళులు అర్పించారు. అనంతరం రాయలసీమ అభివృద్ధికి మైలురాయిగా నిలిచే కడప జిల్లా జమ్మలమడుగు ఉక్కు పరిశ్రమ నిర్మాణ పనులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జేఎస్‌డబ్ల్యూ సంస్థతో కలిసి పునఃప్రారంభించడం హర్షణీయమని ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ గత ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మూడు సార్లు శంకుస్థాపనలు చేసినప్పటికీ, పరిశ్రమ నిర్మాణంలో అంగుళం కూడా పురోగతి సాధించలేదని విమర్శించారు. కడప ఉక్కు పేరుతో ప్రజలను మభ్యపెట్టి, వైఎస్ కుటుంబం రాజకీయ లబ్ధి పొందేందుకు మాత్రమే ప్రయత్నించిందని ఆరోపించారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును కార్యరూపంలోకి తీసుకువచ్చేందుకు అవసరమైన అన్ని మౌలిక వసతులను యుద్ధప్రాతిపదికన కల్పిస్తోందని తెలిపారు. మైలవరం డ్యాం నుంచి 2 టీఎంసీల నీటి కేటాయింపు, రూ.40 కోట్లతో నాలుగు లైన్ల యాక్సెస్ రోడ్డు నిర్మాణం, ముద్దనూరు నుంచి రైల్వే లైన్ అనుసంధానం, 268 మెగావాట్ల సబ్‌స్టేషన్ ఏర్పాటు, రాష్ట్ర బడ్జెట్‌లో రూ.25 కోట్ల కేటాయింపు వంటి చర్యలు చేపట్టినట్లు వివరించారు. స్టీల్ ప్లాంట్ కోసం 1,100 ఎకరాలు, టౌన్‌షిప్ కోసం 200 ఎకరాలను ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. అదేవిధంగా, పర్యావరణహిత 'గ్రీన్ స్టీల్' ఉత్పత్తి లక్ష్యంగా మరో 2,000 ఎకరాలను కేటాయించడం జరిగిందన్నారు. సుమారు రూ.16,350 కోట్ల పెట్టుబడులతో రెండు దశల్లో నిర్మితమయ్యే ఈ ప్రాజెక్టును 2028 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఈ పరిశ్రమ ద్వారా రాయలసీమలో పారిశ్రామికాభివృద్ధికి కొత్త ఊపు రావడంతో పాటు వేలాది మంది యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే వైసీపీ క్రెడిట్ చోరీ, రాజధాని మావిగన్, ఇతర అంశాలపై జగన్మోహన్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలను ఎమ్మెల్యే తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కర్ణి కార్పొరేషన్ చైర్మన్ మిన్నప్ప, బీసీ కార్పొరేషన్ సభ్యుడు నాగేశ్వర్ రావు, ఏపీ మాల వెల్ఫేర్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ సభ్యులు పోతురాజు రవికుమార్, ఏఎంసీ చైర్మన్, మండల పట్టణ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నసన కోట జీజేసీలో ప్రవేశాలు ప్రారంభం



రాప్తాడు (చైతన్యరథం): పరిటాల రవీంద్ర పరితపించిన విధంగా, అత్యంత వెనుకబడిన రామగిరి ప్రాంతంలో విద్యార్థినులు, వారి తల్లిదండ్రుల కల సాకారమైంది. నసనకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్య ప్రారంభించాలని దశాబ్ధ కాలంగా ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రయత్నిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం ఇక్కడ ఇంటర్మీడియట్ కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఎంపీసీ, బైపీసీ కోర్సులు మంజూరైన సందర్భంగా 10వ తరగతిలో 450మార్కులకు పైగా వచ్చిన విద్యార్థినిలు అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. రిజర్వేషన్ ప్రకారం అప్లికేషన్లను పరిశీలించి, ఎంపికైన విద్యార్థినిలకు అడ్మిషన్ పత్రాలను అందజేశారు. ముందుగా వాటిని శ్రీ తిరుమల దేవర వెంకటేశ్వర స్వామి వారి పాదాల చెంత ఉంచి పూజలు చేశారు. అనంతరం కీర్తిశేషులు పరిటాల రవీంద్ర ఆశీస్సులు తీసుకొని కళాశాలలో సీట్లు వచ్చిన వారికి అడ్మిషన్ పత్రాలను అందజేశారు. మొదటి బ్యాచ్ విద్యార్థులుగా మీకు జీవితంలో ఎప్పటికీ గుర్తిండిపోతుందన్నారు. వెనుకబడిన ఈ ప్రాంతంలో విద్యార్థినిల కోసం జూనియర్ కళాశాల ఉండాలని అప్పట్లో పరిటాల రవీంద్ర పరితపించే వారని.. ఆయన కల ఈ రోజు సాకారమైందన్నారు. కళాశాలకు అనుమతి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బీసీ సంక్షేమశాఖ మంత్రి సవితకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



# ఆదరణ చూసి ఓర్వలేక ఆరోపణలు

## వైకాపా విమర్శలపై మంత్రి నారాయణ ఆగ్రహం

నెల్లూరు (చైతన్యరథం): ప్రభుత్వ పాఠశాలలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేని వైకాపా నేతలు అవాకులు చెవాకులు పేలుతున్నారని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నెల్లూరులోని 14వ డివిజన్ లోని మల్లెల సంజీవయ్య స్కూల్, ఏసీ నగర్ మున్సిపల్ ప్రైమరీ పాఠశాలలను సోమవారం పరిశీలించారు. విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్షాల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నాయకులమనిపించుకోవడానికి, లైవ్‌లో ఉండాలనే తాపత్రయంతోనే అనవసర విమర్శలు చేస్తున్నారని, ఇలాంటి తీరుతో ప్రజల దృష్టిలో వారే చెడ్డ అవుతారని హెచ్చరించారు..గత ప్రభుత్వ హయాంలో అడ్మిషన్లు లేక సున్నా స్థాయికి పడిపోయిన ప్రభుత్వ పాఠశాలలను తాము బ్రహ్మాండంగా డెవలప్ చేస్తుంటే విమర్శలు చేయటం హాస్యాస్పదమన్నారు. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో నిర్మించిన విఆర్ స్కూల్ పై కూడా కొందరు అనవసరంగా కామెంట్లు చేశారని ఆయన గుర్తుచేశారు. 1000 మంది కెపాసిటీ ఉన్న ఆ స్కూల్‌కు 2000 అడ్మిషన్లు వచ్చాయంటేనే ప్రజలు ఎటువైపు ఉన్నారో అర్థమవుతోందని, ప్రజలేమీ అమాయకులు కాదన్నారు. అధికారంలో లేని ప్రజాప్రతినిధులు వచ్చి తాము చేస్తున్న పనులను చూడవచ్చని, మంచి సలహాలు ఇస్తే కచ్చితంగా స్వీకరిస్తామని చెప్పారు. అంతేకానీ కేవలం తాము నాయకులమనిపించుకోవడానికి, టీవీల్లో కనిపించడానికి మాట్లాడితే ప్రజల దృష్టిలో పలచనవుతారని హితవు పలికారు. ప్రభుత్వ ప్రాధాన్యతల్లో విద్యావ్యవస్థ అత్యంత కీలకమైనదని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి పర్యవేక్షణ సూచనల మేరకు నెల్లూరులోని పలు పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు. ప్రస్తుతం తాము తనిఖీ చేసిన పాఠశాలల్లో విద్యార్థుల డిమాండ్ విపరీతంగా పెరిగిందని.. ఒక సెక్షన్‌కు 40 మంది ఉండాల్సి ఉండగా, 120 నుండి 150 మంది వరకు కూర్చోవాల్సి వస్తోందన్నారు. ఈ సమస్యను అధిగమించడానికి దాతల సహకారంతో ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయని.. ఇటీవల 6 అసంపూర్తి గదులను పూర్తి చేయడంతో పాటు, మరో 28 గదుల నిర్మాణం శరవేగంగా జరుగుతోందని వివరించారు. విఆర్ స్కూల్ తరహాలోనే ఇక్కడ కూడా కేవలం క్లాస్ రూమ్‌లే కాకుండా.. కంప్యూటర్, రోబోటిక్స్, టింకరింగ్ ల్యాబ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, మ్యాథ్స్, సోషల్, ఇంగ్లీష్ ల్యాబ్స్, మ్యూజిక్ రూమ్స్ మరియు లైబ్రరీ వంటి దాదాపు 18 రకాల అదనపు యాక్టివిటీ గదులను అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ప్రతి స్కూల్లోనూ అంగన్‌వాడీ నర్సరీ, ప్రీ1, ప్రీ2 లతో పాటు 1 నుండి 10వ తరగతి వరకు, భవిష్యత్తులో 11, 12 తరగతులు కూడా వచ్చేలా మొత్తం 36 గదులతో కూడిన అత్యాధునిక డిజైన్ సిద్ధం చేశామన్నారు. .ఈ కార్యక్రమంలో కమీషన్ నందన్, ఇజుూ బాలాజీ రావు, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కార్పొరేటర్ కర్తం ప్రతాప్ కుమార్ రెడ్డి, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్, అంచూరి శ్రీనివాసులు ,నారాయణ విద్యాసమస్థల జీఎం విమిత్ స్థానిక టీడీపీ ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామలింగేశ్వరుని బ్రహ్మోత్సవాలు

## 'వీపీఆర్ అమృతధార' నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభంలో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



కోవూరు (చైతన్యరథం): రామతీర్థంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో జరుగనున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అమృతధార మినరల్ వాటర్ ప్లాంట్‌ను కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి నూతన కార్యాలయాన్ని కూడా ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ, శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పది రోజుల పాటు వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆలయంలో భక్తుల కోసం మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా, ఆ విజ్ఞప్తికి స్పందించిన నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వెంటనే వాటర్ ప్లాంట్‌ను మంజూరు చేశారని పేర్కొన్నారు. అమృతధార ద్వారా 2016 నుంచే ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించే లక్ష్యంతో వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి, వాటి నిర్వహణ బాధ్యతలను కూడా ఫౌండేషన్ చేపడుతోందన్నారు. ఇప్పటివరకు నెల్లూరు జిల్లాలో 200కు పైగా వాటర్ ప్లాంట్లను అందుబాటులోకి తీసుకువచ్చామని, కోవూరు నియోజకవర్గంలోనే 30కు పైగా ప్లాంట్లు విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. స్వామివారి సన్నిధిలో ఈ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించడం వీపీఆర్ ఫౌండేషన్‌కు అదృష్టంగా భావిస్తున్నామని, భవిష్యత్తులో కూడా అవసరమైన ప్రాంతాల్లో మరిన్ని వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రజా సేవలో భాగంగా తమ ఫౌండేషన్ చేపడుతున్న నేత్ర సేవలు విశేష స్పందన పొందుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఇటీవల విడవలూరు మండలంలో నేత్ర సేవలు విజయవంతంగా పూర్తయ్యాయని చెప్పారు. ప్రస్తుతం పోతిరెడ్డిపాళెంలో నేత్ర మొబైల్ బస్సు సేవలు అందిస్తున్నాయని, ఇది ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కలల ప్రాజెక్టు అని పేర్కొన్నారు. ప్రజలు కంటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా నేత్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఫౌండేషన్ తరఫున సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్న సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు. రాజకీయాల్లోకి రాకముందు నుంచే ప్రజా సేవ చేస్తున్నామని, రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత కూడా అదే సేవా స్ఫూర్తితో కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని, భవిష్యత్తులో కూడా ఈ సేవలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. రామతీర్థం కోనేరు చుట్టూ రోడ్ల అభివృద్ధికి జడ్పీటీసీ సభ్యుడు లక్ష్మన్న తన నిధుల నుంచి రూ.20 లక్షలు మంజూరు చేశారని ఎమ్మెల్యే గారు తెలిపారు. బ్రహ్మోత్సవాల దృష్ట్యా ముందుగా సింగిల్ లేయర్ రోడ్డును పూర్తి చేసి భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉత్సవాలు ముగిసిన అనంతరం రెండు వైపులా శాశ్వత సిమెంట్ రోడ్లు నిర్మించేలా చర్యలు చేపడతామని చెప్పారు. బ్రహ్మోత్సవాల నిర్వహణలో సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాదాయ శాఖ అధికారులు, ఈవో, ట్రస్టు బోర్డు ఛైర్మన్, సభ్యులు, స్థానిక నాయకులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు. ఇప్పటికే నిర్వహించిన సమీక్ష సమావేశంలో భక్తుల సౌకర్యాలపై చర్చించామని తెలిపారు. శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరగాలని, స్వామివారి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తుమ్మల లక్ష్మయ్య, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఏటూరి హరిరెడ్డి, మండల కోఆర్డినేటర్ అడపాల శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ డైరెక్టర్ రావెళ్ల వీరేంద్రనాయుడు, క్లస్టర్-8 ఇన్‌ఛార్జి చెముకుల శ్రీనివాసులు, క్లస్టర్-9 ఇన్‌ఛార్జి కొమ్మి శ్రీధర్, మత్స్యకార సంఘం నాయకుడు ఆవుల వాసు పాల్గొన్నారు.

# విదేశీ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా...

# నలుగురు ప్రముఖులకు కీలక బాధ్యతలు

## అమెరికా, యూకే దేశాల ప్రతినిధులుగా నియామకం









అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రజాప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా అంతర్జాతీయ స్థాయిలో వివిధ ప్రాంతాలకు ప్రత్యేక ప్రతినిధులు, ప్రిన్సిపల్ లైజన్ అధికారిని నియమిస్తూ ప్రభుత్వం అధికారికంగా జీవో విడుదల చేసింది. ఉత్తర అమెరికా (నార్త్ అమెరికా) ప్రిన్సిపల్ లైజన్ అధికారి (ఇన్వెస్ట్‌మెంట్)గా సతీష్ మండువను నియమించారు. అమెరికాలోని పారిశ్రామిక వేత్తలు, ప్రవాసాంధ్రులతో మాట్లాడి రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంలో సతీష్ సంధానకర్తగా వ్యవహరించనున్నారు. మిడిల్ ఈస్ట్, ఫార్ ఈస్ట్ దేశాల స్పెషల్ రెప్రజెంటేటివ్‌గా రాధాకృష్ణ రావికి బాధ్యతలు అప్పగించారు. ఇప్పటివరకు ఆయన ఎన్ఆర్ఐ టీడీపీ గల్ఫ్ కో ఆర్డినేటర్‌గా వ్యవహరించారు. యూరప్ దేశాల ప్రత్యేక ప్రతినిధిగా జయకుమార్ గుంటుపల్లి (యూకే) నియమితులయ్యారు. దశాబ్దాలుగా యూరప్, యూకే పరిధిలో తెలుగు సంఘాల అభివృద్ధికి, ప్రవాసాంధ్రుల సంక్షేమానికి జయకుమార్ కృషి చేశారు. సమర్థుడైన నాయకుడిగా అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు ఉన్న ఆయన యూరప్ దేశాల నుంచి ఏపీకి భారీ పెట్టుబడులు, అత్యాధునిక సాంకేతికతను తీసుకు రావడంలో కీలకపాత్ర పోషిస్తారని పారిశ్రామిక వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. వీరితో పాటు ప్రపంచంలోని మిగిలిన దేశాల (రెస్ట్ ఆఫ్ ద వరల్డ్) వ్యవహారాలు, పెట్టుబడుల సమన్వయం కోసం శ్రీనివాస్ పల్లపోతు (ఆస్ట్రేలియా)కు ప్రత్యేక ప్రతినిధిగా బాధ్యతలు అప్పగించారు.

# ఘనంగా అమెరికా స్వాతంత్ర్య వేడుకలు

◆ మహాత్మాగాంధీ మెమోరియల్‌లో కార్యక్రమం

◆ ముఖ్యఅతిథులుగా ఇర్వింగ్ మేయర్, టెక్సాస్ రాష్ట్ర ప్రతినిధి





AMERICA 250

డల్లాస్, టెక్సాస్: మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ ఆధ్వర్యంలో డాలస్ పరిసర ప్రాంతమైన ఇర్వింగ్ నగరంలో ఉన్న అమెరికాలోనే అతి పెద్దదైన మహాత్మాగాంధీ మెమోరియల్ వద్ద అమెరికా 250వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన ఇర్వింగ్ నగర మేయర్ యాల్ ఐపంటా మాట్లాడుతూ అమెరికా జనజీవన ప్రవంతిలో భాగం అవుతూ ఇర్వింగ్ నగర ప్రగతికి తోడ్పడుతున్న ప్రవాస భారతీయులకు కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో కెల్లా ప్రతిష్టాత్మకమైన గాంధీ స్మారకం ఇర్వింగ్ నగరంలో ఏర్పాటు చేసినందుకు అభినందిస్తూ చెబుతూ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

### ప్రవాస భారతీయుల భాగస్వామ్యం

ప్రత్యేక అతిథిగా హాజరైన టెక్సాస్ రాష్ట్ర ప్రతినిధి మ్యాబ్ షాహీన్ తన సందేశంలో ఎన్నో దశాబ్దాలుగా టెక్సాస్ రాష్ట్రంలో స్థిరపడిన ప్రవాస భారతీయులు టెక్నాలజీ, విద్య, వైద్య రంగాలలో తమ ప్రతిభను చూపుతూ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి తద్వారా అమెరికా జీడీపీ ఎదుగుదలలో భాగస్వాములవడం అభినందనీయమని ప్రశంసించారు. 50 మందికి పైగా "స్వర స్వాతి సింగింగ్ గ్రూప్" చిన్నారులు అమెరికా జాతీయగీతంతో సహా అనేక అమెరికా దేశభక్తి గీతాలు ఆలపించడం ఆనందంగా ఉందని, ఈ దేశ భవిష్యత్ ఈ యువత చేతిలోనే ఉందని శుభాకాంక్షలు తెలిపారు.

### చారిత్రక ఘట్టం: తోటకూర ప్రసాద్

మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన ప్రజాస్వామ్య దేశాలలో ఒకటైన అమెరికా స్వాతంత్ర్యానికి 250 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం ఒక చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు. ఈ రెండున్నర శతాబ్దాల ప్రయాణంలో అమెరికా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది. తమ కలలను సాకారం చేసుకునేందుకు ప్రపంచంలోని అనేక దేశాల నుంచి వచ్చిన ప్రజలు వారితో పాటు తీసుకువచ్చిన తమ భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలు, ప్రతిభతో ఈ దేశాన్ని మరింత సుసంపన్నం చేశారు. భారతీయ మూలాలున్న అమెరికన్లకు విద్య, ఉపాధి, వ్యాపారం, శాస్త్ర సాంకేతిక రంగాలు, వైద్యం, ప్రజాసేవ ఇలా ప్రతి రంగంలోనూ ఎదగడానికి ఈ దేశం విశాలమైన అవకాశాలు కల్పించిందని కృతజ్ఞతలు తెలిపారు. మన భారతీయ సంస్కృతిని, విలువలను కాపాడుకుంటూ మనం అమెరికా సమాజంలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం మనకు హక్కులను మాత్రమే ఇవ్వదు.. బాధ్యతలను కూడా గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. మనకు లభించిన స్వేచ్ఛను గౌరవించి నిజాయితీగా పనిచేస్తూ మానవత్వాన్ని పెంపొందించాలని కోరారు. విభేదాలకంటే ఐక్యత ను, స్వార్థం కంటే సేవాభావాన్ని, ద్వేషం కంటే ప్రేమను ఎంచుకుని ముందుకు సాగాలని సూచించారు.



### కార్యక్రమం విజయవంతం

మహాత్మాగాంధీ మెమోరియల్ బోర్డ్ సభ్యులు రావు కల్వల, తయాబ్ కుండావాలా, మహేంద్రరావు, రాజేంద్ర వంకావాలా, రాంకీ చేబ్రోలు, దీపక్ కార్ధా, అనంత మల్లవరపు, ముర్తుజా భాయ్, సోవిజ్ సింగ్, కలై కృష్ణమూర్తితో సహా అనేక సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అమెరికా 250వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం ప్రత్యేక గీతాలతో పిల్లకు తర్ఫీదు ఇచ్చి 50 మందికి పైగా చిన్న పిల్లలతో దేశభక్తి గీతాలను పాడించారు. ఇందుకు సహకరించిన స్వర స్వాతి సింగింగ్ గ్రూప్ అధినేత స్వాతి కుప్పిలికి, సహకరించిన పిల్లల తల్లిదండ్రులు, ముఖ్యఅతిథిగా హాజరైన ఇర్వింగ్ మేయర్ యాల్ ఐపంటా, ప్రత్యేక అతిథి టెక్సాస్ రాష్ట్ర ప్రతినిధి మ్యాట్ షాహీన్‌కు రావు కల్వల కృతజ్ఞతలు తెలిపారు.





## చంపత్ రాయ్ రాజీనామా ఆమోదం

### - అయోధ్య విరాళాల చోరీ కేసు

అయోధ్య రామమందిర విరాళాల చోరీ కేసులో నైతిక బాధ్యత వహిస్తూ శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ రాజీనామాను సోమవారం ట్రస్టు బోర్డు ఆమోదించింది. ట్రస్టు బోర్డు సమావేశంలో రామమందిర నిర్వహణకు సంబంధించి భవిష్యత్తులో తీసుకునే చర్యలు, నూతన పరిపాలన వ్యవస్థ ఏర్పాటు వంటి వాటి గురించి కూడా చర్చించినట్లు ట్రస్ట్ వెల్లడించింది. మరోవైపు కొత్త ప్రధాన కార్యదర్శిగా విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ)కి చెందిన సీనియర్ నేత బజరంగ్ బాగ్రాను నియమిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం బాగ్రా విశ్వహిందూ పరిషత్ ఇంటర్నేషనల్ జనరల్ సెక్రటరీగా ఉన్నారు. చార్టెడ్ అకౌంటెంట్ అయిన ఆయన గతంలో ప్రభుత్వ రంగ సంస్థ నాల్కోకు కూడా నేతృత్వం వహించారు. ఆర్థిక రంగం, పరిపాలనలో ఆయనకు ఉన్న అనుభవం ట్రస్టు నిర్వహణకు విశేషంగా ఉపయోగపడుతుందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. పరిపాలన, ఆర్థిక అంశాలపై మంచి పట్టున్న వారిని రంగంలోకి దింపే ప్రయత్నంలో బాగ్రాకు ఈ బాధ్యతలు దక్కినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. చంపత్ రాయ్ జనరల్ సెక్రటరీ పదవి నుంచి తప్పుకున్నప్పటికీ ట్రస్టీగా కొనసాగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. విరాళాల చోరీ ఉదంతం వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో చంపత్ రాయ్‌తో పాటు అనిల్ మిశ్రా అనే ట్రస్టీ కూడా యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు తమ రాజీనామాలు సమర్పించారు. ఈ కేసుపై ప్రస్తుతం సిట్ దర్యాప్తు జరుపుతున్న విషయం తెలిసిందే.

## పహల్గాం దాడి సూత్రధారి హఫీజ్ సయీద్

### - అనుబంధ ఛార్జిషీట్‌లో ఎన్ఐఏ

పహల్గాం ఉగ్రదాడికి సంబంధించిన దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఘటనలో లష్కరే తోయిబా వ్యవస్థాపకుడు హఫీజ్ సయీద్‌ను సూత్రధారిగా పేర్కొంటూ జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) సోమవారం అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ దాడికి ఉగ్రవాదులను ఆదేశించడం దగ్గర్నుంచి..



కుట్రకు ప్రణాళిక రూపొందించడం, దాన్ని అమలు చేసేలా సయీద్ ఎప్పటికప్పుడు సమీక్షించినట్లు ఆధారాలున్నాయని ఎన్ఐఏ పేర్కొంది. పహల్గాం ఉగ్రదాడి కేసులో ఇప్పటికే 1597 పేజీల ఛార్జిషీట్‌ను కోర్టుకు ఎన్ఐఏ సమర్పించింది. దీనికి అనుబంధంగా సోమవారం మరోసారి అభియోగపత్రాలను దాఖలు చేసింది. ఇందులో సీమాంతర ఉగ్రవాదం, హఫీజ్ సయీద్ పాత్ర, ఉగ్రవాదులకు పాక్ అండ వంటి అంశాలను పొందుపర్చింది. గతేడాది డిసెంబరు 15న దాఖలైన తొలి ఛార్జిషీట్లో పాకిస్థానీ హ్యాండ్లర్ సాజిద్ పాటు, 2025 జులైలో జరిగిన ఆపరేషన్ మహాదేవ్ లో భద్రతా బలగాలు హతమార్చిన ముగ్గురు ఉగ్రవాదులు, అరెస్టయిన ఇద్దరిని నిందితులుగా ఎన్ఐఏ పేర్కొంది. దాడిలో లష్కరే తోయిబా, దాని అనుబంధ సంస్థ అయిన టీఆర్ఎఫ్ సంస్థల పాత్ర గురించి అభియోగపత్రంలో చేర్చింది. జమ్మూకశ్మీర్లోని పహల్గాంలో ఏప్రిల్ 22, 2025న జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మృతి చెందిన విషయం తెలిసిందే.

# ఇండోనేషియాలో ప్రధాని మోదీకి అరుదైన స్వాగతం





ప్రధాని నరేంద్ర మోదీ మూడు దేశాల పర్యటనకు బయలుదేరారు. ఈ నెల 11 వరకు ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌ల్లో మోదీ పర్యటించనున్నారు. జులై 6 నుంచి 8 వరకు ఇండోనేషియాలో పర్యటించనున్న ప్రధాని.. బ్రహ్మోస్ క్షిపణి కొనుగోలు ఒప్పందంపై చర్చలు జరపనున్నారు. ఇండో పసిఫిక్ రీజియన్‌లో వ్యూహాత్మక సమన్వయంపై ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. తొలుత ఇండోనేసియాలో దిగిన ప్రధాని మోదీకి సోమవారం అరుదైన గౌరవం లభించింది. మోదీని ఆ దేశం ప్రత్యేకంగా స్వాగతించింది. ఆయన ప్రయాణిస్తున్న విమానం జకారా గగతనలంలోకి ప్రవేశించగానే.. ఆ దేశ వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానాలు ఎస్కార్ట్ వచ్చాయి. ప్రధాని మోదీ విమానాశ్రయానికి చేరుకోగానే ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో స్వాగతం పలికారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ సోషల్ మీడియాలో పంచుకున్నారు. తాను జకార్తా చేరుకున్నానని.. ప్రబోవో సుబియాంతో స్వాగతం పలికిన తీరు తనను ఎంతగానో కదిలించిందని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో ఇరు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని మరింత పెంచే లక్ష్యంతో ముందుకు వెళ్తామన్నారు. ఇండోనేసియాలో పర్యటన ముగిసిన అనంతరం ప్రధాని మోదీ జులై 8న ఆస్ట్రేలియా చేరుకుంటారు. జులై 9న అక్కడ జరిగే 'మెల్బోర్న్ మీట్స్ మోదీ' కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడి నుంచి న్యూజిలాండ్‌కు వెళ్లనున్నారు.

2016 తర్వాత మోదీ ఇండోనేషియాకు వెళ్లడం ఇదే మొదటిసారి. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత్, ఇండోనేసియా మరింత సన్నిహితంగా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రాంతంలో మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితులు, సముద్ర భద్రతపై పెరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో మోదీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఇండోనేసియా ప్రస్తుత అధ్యక్షుడు సుబియాంతో గత సంవత్సరం భారత్‌లో పర్యటించారు. ఢిల్లీలో గణతంత్ర దినోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

### కొండచరియలు విరిగిపడి

# ఇద్దరు మృతి, ఒకరు గల్లంతు

### - మహారాష్ట్రను కుదిపేస్తున్న భారీ వర్షాలు





భారీ వర్షాలు మహారాష్ట్రను కుదిపేస్తున్నాయి. ముంబై, పుణె, థానే, రాయగడ్ ప్రాంతాలు వానలకు అతలాకుతలం అవుతున్నాయి. భారీ వర్షాలకు సోమవారం తెల్లవారుజామున కొండచరియలు విరిగిపడి ఇద్దరు ప్రాణాలు కోల్పోగా.. ఒకరు గల్లంతయ్యారు. ఎడతెరిపి లేని వానలతో పుణె జిల్లా మావల్ తహసీల్‌లోని పటాన్‌లో తెల్లవారుజామున 4:25 గంటలకు పలు ఇళ్లపై కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ప్రమాదంలో సుమారు 30 నుంచి 35 మంది గ్రామస్థులు శిథిలాల కింద చిక్కుకుపోయారు. బాధితుల్లో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మరణించగా, మరొకరు గల్లంతయ్యారు. బాధితులను నందు టికోన్ (60), మౌలి టికోన్ (30), అనితా టికోన్ (55)గా పోలీసులు గుర్తించారు. సమాచారం అందుకున్న జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్‌డీఆర్ఎఫ్) ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టింది. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. రాష్ట్రంలో వర్షాల కారణంగా ఇప్పటివరకు 10 మంది ప్రాణాలు కోల్పోగా.. వారిలో ఒక్క ముంబైలోనే 8 మంది వివిధ ఘటనల్లో మృతిచెందారు. మరోవైపు, ఈ ఘటనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ స్పందించారు. కొండచరియలు విరిగిపడ్డాయని, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని సీఎం తెలిపారు. ఈ ఘటనతో ముంబై-పుణె ఎక్స్‌ప్రెస్‌వే, పాత ముంబై-పుణె హైవేపై భారీగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడిందని ఆయన వెల్లడించారు. సుమారు 100 టన్నుల శిథిలాలు ఒక్కసారిగా ముంబై-పుణె ఎక్స్‌ప్రెస్‌వేపై పడ్డాయని పేర్కొన్నారు. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని.. ఎక్స్‌ప్రెస్‌వే పూర్తిస్థాయిలో తెరిచేందుకు యుద్ధప్రాతిపదికన పనులు చేస్తున్నామన్నారు. ఈ వర్షాలతో రోడ్డు మార్గంతో పాటు రైలు నెట్‌వర్క్ కూడా ప్రభావితమైంది. సోమవారం నడవాల్సిన 16 రైళ్లు నిలిచిపోయాయి. అటు విమాన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.


# అంతరిక్షంలోకి దగ్గజ శాస్త్రవేత్తల బొమ్మలు

దేశంలోనే తొలిసారి ప్రైవేట్‌గా అభివృద్ధి చేసిన ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1 తొలి ప్రయోగానికి రంగం సిద్ధమవుతోంది. 'మిషన్ ఆగమన్' పేరిట జులై 12 నుంచి ఆగస్టు 4 మధ్య ఈ ప్రయోగం నిర్వహించనున్నట్లు స్కైరూట్ ఏరోస్పేస్ ఇప్పటికే ప్రకటించింది. తాజాగా దీనికి సంబంధించి ఒక ఆసక్తికర పోస్టును పంచుకుంది. ఈ ప్రయోగంలో భాగంగా భారత దిగ్గజ శాస్త్రవేత్తల బొమ్మలను అంతరిక్షంలోకి పంపించనున్నట్లు వెల్లడించింది. సైన్స్, అంతరిక్ష రంగంలో విశేష కృషి చేసిన సర్ సీవీ రామన్, డాక్టర్ విక్రమ్ సారాభాయ్, మాజీ రాష్ట్రపతి, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ సూక్ష్మరూపాల చిత్రాలను షేర్ చేసింది.

'ఆగమన్' మిషన్ తీసుకెళ్లే పేలోడ్లలో మైక్రోఆర్టిస్ట్ కళాకారుడు అజయ్ కుమార్ 18 క్యారెట్ల బంగారంతో రూపొందించిన చిన్న రాకెట్ ఉంది. దానిపైన నోబెల్ గ్రహీత సర్ సీవీ రామన్, భారత అంతరిక్ష కార్యక్రమ పితామహుడు విక్రమ్ సారాభాయ్, ఏరోస్పేస్ శాస్త్రవేత్త కలామ్ సూక్ష్మ రూపాలను చెక్కారు. అవి ఒక్కొక్కటి బియ్యం గింజ పరిమాణం కంటే చిన్నగా ఉన్నాయి. కాస్మోస్ డైమండ్స్ సంస్థ రూపొందించిన ఆర్ట్‌వర్క్ కాస్మిక్ బ్లూమ్ కూడా ఈ పేలోడ్లలో ఉంది.

2022లో విక్రమ్-ఎస్ ద్వారా భారత తొలి ప్రైవేట్ రాకెట్‌ను విజయవంతంగా అంతరిక్షంలోకి పంపిన స్కైరూట్.. ఇప్పుడు విక్రమ్-1తో దేశపు తొలి ప్రైవేట్ ఆర్బిటల్ ప్రయోగానికి సిద్ధమైంది. ఈ ప్రయోగం విజయవంతమైతే భారత ప్రైవేట్ అంతరిక్ష రంగానికి కొత్త ఊపు లభించడంతో పాటు ప్రపంచ వాణిజ్య ఉపగ్రహ ప్రయోగ మార్కెట్లో దేశానికి మరింత గుర్తింపు రానుంది. తాజా ప్రయోగాన్ని తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం (షార్) లోని ఫస్ట్ లాంచ్ ప్యాడ్ (ఎఫ్ఎల్పీ) నుంచి నిర్వహించనున్నారు. విక్రమ్ సారాభాయ్ పేరు మీదనే ఆర్బిటల్ రాకెట్‌కు విక్రమ్ అని పేరు పెట్టారు. అలాగే 'ఆగమన్' అంటే ఆగమనం అని అర్థం. భారత ప్రైవేట్ అంతరిక్ష రంగం ఆర్బిటల్ ప్రయోగాల యుగంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ మిషన్‌కుఆ పేరు పెట్టారు.



# 9 వరకు గడువు.. తరువాత ఫైనల్ యాక్షన్

## - పాక్ ప్రభుత్వానికి పీఓకే జేఏఏసీ అల్టిమేటం




పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారాయి. పాక్ ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా వేలాది మంది ప్రజలు వీధుల్లోకి రావడంతో ఉద్రిక్తతలు చెలరేగాయి. ఈ సందర్భంగా భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో ఒకరు మరణించగా, 14 మంది గాయపడినట్లు సమాచారం. పీవోకేలో ఆందోళనలకు నాయకత్వం వహిస్తున్న జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ (జేఏఏసీ) నేతలను ఇటీవల అరెస్ట్ చేయడం, సంస్థపై కఠిన చర్యలు తీసుకోవడాన్ని నిరసిస్తూ సోమవారం ప్రజలు పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని, ప్రజాస్వామ్య హక్కులను పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. దద్యాల్–మీర్పూర్ వంతెనపైనా, ముజఫరాబాద్‌లోనూ ఈ నిరసనలు తీవ్ర రూపం దాల్చాయి. నిరసనకారులు భారీ సంఖ్యలో చేరుకోవడంతో పలు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. నిరసనకారులు వెనక్కి తగ్గక పోవడంతో వారిని చెదరగొట్టేందుకు భద్రతా బలగాలు బలప్రయోగానికి దిగినట్లు తెలుస్తోంది. ఈ కాల్పుల్లో ఒకరు ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. నిరసనకారులను అణచివేయడానికి, పీవోకేలోకి వెళ్తున్న నిత్యావసర సరుకులు, ఆహార పదార్థాలు, అత్యవసర మందులను ప్రభుత్వం అడ్డుకుంటోంది.

ఇలాఉంటే తమ డిమాండ్లను నెరవేర్చకపోతే.. ఈ నెల 9న ఫైనల్ యాక్షన్ (తుది పోరాటం) ప్రారంభిస్తామని పాకిస్థాన్ సర్కారుకు జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ అల్టిమేటం ఇచ్చింది. తమ నిరసనల్లో భాగం కావాలని పీఓకే ప్రజలు, ప్రవాస కశ్మీరీలకు పిలుపునిచ్చింది. 9వ తేదీన పీఓకేలో పర్యటించాలని ఇస్లామిక్ కోఆపరేషన్ ఆర్గనైజేషన్, ఐరాస ప్రతినిధులు, అంతర్జాతీయ మీడియా, మానవహక్కుల సంఘాలను ఆహ్వానించింది. ఆ డెడ్‌లైన్ గడువు వరకు క్షమశిక్షణతో వ్యవహరించాలని తన మద్దతుదారులను కోరింది. పాక్ ప్రభుత్వ అణచివేతలు, పౌరుల హత్యలను అంతర్జాతీయ సమాజం గమనించాలని జేఏఏసీ అభ్యర్థించింది. నిరసల్లో భాగంగా ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పించింది. సమాచార వ్యవస్థను పునరుద్ధరించాలని, ఆహారం, మందుల సరఫరాను అడ్డుకోవద్దని, నిర్బంధంలో ఉన్న తమ నాయకులను విడిచిపెట్టాలని, 38 పాయింట్ల ఒప్పందాన్ని అమలు చేయాలని జేఏఏసీ డిమాండ్ చేస్తోంది. ప్రజల డిమాండ్లకు తూటాలతో స్పందిస్తే.. తమకు ఇతర మార్గాలు ఉన్నాయని పాక్ ప్రభుత్వాన్ని మరోసారి హెచ్చరించింది.

భారత్ సహాయం కావాలి..

కాగా.. జేఏఏసీ నేత సర్దార్ అమన్ ఖాన్ మాట్లాడినట్లు ఉన్న ఓ వీడియో ప్రస్తుతం నెట్‌లో వైరల్ అవుతోంది. "మాకు భారత్ సహాయం కావాలి. ఆహారపదార్థాలు, నిత్యావసరాల కొరత ఉంది. మానవతా సాయం అందించండి" అని ఆయన కోరినట్టుగా ఆ వీడియోలో ఉండటం గమనార్హం. నిరసనలను కఠినంగా అణచివేస్తోన్న పాక్.. ఆర్థిక దిగ్బంధనాన్ని విధించిదని అందులో ఆరోపించారు. పరిస్థితులు మరింత దిగజారితే పీఓకే పౌరులు భారత్‌కు వచ్చేందుకు వీలుగా నియంత్రణ రేఖ వెంట సరిహద్దును తెరవాలని అమన్ ఖాన్ విజ్ఞప్తి చేశారు.



అణ్వస్త్ర రహిత ప్రాంతంలో

# చైనా బాలిస్టిక్ క్షిపణి పరీక్ష

## - ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ ఆందోళన

దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలోని అణ్వస్త్ర రహిత మండలంలో అణుశక్తి జలాంతర్గామి నుంచి చైనా దీర్ఘశ్రేణి బాలిస్టిక్ క్షిపణిని సోమవారం పరీక్షించింది. ఈ ప్రయోగం పలు ప్రాంతీయ దేశాల్లో ఆందోళనకు దారితీసింది. దీనిపై ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. అయితే, ఈ ప్రయోగం సైనిక వార్షిక శిక్షణలో భాగమేనని చైనా తెలిపింది. అంతర్జాతీయ చట్టాలు, నిబంధనలకు అనుగుణంగానే నిర్వహించామని, ఏ దేశాన్నీ లేదా లక్ష్యాన్నీ ఉద్దేశించి చేయలేదని పేర్కొంది. అందులో నిజమైన అణు వార్‌హెడ్‌కు బదులుగా డమ్మీ వార్‌హెడ్ ఉపయోగించినట్లు వెల్లడించింది. ఇదే తరహా పరీక్షను రెండేళ్ల కిందట కూడా నిర్వహించినట్లు చైనా తెలిపింది. మరోవైపు, 1986 రారోటోంగా ఒప్పందం ప్రకారం ఈ ప్రాంతంలో అణ్వాయుధ పరీక్షలు, వినియోగం నిషేధించారు. చైనా 1987లో ఈ ఒప్పందానికి మద్దతిచ్చి ఆ ప్రాంతంలో అణ్వాయుధాలను పరీక్షించబోమని, ఒప్పంద దేశాలను అణ్వాయుధాలతో బెదిరించబోమని హామీ ఇచ్చింది. ఇలాంటి కార్యకలాపాలపై తాము చాలా కాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పటికీ.. సమాచారం ఇచ్చిన గంటల వ్యవధిలోనే చైనా ఈ పరీక్ష నిర్వహించిందని న్యూజిలాండ్ విదేశాంగ మంత్రి విన్‌స్టన్ పీటర్స్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రయోగం ప్రాంతీయ స్థిరత్వానికి భంగం కలిగించే చర్య అని ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్ పేర్కొన్నారు.

# కీవ్‌పై విరుచుపడ్డ రష్యా

## - బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో దాడులు

## - 12 మంది మృతి, భవన శిథిలాల కింద వందల మంది

ఉక్రెయిన్‌పై రష్యా భారీస్థాయిలో విరుచుకుపడింది. రాజధాని కీవ్ లోని అనేక ప్రాంతాలపై భీకర దాడులు చేసింది. బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో సోమవారం మాస్కో విరుచుకుపడడంతో అనేక భవనాలు ధ్వంసమయ్యాయని.. 12 మంది ప్రాణాలు కోల్పోయారని కీవ్ అధికారులు వెల్లడించారు. శిథిలాల కింద చిక్కుకున్న వందలాది మందిని రక్షించడానికి సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. తుర్కియే వేదికగా జులై 7 నుంచి జరగనున్న నాటో శిఖరాగ్ర సదస్సులో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్... ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ భేటీ కానున్న వేళ ఈ దాడులు చోటుచేసుకోవడం గమనార్హం.

కీవ్ లోని సైనిక– పారిశ్రామిక సౌకర్యాలు, ఇందన, శక్తి కేంద్రాలను లక్ష్యంగా చేసుకున్నట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. తమ దేశంలోని పౌర మౌలిక సదుపాయాలపై ఉక్రెయిన్ దాడులకు ప్రతిస్పందనగా ఈ దాడులు చేపట్టినట్లు వెల్లడించింది. కీవ్‌పై మాస్కో అతిపెద్ద దాడులకు సిద్ధమవుతోందని.. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ హెచ్చరించిన కొన్ని గంటల్లోనే ఈ దాడులు చోటుచేసుకున్నాయి. అమెరికా 250వ స్వాతంత్ర్య దినోత్సవం ముగిసిన వెంటనే ఉక్రెయిన్‌పై భారీ దాడులు చేపట్టడానికి రష్యా ప్రణాళిక రచించినట్లు నిఘా వర్గాల నుంచి తమకు సమాచారం అందిందని అంతకుముందు జెలెన్‌స్కీ వెల్లడించారు.

కాగా.. రష్యా దాడులకు కొన్ని గంటలు ముందు అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో 90నిమిషాల పాటు ఫోన్లో మాట్లాడారు. ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించడానికి సాయం చేస్తానని ప్రతిపాదించారు. అంతకుముందు శనివారం జెలెన్‌స్కీ తోనూ ట్రంప్ ఫోన్లో చర్చలు జరిపారు.





# జైల్లో ఖైదీల ఘర్షణ

## - 25 మంది మృతి, 100 మందికి గాయాలు

శ్రీలంకలోని నెగోంబో పట్టణంలోని జైలులో ఖైదీల మధ్య జరిగిన భీకర ఘర్షణలో 25మంది మృతి చెందారు. మృతుల్లో ఖైదీలతోపాటు నలుగురు గార్డులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. గాయపడిన మరో 100మంది చికిత్స పొందుతున్నా రని అన్నారు. గత ఐదేళ్లలో దేశంలోని జైళ్లలో జరిగిన అత్యంత దారుణ మైన అల్లర్లు ఇవేనని పేర్కొన్నారు. జైలులో మాదక ద్రవ్యాల వ్యవహారంలో ఆదివారం సాయంత్రం రెండు గ్రూపుల మధ్య ఘర్షణ జరిగినట్లు తెలిపారు. సామర్థ్యానికి మించి కారాగారంలో వేలాదిమంది ఖైదీలు ఉండడం వల్ల ఈ ఘటన మరింత తీవ్రమయ్యిందన్నారు. జైలు అంతటా ఘర్షణల వార్తలు వ్యాపించడంతో.. పక్కనే ఉన్న విభాగంలోని మహిళా ఖైదీలు తమను విడుదల చేయాలని ఆదివారం రాత్రి పైకప్పుపైకి ఎక్కి నిరసన చేపట్టారు. అదే సమయంలో పైకప్పులో కొంత భాగం కూలిపోవడంతో పలువురు గాయాలపాలయ్యారు. వెంటనే వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామని అధికారులు వెల్లడించారు. జైలులో పరిస్థితిని పర్యవేక్షించడానికి డ్రోన్లు, ఓ హెలికాప్టర్ను మోహరించామన్నారు. జైల్లో తుపాకీ పేలిన చప్పుళ్లు కూడా వినిపించాయని స్థానికులు కొందరు చెప్పారు. ఘటన గురించి తెలుసుకున్న ఖైదీల బంధువులు సోమవారం తెల్లవారుజామున పెద్ద సంఖ్యలో జైలు వెలుపల గుమిగూడి, తమ వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

2020లో కూడా శ్రీలంకలో ఇలాంటి ఘటనే జరిగింది. ఆ ఘర్షణలో 11 మంది మరణించగా, 117 మంది గాయపడ్డారు. కొవిడ్ సమయంలో ఈ ఘర్షణ తలెత్తడంతో ప్రభుత్వం అప్పట్లో ముందు జాగ్రత్తగా వందల మంది ఖైదీలను విడుదల చేయాల్సి వచ్చింది.

# భారత్ స్నేహం.. అపురూపం: ఇరాన్



తమ మాజీ సుప్రీం నేల ఆయతుల్లా ఖమేనీ అంత్యక్రియల కు హాజరైన భారత ప్రతినిధులకు ఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయం కృతజ్ఞతలు తెలిపింది. ఈ దుఃఖ సమయంలో ఇరాన్ ప్రజలకు అండగా నిలిచి.. సానుభూతి చూపించిన భారత్‌ను మరిచిపోలేమని తెలిపింది. ఈ చర్య ఇరుదేశాల మధ్య స్నేహం, అనుబంధానికి ప్రతీక అని.. చారిత్రక, సాంస్కృతిక సంబంధాలను ప్రతిబింబిస్తుందని పేర్కొంది. ఇరుదేశాల మధ్య ఉన్న ఈ చిరకాల బంధాన్ని, స్నేహాన్ని ఇరాన్ ప్రజలు ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటారని పేర్కొంది. ఇరాన్ దివంగత సుప్రీం నేత ఖమేనీ అంత్యక్రియల కార్యక్రమాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఆయన భౌతికకాయాన్ని రాజధాని టెహ్రాన్లోని గ్రాండ్ మొసల్లా మసీదులో ఉంచారు. దేశ విదేశీ ప్రతినిధులు, అధికారులు ఆయన భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. భారత్ తరపున బీహార్ గవర్నర్ సయ్యద్ అతా హసైనన్, విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్రా మార్గరీటా నివాళులర్పించారు. కాంగ్రెస్ నేత సల్మాన్ ఖుర్షీద్, జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీతో పాటు భారత్‌కు చెందిన సిక్కు, హిందూ, ముస్లిం, క్రైస్తవ మత పెద్దలు అంత్యక్రియలకు హాజరయ్యారు. ఖమేనీ పార్థివ దేహాన్ని ఆయన సొంత పట్టణం మషహద్‌లో ఈనెల 9న ఖననం చేయనున్నారు.

# సిరీస్ దక్కాలంటే గెలవాల్సిందే

**- నేడు ఇంగ్లాండ్‌తో మూడో టీ 20**





సిరీస్ గెలవాలంటే ఇకపై జరిగే అన్ని మ్యాచ్‌ల్లోనూ తప్పక గెలవాల్సిన పరిస్థితుల్లో ఇంగ్లాండ్‌పై మంగళవారం జరిగే మూడో టీ 20లో టీమిండియా సర్వశక్తులూ ఒడ్డి ఆడనుంది. టీ 20 ప్రపంచ కప్ 2026 విజయం తర్వాత.. టీమిండియా ఇప్పటి వరకు గెలుపు రుచి చూడలేదు. సూర్యకుమార్ యాదవ్‌ను తప్పించి శ్రేయస్ అయ్యర్‌కు బీసీసీఐ కెప్టెన్సీ పగ్గాలు అందించిన అనంతరం అతడి నాయకత్వంలో భారత టీ20 జట్టు ఇంకా గెలుపు బాట పట్టలేదు. ఐర్లాండ్ చేతిలో 2-0తో సిరీస్ కోల్పోయిన సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్‌తో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో తొలి టీ20 వర్షం కారణంగా రద్దు కాగా.. రెండో టీ20లో 4 వికెట్ల తేడాతో టీమిండియా ఓడిపోయింది. దీంతో మంగళవారం జరగనున్న మూడో టీ20లో భారత జట్టు పలు కీలక మార్పులతో బరిలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. గత మ్యాచ్‌లో పేలవ ప్రదర్శన కనబరిచిన స్పిన్నర్ రవి బిష్ణోయ్‌పై వేటు పడే అవకాశం ఉన్నట్లు సమాచారం

ఇంగ్లాండ్‌తో రెండో టీ20లో రవి బిష్ణోయ్ అత్యంత పేలవంగా బౌలింగ్ చేశాడు. నాలుగు ఓవర్లలో వికెట్ తీయకుండా 60 పరుగులు సమర్పించుకున్నాడు. ముఖ్యంగా 17వ ఓవర్లో రెండు బ్యాక్‌ఫుట్ నో బాల్స్‌తో కలిపి 29 పరుగులు ఇవ్వడం మ్యాచ్ ఫలితాన్ని మార్చేసింది. గెలవాల్సిన మ్యాచ్ ఆ ఒక్క ఓవర్ వల్లే ఓడిపోవాల్సి వచ్చిందంటూ అభిమానులు విమర్శిస్తున్నారు. ఇప్పటికే అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి రూపంలో ఇద్దరు స్పిన్నర్లు ఉన్న నేపథ్యంలో మూడో స్పెషలిస్ట్ స్పిన్నర్ అవసరమా అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో భారత్ మూడో టీ20లో అదనపు సీమర్‌తో బరిలోకి దిగే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

**ఈసారి వైభవ్ నుంచి..**

ఇంగ్లండ్ పేసర్లు అదనపు బౌన్స్, స్వింగ్‌తో భారత బ్యాటర్లను ఇబ్బంది పెడుతున్నారు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్ పరుగులు చేసినా మ్యాచ్‌పై పూర్తి ఆధిపత్యం చాటలేకపోయారు. తిలక్ వర్మ రెండో టీ20లో వేగంగా పరుగులు చేసినా అవి సరిపోలేదు. అభిషేక్ శర్మ మాత్రం తన దూకుడు కొనసాగిస్తున్నాడు. ట్రెంట్ బ్రిడ్జ్ బౌలింగ్ తోపాటు బ్యాటర్లకూ స్వర్గధామమే. అంతర్జాతీయ క్రికెట్లోకి అడుగు పెట్టిన వైభవ్ సూర్యవంశీ నుంచి పెద్ద ఇన్నింగ్స్‌ను అభిమానులు ఆశిస్తున్నారు. అందుకు ఇదే సరైన వేదిక అయ్యే అవకాశం ఉంది. సిరీస్ రేసులో నిలవాలంటే మంగళవారం జరగనున్న మూడో మ్యాచ్లో గెలవడం టీమ్ ఇండియాకు అత్యంత కీలకం.

## సంజూపై వేటు

**- జింబాబ్వే పర్యటనకు భారత్ జట్టు ప్రకటన**



జింబాబ్వే పర్యటనకు వెళ్లే టీమిండియా స్క్వాడ్‌ను బీసీసీఐ ప్రకటించింది. జింబాబ్వే పర్యటనలో భాగంగా హరారేలో భారత్ 3 టీ20ల సిరీస్‌ను ఆడనుంది. జులై 23, 25, 26 తేదీల్లో మ్యాచ్లు జరగనున్నాయి. టీమిండియా జట్టులో ఓపెనర్ సంజూ శాంసన్‌ను తప్పించారు. అతడి స్థానంలో ప్రభ్ సిమ్రన్ సింగ్‌కు బ్యాకప్ కీపర్‌గా తీసుకున్నారు. టీనేజ్ సంచలనం వైభవ్ సూర్యవంశీకి జట్టులో అవకాశం కల్పించారు.

భారత స్క్వాడ్: శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ(వైస్ కెప్టెన్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), శివమ్ దూబె, సూర్యాంశ్, రింకు సింగ్, హర్ష్ దూబె, వరుణ్, ప్రిన్స్ యాదవ్, యశ్ ఠాకూర్, అశోక్ శర్మ, మయాంక్ యాదవ్, ప్రభ్‌సిమ్రన్ సింగ్ (వికెట్ కీపర్).

**ఇంగ్లాండ్ వన్డే టూర్.. నితీశ్ ప్లేస్లో శివమ్ దూబె**

జులై 14 నుంచి ఇంగ్లాండ్ మొదలుకానున్న మూడు వన్డేల సిరీస్‌కు గాయం కారణంగా నితీశ్ రెడ్డి దూరం కాగా.. అతడి స్థానంలో శివమ్ దూబెను తీసుకున్నారు. భారత స్క్వాడ్: శుభ్మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, ఇషాన్ కిషన్, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, కుర్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, ప్రసిద్ధి కృష్ణ, హర్షిత్ రాణా, అర్షదీప్ సింగ్, గుర్నూర్ బ్రార్, శివమ్ దూబె.

## ముగిసిన బ్రెజిల్ పోరాటం

**- నెయ్‌మార్ భావోద్వేగం..**
**రిటైర్‌మెంట్ ప్రకటన**



బ్రెజిల్ స్టార్ ప్లేయర్ నెయ్‌మార్ షాకింగ్ నిర్ణయం తీసుకున్నాడు. అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించాడు. ఫిఫా ప్రపంచ కప్ 2026లో నార్వే చేతిలో బ్రెజిల్ అనూహ్యంగా 2-1 తేడాతో ఓటమిపాలైంది. దీంతో ఆ జట్టు టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఆ మ్యాచ్ అనంతరం నెయ్‌మార్ తన నిర్ణయాన్ని ప్రకటించాడు. దీంతో 16 ఏళ్ల ఫుట్‌బాల్ కెరీర్ ముగిసింది.

బ్రెజిల్ తరఫున 129 మ్యాచ్‌లు ఆడిన నెయ్‌మార్ 80 గోల్స్‌తో దేశ చరిత్రలో అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా నిలిచాడు. మెట్లైఫ్ స్టేడియంలోనే 2010లో బ్రెజిల్ జెర్సీలో అరంగేట్రం చేసిన నెయ్‌మార్.. అదే వేదికపై తన చివరి అంతర్జాతీయ మ్యాచ్‌ను కూడా ఆడటం విశేషం. నార్వేపై ప్రత్యామ్నాయ ఆటగాడిగా బరిలోకి దిగిన అతడు.. ఇంజూరీ టైమ్‌లో పెనాల్టీని గోల్‌గా మలిచినా బ్రెజిల్ పరాజయాన్ని మాత్రం అడ్డుకోలేకపోయాడు. మ్యాచ్ ముగిసిన వెంటనే నెయ్‌మార్ భావోద్వేగానికి గురయ్యాడు. మైదానంలోనే కన్నీళ్లు పెట్టుకున్నాడు. సహచర ఆటగాళ్లు ఓదార్చేందుకు ప్రయత్నించినా అతడు తేరుకోలేకపోయాడు.

'చాలా ప్రయత్నించాను.. కానీ ఇక ముగిసింది. నా ప్రయాణం ఇక్కడే మొదలైంది.. ఇక్కడే ముగిసింది' అని మ్యాచ్ అనంతరం మాట్లాడుతూ నెయ్‌మార్ భావోద్వేగానికి గురయ్యాడు. అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు వీడ్కోలు పలికినప్పటికీ క్లబ్ ఫుట్‌బాల్‌లో మాత్రం కొనసాగనున్నట్లు తెలిపాడు. ప్రస్తుతం బ్రెజిల్ క్లబ్ శాంటోస్ ఎఫ్‌సీ తరఫున ఆడుతున్న అతడు.. తన భవిష్యత్తుపై నిర్ణయం తీసుకుంటానని వెల్లడించాడు.

**చెదిరిన బ్రెజిల్ కల**

ఫిఫా ప్రపంచకప్ ముద్దాడాలన్న బ్రెజిల్ కల చెదిరిపోయింది. ఐదుసార్లు ప్రపంచకప్ విజేత బ్రెజిల్‌ను 1-2 తేడాతో ఓడించి నార్వే క్వార్టర్‌ఫైనల్‌కు దూసుకెళ్లింది. బ్రెజిల్ ఓటమి స్వయంకృతాపరాధమే. తొలి అర్ధభాగంలో అవకాశాలు లభించిప్పటికీ వాటిని సద్వినియోగం చేసుకోలేకపోయింది. రెండు పెనాల్టీలు లభించినప్పటికీ.. ఒక దాన్నే గోల్‌గా మలిచింది. బ్రెజిల్‌కు లభించిన తొలి పెనాల్టీని బ్రూనో గిమరాయెస్ వృథా చేయగా, చివర్లో నెయ్‌మార్ గోల్ చేసినా ఫలితం లేకపోయింది. కానీ అప్పటికే నార్వే స్టార్ ఎర్లింగ్ హాలాండ్ రెండు గోల్స్ రెండు గోల్స్ చేయడంతో బ్రెజిల్‌కు ఓటమి తప్పలేదు. తొలి పెనాల్టీని గోల్‌గా మలిచినట్లైతే.. బ్రెజిల్ పరిస్థితి మరోలా ఉండేది.

## మెక్సికోకో ఇంగ్లాండ్ షాక్

**- 3-2 గెలుపుతో క్వార్టర్స్‌కు**



అజేయంగా ఫిఫా ప్రపంచ కప్ ప్రీ క్వార్టర్స్‌కు చేరుకున్న మెక్సికోకు సొంత ప్రేక్షకుల మధ్య షాక్ తగిలింది. టైటిల్ ఫేవరెట్లలో ఒకటైన ఇంగ్లాండ్ చేతిలో ఓటమిపాలైంది. ప్రతికూల వాతావరణం కారణంగా దాదాపు గంట ఆలస్యంగా ప్రారంభమైన మ్యాచ్లో ఇరు జట్లూ హోరాహోరీగా పోరాడాయి. చివరకు ఇంగ్లాండ్ 3-2 తేడాతో మెక్సికోను ఓడించి క్వార్టర్స్కు దూసుకెళ్లింది. దాదాపు సగం మ్యాచ్ నుంచి ఇంగ్లాండ్ 10 మంది ప్లేయర్లతోనే ఆడటం గమనార్హం. క్వార్టర్స్‌లో ఇంగ్లాండ్ జట్టు నార్వేతో తలపడనుంది. దాదాపు 80 వేల మందిపైగా ప్రేక్షకులు ఈ మ్యాచ్‌ను వీక్షించారు. అందులో మెక్సికోకు మద్దతు ఇచ్చేవారే ఎక్కువ మంది. అయితే, మ్యాచ్ ఆరంభంలోనే ఇంగ్లాండ్ ఆటగాడు జుడె బెల్లింగ్హామ్ (36, 38వ నిమిషాలు) వరుసగా రెండు గోల్స్ చేసి జట్టును ఆధిక్యంలోకి తీసుకెళ్లాడు. ఆ తర్వాత, మెక్సికో నుంచి జులియన్ క్వినోనెస్ (42వ నిమిషం) ఒక గోల్ కొట్టి లీడ్ను 1-2కి తగ్గించాడు. ఈ క్రమంలో ఇంగ్లాండ్ ఆటగాడు జారెల్ క్వాన్సా 54వ నిమిషంలో రెడ్ కార్డును ఎదుర్కొని బయటకు వెళ్లిపోయాడు. దీంతో ఇంగ్లాండ్ 10 మందితోనే మిగతా ఆటను ఆడాల్సి వచ్చింది. అనంతరం ఇంగ్లాండ్ కెప్టెన్ హ్యారీ కేన్ 60వ నిమిషంలో పెనాల్టీ కిక్‌తో గోల్ సాధించాడు. దీంతో 3-1తో ఇంగ్లాండ్ ఆధిక్యంలోకి వెళ్లింది. మళ్లీ 69వ నిమిషంలో మెక్సికోకు పెనాల్టీ కిక్ లభించింది. రౌల్ జిమెనెజ్ గోల్ కొట్టడంతో స్కోరు 2-3గా మారింది. చివరి వరకూ మెక్సికోను మరో గోలు కొట్టనీయకుండా ఇంగ్లాండ్ నిలువరించి.. క్వార్టర్స్‌కు దూసుకెళ్లింది.

# నాంపల్లి కోర్టు విచారణకు వర్చువల్‌గా అల్లు అర్జున్



పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట కేసులో హీరో అల్లు అర్జున్ నాంపల్లి కోర్టులో సోమవారం వర్చువల్‌గా విచారణకు హాజరయ్యారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'రాకా' షూటింగ్ కారణంగా ముంబయిలో ఉండడంతో వర్చువల్‌గా విచారణకు హాజరుకావడానికి న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా న్యాయమూర్తి ఎదుట అల్లు అర్జున్ విచారణకు హాజరయ్యారు. ఈ కేసుకు సంబంధించి కొంతమంది నిందితులు వ్యక్తిగత కారణాలతో న్యాయస్థానానికి హాజరుకాకపోవడంతో తదుపరి విచారణను జులై 29వ తేదీకి వాయిదా వేసింది. ఈ కేసులో 23 మంది నిందితులపై 500 పేజీల ఛార్జీ షీట్‌ను కాపీలను పీపీ కోర్టుకు సమర్పించారు.

డిసెంబర్ 5, 2024న పుష్ప-2 సినిమా ప్రపంచ వ్యాప్తంగా విడుదలైంది. డిసెంబర్ 4వ తేదీన రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రీమియర్ షోలు పడ్డాయి. ప్రీమియర్ షో చూడ్డానికి రేవతి అనే మహిళ తన కుమారుడు శ్రీతేజ్‌తో కలిసి సంధ్య థియేటర్‌కు వచ్చింది. ఈ నేపథ్యంలోనే థియేటర్ దగ్గర చోటు చేసుకున్న తొక్కిసలాటలో ఆమె సంఘటనా స్థలంలోనే మృతి చెందగా.. శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు.

ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు అల్లు అర్జున్‌ను అరెస్టు చేసి నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. విచారణ జరిపిన కోర్టు ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో అతడిని చర్లపల్లికి జైలుకు తరలించారు. దీనిపై అల్లు అర్జున్ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు మొదట నాలుగు వారాల మధ్యంతర బెయిల్, ఆ తర్వాత రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది.



# రాత్రి తాగుడు.. పొద్దున్నే వాగుడు

### - ప్రకాష్ రాజ్‌పై బండ్ల గణేష్ ఫైర్

నటుడు ప్రకాష్ రాజ్‌పై నటుడు, నిర్మాత బండ్ల గణేష్ మరోసారి మండి పడ్డారు. యూట్యూబర్ ప్రశ్న రావణ్ అరెస్ట్ అయినప్పటి నుంచి ప్రకాష్‌రాజ్ సోషల్ మీడియా వేదికగా వరుసగా పోస్టులు పెడుతున్న విషయం తెలిసిందే. అలాగే, ప్రకాష్‌రాజ్‌పై నటుడు, నిర్మాత బండ్ల గణేష్ కూడా అదే రేంజ్‌లో ఫైర్ అవుతున్నారు. నువ్వు ఎందుకు ఇంత ఓవర్ యాక్షన్ చేస్తున్నావో అర్థం కావడం లేదు. ఎవరి మెప్పు కోసం ఈ డ్రామా? ముందు నీస్థాయి, నీబాధ్యత, నీ వ్యక్తిత్వం ఏమిటో ఒకసారి అద్దంలో చూసుకుని,నీమనస్సాక్షిని ప్రశ్నించుకో.. అంటూ ప్రకాష్ రాజ్‌కు ఇప్పటికే హితబోధచేసిన బండ్ల గణేష్.. మరోసారి ప్రకాష్ రాజ్ షేర్ చేసిన వీడియోకు కౌంటర్ ఇస్తూ షాకింగ్‌గా రియాక్ట్ అయ్యారు. రాత్రి తాగుతావు.. పొద్దున్నే వాగుతావు.. అంతే తప్ప నీ జీవితంలో ఒక్క పని కూడా లేదు. ఒక వ్యాపారం లేదు,ఒక సినిమా లేదు, ఒక షూటింగ్ లేదు. పనికిరాని మాటలు, పనికిరాని పోస్టులు, పనికిరాని గొడవలు.. ఇదే నీ దినచర్య.హాయిగా నీ పనినువ్వు చూసుకుని, సంతోషంగా బతుకు. అనవసరంగా ఇతరులగురించి నోరు పారేసుకుని నీ విలువను నువ్వే తగ్గించుకోకు.. అని బండ్ల గణేష్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ ట్వీట్‌కు నెటిజన్లు కూడా సపోర్ట్ అందిస్తున్నారు.'హిందువులను ద్వేషించే వారికి సపోర్ట్ చేస్తూ.. నీ బుద్ధి ఏంటో తెలియజేస్తున్నావ్' అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తుండటం విశేషం.

### ఉమ్మివేయటానికి శ్రీదేవి ససేమిరా..

# పట్టుబట్టి వేయించిన రజనీకాంత్



సూపర్‌స్టార్ రజనీకాంత్ వృత్తిపట్ల ఎంత నిబద్ధతతో ఉంటారో చెప్పే సంఘటన ఇది. సహజత్వానికి పెద్దపీట వేస్తూ సినిమాలను తీర్చిదిద్దిన దర్శకుల్లో భారతీ రాజా ఒకరు. పల్లె అందాలు, స్వచ్ఛమైన ప్రేమ, భావోద్వేగాలను ఎంతో సహజంగా వెండితెరపై ఆవిష్కరించారు. గత నెలలో ఆయన మరణంతో యావత్ చిత్ర పరిశ్రమ విచారంలో మునిగిపోయింది. ఈ సందర్భంగా గేయ రచయిత వైరిముత్తు 16 వయతినిలే' షూటింగ్ సందర్భంగా జరిగిన ఓ ఆసక్తికర సంఘటనను తాజాగా గుర్తు చేసుకున్నారు.

రజనీకాంత్, కమల్‌హాసన్, శ్రీదేవి కీలక పాత్రల్లో భారతీరాజా దర్శకత్వంలో వచ్చిన చిత్రం '16 వయతినిలే' (తెలుగులో 16 ఏళ్ల వయసు). ఇందులో ఓ సన్నివేశంలో చెప్పాని (కమల్)ని పరట్టయ్యాన్ (రజనీ) తీవ్రంగా కొడతాడు. దీంతో మయిల్ (శ్రీదేవి) వచ్చి పరట్టయ్యాన్ తో గొడవ పడుతుంది. ఈ సందర్భంగా కోపంలో అతడిపై ఉమ్మి వేయాలి. ఇందుకోసం తొలుత చిత్ర బృందం సబ్బు నురగను ఉపయోగించి షూట్ చేసే ప్రయత్నం చేసింది. కానీ, చూడటానికి సహజంగా అనిపించలేదు. దీంతో కొద్దిసేపు చిత్ర బృందం తర్జన భర్జనలు పడింది. విషయమంతా గమనిస్తున్న రజనీకాంత్ ఏమాత్రం బేషజాలు లేకుండా ముందుకు వచ్చి 'నిజంగానే నాపై ఉమ్మివేయమనండి' అని అన్నారు. ఇది విన్న శ్రీదేవి 'ససేమిరా' అన్నారు. అలా తాను చేయలేనని చెప్పి, అక్కడి నుంచి వెళ్లిపోయారు. దీంతోవిషయం దర్శకుడు భారతీరాజా దగ్గరకు తీసుకెళ్లారు రజనీ. 'సన్నివేశం సహజంగా రావాలంటే మీరు ఇది చేయాల్సిందే' అని సూచించారు. తొలుత భారతీరాజా కూడా వద్దన్నారు. కానీ, సుదీర్ఘ వాదనల తర్వాత ఎట్టకేలకు ఒప్పుకొన్నారు. దీంతో ఇబ్బంది పడుతూనే శ్రీదేవి ఆ సన్నివేశం చేశారు. "ఆ రోజు రజనీకాంత్ నిబద్ధత చూసి భారతీ రాజా ఆశ్చర్యపోయారు. తీవ్ర భావోద్వేగానికి గురై కన్నీటి పర్యంతమవుతూ రజనీని గట్టిగా హత్తుకున్నారు. దర్శకుడు, నటుడు మధ్య సరైన అవగాహన ఉంటే ఎలాంటి అద్భుత చిత్రాలు వస్తాయో తెలియజేసే సన్నివేశమిది. 'నటన అంటే కేవలం నటించడం మాత్రమే కాదు. నిబద్ధత కూడా ఉండాలి' అని రజనీ ఎప్పుడూ చెబుతుంటారు" అని వైరిముత్తు అన్నారు. ఈ సినిమాకు కె. భాగ్యరాజా సహాయ దర్శకుడిగా పనిచేశారని గుర్తు చేసుకున్నారు.

# వివాదాల 'సత్లుజ్'!

### నాలుగేళ్లకు ఓటీటీలో ప్రత్యక్షం.. 48 గంటల్లోనే అదృశ్యం




ఒక సినిమా.. మూడు పేర్లు.. దాదాపు నాలుగేళ్ల వివాదం.. ఎట్టకేలకు హటాత్తుగా ఓటీటీలో విడుదల.. తీరా చూస్తే, విడుదలైన తర్వాత కేవలం 48 గంటల్లోనే స్ట్రీమింగ్ నుంచి తొలగింపు! రెండురోజులుగా నెట్టింట తీవ్ర చర్చనీయాంశమవుతోన్న 'సత్లుజ్' చిత్రం పరిస్థితి ఇది. ప్రముఖ నటుడు, గాయకుడు దిల్జిత్ దొసాంజే ప్రధాన పాత్రలో నటించిన 'సత్లుజ్' సినిమా చుట్టూ అన్నీ వివాదాలే.

పంజాబ్‌కు చెందిన మానవ హక్కుల కార్యకర్త 'జస్వంత్ సింగ్ ఖల్రా' జీవితం ఆధారంగా ఈ సినిమా తెరకెక్కింది. ఆపరేషన్ బ్లూస్టార్, ఇందిరా గాంధీ హత్య, సిక్కు వ్యతిరేక ఆందోళల తర్వాత 1990ల్లో పంజాబ్‌లో వేలాది మంది అదృశ్యమైనట్లు ఆరోపణలున్నాయి. వారిని వివిధ కారణాలతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారని, ఆ తర్వాత వారిని చంపేసి దహనం చేసినట్లు గతంలో అనేక సార్లు కథనాలు వెలువడ్డాయి. వీటిపై జస్వంత్ సింగ్ ఖల్రా పరిశోధనలు జరిపి అనేక ఆధారాలు సంపాదించారు. అయితే, అనూహ్యంగా 1995 లో ఆయన హత్యకు గురయ్యారు. ఈ పరిణామాలను నేపథ్యంగా తీసుకుని దర్శకుడు హనీ ట్రెహన్ సినిమాను తెరకెక్కించారు. తొలుత ఈ సినిమాను 'ఘల్లుఘరా' అనే పేరుతో ప్రకటించారు. దీనర్థం మారణకాండ అని. ఆ తర్వాత దీని పేరును 'పంజాబ్ 95' గా మార్చారు. చివరకు ఓటీటీలోకి 'సత్లుజ్' పేరుతో రిలీజ్ చేశారు.

### నాలుగేళ్ల సెన్సార్ వివాదం

ఈ చిత్రం 2022లోనే పూర్తయింది. అయితే సెన్సార్ బోర్డు క్లియరెన్స్ కోసం పంపినప్పుడు వివాదం మొదలైంది. రక్తపాతంతో కూడిన కొన్ని దృశ్యాలు, సంభాషణలు, సినిమా టైటిల్‌పై అభ్యంతరాలు వ్యక్తం చేసిన బోర్డు.. తొలుత 21 కట్స్ సూచించింది. దీంతో చిత్రబృందం వాటిని సవరించి సినిమా పేరును 'పంజాబ్ 95'గా మార్చింది. ఈసారి బోర్డు మళ్లీ 127 కట్స్ పేర్కొంది. అన్ని మార్పులు చేస్తే సినిమా ఒరిజినల్ కథ దెబ్బతింటుందని మేకర్స్ కోర్టును ఆశ్రయించారు. ఈ కాపీరైట్, సెన్సార్ పోరాటం కారణంగా సినిమా విడుదల దాదాపు మూడేళ్లకు పైగా ఆలస్యమైంది. 1991-95 మధ్యలో పంజాబ్లో చెలరేగిన హింస, పోలీసు చర్యలపై వివాదాస్పదంగా చిత్రీకరించడంతో బోర్డు అభ్యంతరం తెలిపినట్లు సమాచారం.

### హటాత్తుగా ఓటీటీకి..

థియేటర్లలో విడుదల చేయడం కష్టమని భావించిన మేకర్స్, నేరుగా ఓటీటీలోనే విడుదల చేయాలని నిర్ణయించుకున్నారు. జులై 3న ఎలాంటి ముందస్తు హడావుడి లేకుండా ఈ చిత్రం 'సత్లుజ్' పేరుతో జీ5 వేదికగా స్ట్రీమింగ్‌కు వచ్చింది. దీనిపై నటుడు దిల్జిత్ దొసాంజే మాట్లాడుతూ.. ఓటీటీలో ఎలాంటి కట్స్ లేని ఒరిజినల్ వెర్షన్ ను విడుదల చేశామని తెలిపారు. దీంతో నాలుగేళ్లుగా ఎదురుచూస్తున్న ప్రేక్షకులకు ఎట్టకేలకు సినిమా చూసే అవకాశం దక్కింది.

అయితే, విడుదలైన రెండు రోజుల్లోనే భారత్‌లో ఓటీటీ వేదిక నుంచి 'సత్లుజ్' అదృశ్యమైంది. దీనిపై జీ 5 నిర్వాహకులు స్పందిస్తూ..ప్రస్తుత పరిణామాలకారణంగా దీన్నితాత్కాలికంగా నిలిపివేస్తున్నామని. భారతీయ ప్రేక్షకుల కోసం దీనిని మళ్లీ అందుబాటులోకి తెచ్చేందుకు చట్టపరమైన మార్గాలను పరిశీలిస్తున్నామని ఒక ప్రకటనలో తెలిపారు. అయితే తొలగించడానికి గల కచ్చితమైన కారణాన్ని మాత్రం సంస్థ వెల్లడించలేదు. అమెరికా, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా వంటి అంతర్జాతీయ మార్కెట్లలో 'జీ5 గ్లోబల్ వేదికగా ఈ సినిమా ఇప్పటికీ స్ట్రీమింగ్ అవుతోంది. స్వదేశంలో అందుబాటులో లేని ఈ సినిమా విదేశాల్లో స్ట్రీమింగ్ అవుతుండటం.. భారత్లో నిలిపివేతకు గల కారణాలు తెలియకరాకపోవడం వంటి కారణాలతో ఈ సినిమా నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది.



# 'లెనిన్'కు ఎన్టీఆర్ వాయిస్ ఓవర్

అక్కినేని అఖిల్ కథానాయకుడిగా మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో రూపొందిన విలేజ్ యాక్షన్ డ్రామా 'లెనిన్'.భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. జులై 10న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాకు ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ ఇచ్చారు. ఇటీవల విడుదల చేసిన ట్రైలర్‌కు అగ్ర కథానాయకుడు నాగార్జున వాయిస్ ఓవర్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు 'లెనిన్' కథను వెండితెర ప్రేక్షకులకు పరిచయం చేసే బాధ్యత ఎన్టీఆర్ తీసుకున్నారు. శ్రీరామాపురం, భారతం మిట్ట గ్రామాలు.. అందులోని మనుషులను, వారి తీరు తెన్నులను ఎన్టీఆర్ తన వాయిస్ ద్వారా వివరిస్తారు. సోమవారం ఇందుకు సంబంధించిన పని పూర్తి చేశారు. ఈ సందర్భంగా అఖిల్ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.